తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135, పేజీలు : 12 వెల : 6.50



NEET (UG) - 2023 లో
2115 పైగా మెడికల్ సీట్లు
నారాయణ విద్యాసంస్థలు www.narayanagroup.com

NEET (UG) - 2023
ఆలిండియా టాప్ మార్కులతో నీట్ చరిత్రను తిరగరాసిన నారాయణ
నీట్ 2023 లో టాప్ మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు
715 / 720 · 1 ALWAYS NO.1 · 712 / 720
నారాయణ విద్యాసంస్థలు www.narayanagroup.com

# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

SRAMAYEVA JAYATHE

## ప్రతి ముగ్గురులో ఒకరికి మెడికల్ సీటు..
## డాక్టర్ కలలు నెరవేరే ఏకైక చోటు - నారాయణ...

NEET 2023 — 1 ALWAYS NO.1

2115 మంది డాక్టర్లని భారతదేశానికి సగర్వంగా అందిస్తోంది నారాయణ

715 / 720 — ARNAB PATI* App. No. 230410584268

712 / 720 — SHASHANK* App. No. 230410815258

710 / 720 — G GIRI VARSHITHA App. No. 230411255763

710 / 720 — LAKSHMI RASMITHA G App. No. 230411287064

710 / 720 — SURYA PRATAP MISHRA* App. No. 230410072103

710 / 720 — ANMOL RAWAT* App. No. 230410334609

710 / 720 — MEGH DHIRAJ C* App. No. 230410759721

710 / 720 — PRAGATA GHOSH* App. No. 230410006129

NEET 2023 లో 2115 పైగా మెడికల్ సీట్లు

నీట్ 2023 ఫిజిక్స్ & కెమిస్ట్రీలో 99 పర్సెంటైల్ పైగా సాధించిన నారాయణ విద్యార్థులు **472**

నీట్ 2023 బయాలజీలో 99 పర్సెంటైల్ పైగా సాధించిన నారాయణ విద్యార్థులు **396**

## NEET-2023 లో అన్ని కేటగిరిలో 100 లోపు ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులు

3 PIYUSH JHA* · 4 SHASHANK SINHA* · 7 PRANJAL SINGH* · 8 PRAGATA GHOSH* · 8 ANKITA MANDAL* · 12 ESWAR VENKAT N · 12 JORIGE KAVYANJALI · 15 ARNAB PATI* · 19 HARIOM GAUTAM* · 19 BISWAJEET BEHERA* · 19 ARNAB PATI* · 20 SHASHANK SINHA*

24 BHANUSANKAR M · 25 SURYA PRATAP MISHRA* · 31 PRAGATA GHOSH* · 35 SURYA PRATAP MISHRA* · 37 G GIRI VARSHITHA · 38 LAKSHMI RASMITHA G · 47 MEGH CHHABDA* · 51 G GIRI VARSHITHA · 51 NEEHARIKA NAIDU M · 51 VENKATA SAI SREE Y · 52 LAKSHMI RASMITHA G · 53 ANMOL RAWT*

55 ALEKHYA DEVI GARA · 56 KHARCHE RUCHA · 57 S.SOWRYA SRI SRUTHI · 62 MEGH CHHABDA* · 68 SHIVAM KUMAR ROY · 69 ANMOL RAWT* · 79 RAVI TEJA ANNEPU · 80 MOHIT JAIN · 85 MANI DEEP REDDY CH · 88 PIYUSH JHA* · 89 SHIVAM KUMAR ROY · 93 SYED FARHAT K · 97 YASHVI GARG*




మెడికల్ సీట్లకు అర్హత సాధించిన విద్యార్థుల సంఖ్య **11259**

గత రెండు సంవత్సరాలలో ఓపెన్ కేటగిరీలో 1000 లోపు నారాయణ ర్యాంకుల వృద్ధి
56% Growth — Below 1000 Ranks: 2021 32 Ranks; 2023 50 Ranks

### MARKS BASED CONCESSIONS FOR LONGTERM 2023 COACHING

| MARKS IN NEET 2022 | % OF CONCESSIONS IN TUITION FEE | MARKS IN NEET 2022 | % OF CONCESSIONS IN TUITION FEE |
|---|---|---|---|
| 460 & Above | 90% | 420-429 | 50% |
| 450-459 | 80% | 410-419 | 30% |
| 440-449 | 70% | 400-409 | 20% |
| 430-439 | 60% | 380-399 | 15% |


## NEET LONGTERM NEW BATCH CLASSES COMMENCE ON 23-06-2023

Call: 1800 102 3344 SUBSCRIBE www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

drusya

# అన్ని కేటగిరీలలో ఆలిండియా ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థుల మార్కులు







స్థలాభావం వలన మిగిలిన అందరి మార్కులు ప్రకటించలేకపోతున్నాం

**తల్లిదండ్రుల్లారా గమనించండి ! నారాయణలో చేరకముందు, నారాయణ లాంగ్‌టర్మ్‌లో చేరిన తరువాత మార్కుల వ్యత్యాసాన్ని గమనించండి**

| NAME | NEET-2023 నారాయణలో లాంగ్ టర్మ్ తరువాత | NEET-2022 నారాయణలో లాంగ్‌టర్మ్ ముందు | DIFF MARKS |
|---|---|---|---|
| P S KRISHNA AMRUTH | 644 | 241 | 403 |
| C BORRA CHITRA | 600 | 353 | 247 |
| TUSHARA REDDY A | 542 | 308 | 234 |
| A.DURGANANDA REDDY | 555 | 323 | 232 |
| AKUMALLA.ABHIGNA | 553 | 324 | 229 |
| MUKKAMALLA DEVI | 602 | 380 | 222 |
| CHERLAPALLY SANJAY | 550 | 330 | 220 |
| E.VINOD GOUD | 517 | 306 | 211 |
| M LAKSHMIKANTH | 583 | 379 | 204 |
| P.AKSHARA | 531 | 332 | 199 |
| A.ASHOK KUMARA | 627 | 437 | 190 |
| PULI.GAUTAMI | 503 | 313 | 190 |
| B.SRISHARAN | 531 | 345 | 186 |
| G.TEJA CHANDRA REDDY | 521 | 335 | 186 |
| GANDHE DEEKSHITHA | 512 | 336 | 176 |
| BURANI.JAVALI | 521 | 347 | 174 |

| NAME | NEET-2023 నారాయణలో లాంగ్ టర్మ్ తరువాత | NEET-2022 నారాయణలో లాంగ్‌టర్మ్ ముందు | DIFF MARKS |
|---|---|---|---|
| C SHANMUKH AVINASH | 555 | 387 | 168 |
| C ROHITH KUMAR | 557 | 391 | 166 |
| MOIN KHAN MD | 576 | 412 | 164 |
| PURVA DIXIT | 643 | 481 | 162 |
| PONNAM.SHRUTHI | 532 | 370 | 162 |
| MD MUDASSIR | 680 | 520 | 160 |
| ADE.SAI VARDHAN | 519 | 361 | 158 |
| T SOUMYA | 539 | 382 | 157 |
| G.SAHITHI | 563 | 407 | 156 |
| SHAIK MADIHA T | 540 | 385 | 155 |
| P.SURYA SRI | 540 | 385 | 155 |
| CHANDAN REDDY. RAVI | 530 | 377 | 153 |
| NUTHI ESHWAR | 523 | 370 | 153 |
| Y RAMYA YEDURURI | 652 | 506 | 146 |
| DODDAKA JAHNAVI | 561 | 424 | 137 |
| K KEERTHI CHANDANA | 534 | 420 | 114 |

Many More...

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

SRAMAYEVA JAYATHE

# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా




# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక




epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135, పేజీలు : 12 వెల : 6.50




వార్త

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

-లాస్కీ

# గతి తప్పుతున్న 'కార్తె'లు

వ్యవసాయంలో ఆశించిన దిగుబడులు రావాలంటే ముందన్నకావాలి, మందన్న కావాలి అన్నారు పెద్దలు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలివి. సకాలంలో సాగు చేయాలంటే వర్షాకాలానికి సంబంధించి వరుణదేవుడి దయ ఉండాలి. సకాలంలో వర్షాలు కురిస్తేనే అనుకున్నట్లు సరైన సమయంలో విత్తనాలు వేయడం కానీ, నార్లుపోయడం కానీ జరుగుతుంది. ఖరీఫ్‌సీజన్ రోహిణికార్తెలోనే మొదలవుతుంది. ఆ కార్తెలో వర్షాలు పడితే దుక్కులు దున్నడం, నారుమళ్లు తయారు చేసుకోవడంతో వ్యవసాయ కార్యక్రమాలు ఆరంభమవుతాయి. పంటలకు కార్తెబలం కూడా ఉండాలనేది రైతుల ప్రగాఢనమ్మకం. ఈసారి ఎందుకో ఏమోకానీ పంటలకు నష్టం చేసే అకాల వర్షాలే తప్ప రోహిణిలో వర్షాల జాడ కన్పించలేదు. రోహిణియేకాదు మృగశిరకార్తె కూడా దాటిపోతున్నది. రైతులు ఆకాశంవైపు ఎదురుచూస్తున్నారు. వాతావరణ శాస్త్రజ్ఞులు అదిగోఇదిగో అంటూ కాకిలెక్కలతో కాలం గడుపుతున్నారు. నైరుతి రుతుపవనాల కదలికలపై స్పష్టమైన అంచనాలు కరవవుతున్నాయి. కేరళను తాకినతర్వాత కూడా తెలుగు రాష్ట్రాలకు ఇంకా చేరుకోలేదనే చెప్పొచ్చు. ఈసారి ఖరీఫ్ ఆలస్యమవుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. సాగు ఆలస్యమయ్యేకొద్దీ రోగపీడలు ఎక్కువ అవుతాయి. అందుకే రైతులు ప్రకృతిపై ముందుగా ఎలా ఆధారపడతారో ఆలస్యమయ్యే కొద్దీ తోటిమానవుడిపై ఆధారపడక తప్పదు. అందులోనూ ముఖ్యంగా అవసరమయ్యేది వ్యవసాయానికి మూలం విత్తనాలే. ఆ విత్తనాలే కనీసం ఈసారి అయినా నకిలీ, నాసిరకం ఉండకపోవచ్చునని రైతులు ఎంతగానో ఆశపడ్డారు. ప్రభుత్వం ఆ నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులను మోసం చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంతో ముందుగానే హెచ్చరికలు జారీచేశారు. నకిలీ,నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులపై ఉక్కుపాదం మోపుతాం, కూకటివేళ్లతో పెకిలించివేస్తాం, పీడీచట్టాన్ని అమలు చేయడానికి కూడా వెనుకాడమని ఎన్ని ప్రకటనలు చేసినా అవేవీ అడ్డుకోలేకపోతున్నాయి. యేడాదియేడాదికి మరింత పెరిగిపోతున్నాయి.ఇప్పటికే ఈసారి భారీఎత్తున కోట్లాది రూపాయల విలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పోలీసుల దాడుల్లో పట్టుబడుతూనే ఉన్నాయి. పంపిణీ అవుతున్న వాటిల్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది రైతుల వాదన. ఎక్కడో ఉత్తర భారతదేశంలో తయారు చేసిన విత్తనాలు తెలుగురాష్ట్రాల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సాగుకు యోగ్యంకాదని అమ్మకాలను నిషేధించినా ఏదో ఒక రూపంలో రైతులకు అంటగడుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కూడా భారీ ఎత్తునే ఈ నకిలీ, నాసిరకం పట్టుబడ్డాయి. ఎందరినో అరెస్టుచేశారు. జైలుకు పంపుతున్నారు. అలా పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లి తిరిగివచ్చిన వారు అదే వ్యాపారం ఏదో ఒక రూపంలో ఏదో ఒక పేరుతో చేస్తున్నారు. ఈసారి విత్తనాల కొరత ఉండదని పాలకులు ఎంతగాచెప్తున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. కొరత దృష్ట్యా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా రేట్లు పెంచుతున్నారు. ముఖ్యంగా పత్తికి సంబంధించి విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 450 గ్రాముల విత్తనాల ప్యాకెట్‌కు 853 రూపాయలు ధర నిర్ణయిస్తేకొందరు దళారులు గ్రామాల్లో తిరుగుతూ వెయ్యి రూపాయల నుంచి రెండువేల వరకు విక్రయిస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వ అంచనాల ప్రకారం పత్తివిత్తనాల కొరతలేదు. ప్రస్తుత సీజన్‌లో అరవై లక్షల ఎకరాల వరకు పత్తి సాగు అవుతున్నదని వ్యవసాయశాఖ అధికారులు చెప్తుండగా ఇందుకు దాదాపు యాభైఎనిమిది వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయి. ప్రస్తుత మార్కెట్లో అవసరానికిమించి మొత్తం దాదాపు డెబ్బైఏడు వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. అయినా కొందరు కృత్రిమ కొరత సృష్టించి రేట్లు పెంచుకుంటున్నారు. దేశవ్యాప్తంగా చూస్తే భారత్‌లో మూడున్నర కోట్ల క్వింటాళ్ల నాణ్యమైన అన్ని రకాల విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నట్టు ప్రచారం జరిగి నప్పటికీ అందులో ఐదోవంతు కూడా అంతర్జాతీయ మార్కెట్లో అమ్మలేకపోవడానికి కారణాలు ఏమిటో పరిశీలిస్తే ఎన్నో వాస్తవాలు బయటకు వస్తాయి. అసలు ఈ విత్తనాల కంపెనీలు నాణ్యమైన విత్తనాలను ఎలా ఉత్పత్తి చేస్తున్నాయి?ఎక్కడ చేస్తున్నాయి? వారికున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి? మొత్తం ఉత్పత్తి చేసిన విత్తనాలు ఎన్ని? మార్కెట్లోకి ఏమేరకు విడుదల చేస్తున్నారు? తదితర అంశాలపై సమగ్రమైన పర్యవేక్షణ కానీ, పరిశీలన కానీ జరగడం లేదని చెప్పొచ్చు. దీన్ని ఆసరాగా తీసుకొని కొన్ని కంపెనీలు పెద్దఎత్తున నకిలీ విత్తనాలు తయారు చేసి వాటిని రంగురంగుల ప్యాకెట్లో పెట్టి రైతులకు అంటగడుతున్నారు. ఒకవేళ ఈ ప్యాకెట్లు అంతర్జాతీయ మార్కెట్లోకి పంపితే ఆ దేశాల్లో అమలవుతున్న చట్టాల వల్ల మోసాలు చిటికెలో బయటపడతాయి.చట్టాలు కూడా అక్కడ చాలా కఠినంగా ఉన్నాయి. చైనా లాంటి దేశంలో వందశాతం అధికదిగుబడులు ఇచ్చే వంగడాలు రైతులకు అందుబాటులోకి తెచ్చారు. అక్కడ రైతులను మోసం చేసే నకిలీవిత్తనాల వ్యాపారులు కన్పించరు. అందుకు ఆ దేశంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే కారణం. కానీ మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. తెలుగు రాష్ట్రాల్లో కొందరు అధికారులు, మరికొందరు నేతలు తమ చిన్న పొట్టకు శ్రీరామరక్ష అన్నట్లు వ్యవహరించడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పటికైనా నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతుల ప్రాణాలు తీస్తున్న దళారులపై



తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.

చార్లెస్ డిగాల్



రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.

డబ్ల్యు.ఆర్. ఆల్గర్

## ప్రజావాక్కు



### ఆస్పత్రుల్లో శుభ్రతకు పెద్దపీటవేయాలి

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు నిత్యం ఎంతో దూరప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ ఉంటారు.రోగులకు సరైనవైద్యంఅందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా ఆరోగ్య సిబ్బంది తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

### మొక్కలు నాటాలి

ప్రస్తుతం ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగిపోయింది. జనాభాపెరిగిపోవడం వల్లనివాసాలు,పంట పొలాలుఏర్పాటు చేసుకోవడానికి,విలువైన ఖనిజాలకోసం గనుల తవ్వకం మానవుడు తన స్వార్థం కోసం, విలాసాల కోసం చెట్లను నరికి వేయడం వలనఅడవులు కుదించుకుపోతున్నాయి. కొన్ని జీవజాతుల సంఖ్య చాలా తగ్గిపోయి తీవ్ర ముప్పు వాటిల్లి భవిష్యత్‌లో అవి కనుమరుగయ్యే స్థితికి చేరుకున్నాయి. ఐయుసియన్ కనుమరుగయ్యే స్థితిలో ఉన్న చాలా జంతు జాతులను రెడ్‌లిస్ట్‌లో చేర్చింది. ఇలా అడవులు కుదించుకుపోవడం వలన భూతాపం విపరీతంగా పెరిగిపోయి భవిష్యత్‌లో ఈభూమి మీద మానవ మనుగడ కూడా కష్టంఅవుతుంది.ఇలాంటి అనర్థాలు జరగక ముందే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా కనీసం ఒక్కొక్కరు వంద మొక్కలైన నాటాలి.

-సురేష్, ఖానాపురం, కర్నూలు

### పెరుగుతున్న నేరాలు

నేరాలు,హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమకుటుంబానికి అన్యాయం చేశారనేకారణం వల్ల, ప్రేమ వ్యవహారాల వల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు.తమను పోలీసులుపట్టుకోరనేభావనతో హత్యలు చేస్తూఉండవచ్చు.కానీసెల్‌ఫోన్‌లొకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి బతకడం మంచిది.

ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

### రైతులపై కేసు వెనక్కి తీసుకోవాలి

ప్రపంచ మొత్తానికి అన్నదాత రైతు. అలాంటి వారైనటువంటి యాదాద్రి జిల్లా రాయగిరికి చెందిన కొందరు రైతులపై ప్రభుత్వం కొన్ని రోజులక్రితం కేసులు బనాయించింది.రీజినల్ రింగ్ రోడ్డు కోసం సర్కారు సేకరిస్తున్న భూమి విషయంలో వీరు కొన్ని నెలలుగా శాంతియుతంగా ధర్నా, నిరసనలు చేయడంతో కేసు పెట్టారు. తాతముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న కొద్దిపాటి భూమి పోతోందన్న బాధతో చుట్టుపక్కల గ్రామాలతో కలిసి పోరాటం చేశారు. వాళ్లపై కేసులు పెట్టడమంటే ప్రపంచంలోని రైతాంగాన్ని మొత్తం అవమానించడమే. అన్నదాత అభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందంటూ ఓ పక్క చెబుతూనే రైతులకు సంకెళ్లు వేయడం చాలా బాధాకరం. కొన్ని రోజులు వాళ్లని జైల్లో పెట్టారు. అనంతరం భువనగిరి న్యాయస్థానంలో మంగళవారం హాజరుపరచగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వారిపై నమోదు చేసిన కేసును ప్రభుత్వం సహృదయంతో పూర్తిగా వెనక్కి తీసుకోవాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### భయం ఎందుకు?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, వైఫల్యాలపై పత్రికల్లో అనేక కథనాలువస్తున్నాయి.అబ్బే అదేంలేదు అంతా సవ్యంగానే ఉందంటూ ప్రాజెక్టు అధికారులు వివరణ ఇస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. మరి వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రధాన ప్రతిపక్షం ప్రాజెక్టును సందర్శించడానికి వస్తే పోలీసుల చేత వారిపై దౌర్జన్యం చేయించి పోలీసు స్టేషన్‌కు తరలించడం అవసరమా?ఏతప్పు లేకుంటే చూడటానికి అభ్యంతరం ఎందుకు? ఇదేం పారదర్శకత? ఇంకా అధికారులు ఇచ్చే వివరణలు నమ్మేదెలా?పాలకులు తమచేష్టల ద్వారాప్రజావిశ్వాసాన్ని రోజురోజుకు కోల్పోతున్నారని చెప్పక తప్పదు.

-గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

### ఇంతకన్నా సిగ్గుచేటు ఉంటుందా?

ఆరునెలలుగా వేతనాలు అందక, దిక్కుతోచని పరిస్థితుల్లో ఒక మంత్రిగారి పేషీ ఉద్యోగులు, పేషీకి తాళం వేశారంటే రాష్ట్రంలో ఎంత అధ్వాన్న పాలన సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతిప్రభుత్వ శాఖలోనూ ఇలాంటి పరిస్థితేఉంది. కార్యాలయాలఅద్దెలు కూడా చెల్లించకపోవడంతో భవనాల యజమానులు కూడా తాళాలు వేస్తున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఉద్యోగ సంఘాల నేతలు ముఖ్యమంత్రి భజనలో తరిస్తున్నారు. మంత్రులు మాత్రం ఠంచనుగా జీత భత్యాలు అందుకుంటున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేనా?

**భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి నీతిఆయోగ్ మరింత క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉంది. ఫెడరల్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యం పెరిగినప్పుడే భారత్ ఒక బలమైన దేశంగా ఎదగగలుగుతుంది. ఇప్పటికే భారత్ ప్రపంచ జీడిపిలో 16 శాతం వాటాని కలిగిఉంది. ఈ వాటాను 25శాతానికి పెంచడంతో పాటు అంతర్జాతీయ వ్యాపారంలో ప్రస్తుతం ఉన్న 1.7 శాతం వాటాని పెంచుకోగలిగినప్పుడే నవభారత నిర్మాణం జరుగుతుంది. ఉత్పత్తి వినియోగ ఆధారిత ఆర్థికవ్యవస్థ అయిన భారత్ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న కొవిడ్, మాంద్య పరిస్థితులను తట్టుకుని నిల బడగలిగింది. కాబట్టి భవిష్యత్తులో భారత్ ఒక బలమైన ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబడే అవకాశం కనిపిస్తుంది.**



డాక్టర్ తిరునహరి శేషు

ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. చరిత్ర సంస్కృతి పరంగా కూడా భారత్ ప్రపంచంలోనే తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. ఇప్పుడు 142.86 కోట్ల జనాభాతో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించింది. కానీ స్వాతంత్య్రం వచ్చిన ఈ 75 సంవత్సరాల కాలంలో భారతదేశం ఆర్థికపరంగా బలమైన దేశంగా ఎదగకపోవడం వలన భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే కల వాస్తవ రూపం దాల్చాక ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలిపోయింది. భారత్ తరువాత స్వాతంత్య్రం పొందిన చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాలు సాధించిన ఆర్థిక అభివృద్ధిని కూడా భారతదేశం సాధించలేకపోయిందనేది వాస్తవం. అపరిమితమైన సహజమానవ వనరుల సంపదగల భారతదేశం ఆశించిన స్థాయిలో ఎందుకు అభివృద్ధి సాధించలేకపోయింది? దీనికి ఎవరు బాధ్యులు అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టలేకపోతున్నాం.ప్రణాళికాయుగంలో హిందూ గ్రోత్‌రేట్ (మందకొడి వృద్ధి) సగటున మూడు శాతం కంటే తక్కువ. వార్షిక వృద్ధిరేటు ఉపాధి రహిత వృద్ధి కొనసాగటమే భారతదేశ వెనుకబాటుతనానికి కారణమని రాజ్‌కృష్ణ లాంటి ఆర్థికవేత్తలు భావించారు.భారతదేశంలో రూపొందించబడ్డ ప్రభుత్వ విధానాలు లక్ష్యమార్గంలోనే ఉన్నప్పటికీ ఆ విధానాలను అమలు చేయడంలో విఫలమవటం వలన లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని చెప్పిన మరొక ఆర్థికవేత్త ఎంఎల్ దంతవాలా మాటలలో నిజం లేకపోలేదు. 90వ దశకంలో ప్రపంచవ్యాప్తంగా ప్రారంభమైన స్వేచ్ఛాయుత సరళీకరణ ఆర్థిక విధానాలలో భాగంగా పూర్వపు రక్షణ బంధనాలను తెంచుకొని ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో భారత ఆర్థిక వ్యవస్థ కూడా పోటీపడి పురోగమిస్తున్న తరుణంలో 2047 నాటికి భారత్ కూడా ప్రపంచంలో ఒక బలమైన అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని భారతప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ ఎనిమిదవ గవర్నింగ్ బాడీ సమావేశంలో భారత ప్రధాన మంత్రి తన సందేశంలో భారత్‌ని అభివృద్ధిచెందిన దేశంగా చూడాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. మరొక 25 సంవత్సరాల తర్వాత భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి భారత ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ఇన్నోవేషన్ ఇంక్లూషన్ లాంటి నాలుగు 'ఐ'లతో ముందుకు వెళ్లాలనే వ్యూహాన్ని రూపొందించుకున్నట్లుగా కనబడుతుంది. అభివృద్ధి చెందిన దేశంగా కంటే ముందు భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగటమే కాదు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా ఎదగాలి. 25 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా 18 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అయిన చైనాస్థాయికి భారత్ చేరుకోవాలంటే ఇంకా సుదూరం ప్రయాణం చేయాల్సి ఉందనే విషయాన్ని పాలకులు, ప్రజలు గమనించాలి. రాబోయే 25 సంవత్సరాలలో సంవత్సరానికి భారత్ 7.5 శాతం వృద్ధిరేటు సాధించగలిగితే 2047 నాటికి భారత్ 20ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతుందని ప్రధాన మంత్రి ఎకనామిక్ అడ్వైజర్ కౌన్సిల్ ఛైర్మన్ బిబెక్ దేబరాయ్ అభిప్రాయపడినారు. 142 కోట్ల జనాభాతో చైనాను అధిగమించి అత్యధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించిన సందర్భంలో ఐక్యరాజ్యసమితి ప్రతినిధి చెప్పినట్లుగా 142 కోట్ల జనాభాని 142 కోట్ల అవకాశాలుగా మలుచుకునే ప్రణాళికలు భారత్ సిద్ధం చేసుకున్నప్పుడే భారత్ ప్రపంచంలో అత్యున్నత ఆర్థిక లక్ష్యాలను చేరుకునే అవకాశం ఉంటుంది. భారతదేశం భవిష్యత్తులో బలమైన దేశంగా ఎదగడానికి మానవ వనరులపరంగా




25 కోట్ల యువశక్తితోపాటు 15 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల జనాభా దరిదాపు 65శాతం ఉండటం, సానుకూలమైన అంశంగానే భావించాలి. ప్రపంచీకరణ కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ సహకారం లేకుండా ఏ ఒక్కదేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగలేవు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి ప్రపంచంలోని అనేక దేశాలు తమ పూర్తి సహకారాన్ని అందించే అవకాశాలే కనిపిస్తున్నాయి. చైనా అవలంబిస్తున్న వన్ చైనా పాలసీ వలన అంతర్జాతీయ సహకారానికి ఆ దేశం దూరం జరుగుతుంటే ఇందుకు భిన్నంగా భారత్ అవలంబిస్తున్న తటస్థ విధానం వసుధైక కుటుంబ విధానం ప్రపంచవ్యాప్తంగా భారత్‌ని బలమైన దేశంగా నిలబెడుతుంది.భారత్ లాంటి అతిపెద్ద మార్కెట్ ఉన్న దేశంతో ఆర్థిక ద్వైపాక్షిక సంబంధాలను విస్తృత పరచుకోవడానికి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. రష్యాతో సహ భారత్ రూపీతో అంతర్జాతీయ వ్యాపారం చేయడానికి 18 దేశాలు ఆమోదం తెలపడం మరికొన్ని దేశాలు సిద్ధంగా ఉండటం భారత్‌కి కలిసి వచ్చే అంశమే. రష్యా తక్కువధరకే క్రూడ్ ఆయిల్ సప్లయ్ చేయడం, చౌకగా వస్తువులను తయారు చేసే దేశాలలో భారత్ మొదటిస్థానంలో ఉండటం, గ్లోబల్ ట్రేడ్‌లో ఇండియా బలపడటానికి ఎదగడానికి అవకాశం కల్పిస్తుంది. ఇటీవల జపాన్ పపువా న్యూ గినియా ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా భారత్ ప్రధానికి దక్కిన గౌరవం భవిష్యత్తు సంకేతాలకు నిదర్శనం. కీలకమైన సమయంలో జీ20 దేశాల అధ్యక్ష బాధ్యతను భారత్ చేపట్టడం భారత్‌కి ప్రపంచ సహకారంలో మరొక మైలురాయిగా నిలబడుతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటం అంటే సంపదను పోగేసుకోవటమే కాదు దేశంలో ఉన్న ఆర్థిక అసమానతలను రూపుమాపాలి. ఆక్స్‌ఫామ్ రిపోర్టు ప్రకారం దేశంలోని 40 శాతం సంపద ఒక శాతం ప్రజల చేతిలో కేంద్రీకృతమైంది. అలాగే దేశంలో బిలియనీర్ల సంఖ్య 102 నుంచి 166కి పెరిగి ప్రపంచంలోనే అమెరికా చైనా తరువాత అత్యధిక బిలియనీర్లు గల మూడో దేశంగా భారత్ నిలబడింది.మానవాభివృద్ధిసూచికలో ప్రపంచ స్థూల సంతోష సూచికలో, ఆహార ఆకలి సూచికలో ప్రస్తుతం ఉన్న ర్యాంకులను స్థాయిలను భారత్ మెరుగుపరచుకోవాలి. కింది వర్గాల ప్రజల ఆదాయాలు ఉపాధి ఉద్యోగాల కల్పన విస్తృతంగా జరిగినప్పుడే భారత్ సంపదలోనే కాదు సంక్షేమంలో కూడా అగ్రగామి దేశంగా ఎదగగలుగుతుంది. వృద్ధిరేటుని పెంచడంతోపాటు (ఐఎంఎఫ్ ప్రకారంగా ప్రపంచంలో అత్యధిక వృద్ధిరేటుని నమోదు చేస్తున్న దేశం భారత్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటుని భారత్ నమోదు చేసింది) విదేశీ వ్యాపారాన్ని విస్తరించి రూపాయి విలువ పతనాన్ని ఆపి వ్యవసాయ పారిశ్రామిక సేవల రంగాలలో స్థిరమైన సమ్మిళిత వృద్ధిని సాధిస్తే భారత్ తొందరలోనే అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే అవకాశం లేకపోలేదు. భారతదేశం ప్రస్తుతమున్న ఏడువేల డాలర్లకిపైగా ఉన్న తలసరి స్థూల జాతీయోత్పత్తి నుండి 12వేల డాలర్ల స్థూల జాతీయోత్పత్తికి ఎదగటం పెద్ద కష్టమేమీ కాదు. (వరల్డ్ బ్యాంకు ప్రకారంగా 12 వేలడాలర్ల, కంటే ఎక్కువ తలసరి జాతీయ ఉత్పత్తిగల దేశాలను అధికఆదాయ దేశాలుగా భావిస్తారు) మోర్గాన్ స్టాన్లీ రిపోర్టు ప్రకారంగా చివరి దశాబ్దికాలంలో భారతదేశం గణనీయమైన అభివృద్ధిని సాధించింది.జీఎస్టీ లాంటిపన్నుల వ్యవస్థ డిజిటల్ విధానం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారత ఆర్థిక వ్యవస్థని బలోపేతం చేశాయి. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి నీతిఆయోగ్ మరింత క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉంది. ఫెడరల్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యం పెరిగినప్పుడే భారత్ ఒక బలమైన దేశంగా ఎదగగలుగుతుంది. ఇప్పటికే భారత్ ప్రపంచ జీడిపిలో 16 శాతం వాటాని కలిగిఉంది. ఈ వాటాను 25శాతానికి పెంచడంతోపాటు అంతర్జాతీయ వ్యాపారంలో ప్రస్తుతం ఉన్న 1.7 శాతం వాటాని పెంచుకోగలిగినప్పుడే నవభారత నిర్మాణం జరుగుతుంది. ఉత్పత్తి వినియోగ ఆధారిత ఆర్థికవ్యవస్థ అయిన భారత్ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న కొవిడ్, మాంద్య పరిస్థితులను తట్టుకుని నిలబడగలిగింది. కాబట్టి భవిష్యత్తులో భారత్ ఒక బలమైన ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబడే అవకాశం కనిపిస్తుంది. ●

# యుద్ధం ముగింపునకు ప్రపంచం చూపు భారత్ వైపు!


పిన్నింటి బాలాజీరావు

రష్యా-ఉక్రెయిన్ మధ్య హోరాహోరీగా సాగుతోన్న యుద్ధానికి అంతు ఉండట్లేదు. గత సంవత్సరం ఫిబ్రవరి 24వ తేదీన ఆరంభమైన యుద్ధం నెలల తరబడి నిరాటంకంగా కొనసాగుతూనే వస్తోంది.ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌తూర్పు ప్రాంతంలోని పలునగరాలు ధ్వంసం అయ్యాయి.వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అదేస్థాయిలో ఆస్తి నష్టంసంభవించింది. అయినప్పటికీ ఏ దేశం కూడా వెనక్కి తగ్గట్లేదు. సై అంటే సై అంటోన్నాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రపంచం మొత్తం ఆందోళన చెందుతోంది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా ఇంధనం, ఆహార మార్కెట్లకు భారీ షాక్ ఇచ్చింది. సరఫరాను తగ్గించి, నిత్యావసరాల ధరలను మునుపెన్నడూ లేని స్థాయికి పెంచింది. క్షిపణిలతో దాడులు చేస్తున్న దేశాన్ని స్మశానంగా మార్చేస్తున్నారు.ఈ యుద్ధం గురించి ఎవరు ఏం చెప్పినా పుతిన్ మాత్రం తగ్గేదేలేదంటున్నారు. మరోవైపు జెలెన్‌స్కీ కూడా అమెరికా, యూరప్ దేశాల సహాయంతో తన శక్తికి మించి పోరాడుతున్నారు. పలు దేశాల్లో తలదాచుకుంటున్నారు. యూరప్ దేశాలు ఉక్రెయిన్ వాసులకు ఆశ్రయం కల్పిస్తున్నాయి. అటు రష్యాపరిస్థితి ఆర్థికంగా అంతకంతకూ దిగజారుతోంది. ఉన్న వనరులన్నింటినీ యుద్ధానికే ఖర్చు పెడుతుండడంతో సగటు రష్యన్ బతుకు భారంగా మారింది. ఇంత వినాశనం కొనసాగుతున్నా యుద్ధ విరమణ ప్రయత్నాలు జరగడం లేదు. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియక అటు రష్యన్లు,ఇటు ఉక్రేనియన్లు నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు దేశాలతోపాటు యుద్ధభారాన్ని మోస్తున్న మిగిలిన ప్రపంచమూ నిర్వేదంలో ఉంది. రష్యాకు అనధికార మిత్రదేశంగాఉన్న భారత్‌కు యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉందని మిగిలిన ప్రపంచమంతా భావిస్తోంది. భారత్, రష్యా మధ్య ఉన్న చిరకాల సాన్నిహిత్యం రెండు దేశాలకు ఉన్న పరస్పర నమ్మకం పుతిన్, మోడీ కొనసాగించారు. ఈ నేపథ్యం దృష్ట్యా మోడీ చెప్పే పరిష్కారమార్గాన్ని పుతిన్ తప్పకుండా అంగీకరిస్తారు. రష్యాకు, చైనాకుమధ్య కూడా మంచి స్నేహమే ఉన్నప్పటికీ డ్రాగన్‌పై మిగిలిన ప్రపంచానికి నమ్మకం లేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ కూడా జిన్‌పింగ్‌ను నమ్మలేరు.జెలన్‌స్కీకి అమెరికాతో ఉన్న స్నేహం, అమెరికా, చైనాకు ఉన్న విభేదాలు డ్రాగన్ మధ్యవర్తిత్వానికి ఆటంకాలుగా మారాయి.కానీ భారత్‌కు ఈ ప్రతిబంధకాలు లేవు. మనదేశానికి రష్యా,అమెరికా రెండింటితోనూ మంచి స్నేహంఉంది. అందుకే యుద్ధాన్ని ఆపగల శక్తి ఉన్నవ్యక్తిగా ఇప్పుడు ప్రపంచం మొత్తం మోడీ వైపు చూస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో అణుదాడితో అస్తిత్వాన్నే కోల్పోయి 78ఏళ్లుగా ఆ బాధలను మోస్తున్న హిరోషిమా నుంచే శాంతి సందేశం వినిపించారు ప్రధాని మోడీ. అటువంటి హిరోషిమా వేదికగా ప్రధాని మోడీ రష్యా,ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తానని జెలన్‌స్కీకి హామీ ఇవ్వడం ఇక ఆ యుద్ధానికి ముగింపు కలుగుతుందనే ఆశ కలుగుతోంది. హిరోషిమాలో ఇటీవల జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడుజెలెన్‌స్కీ రష్యాతో యుద్ధాన్ని ముగించే శాంతి ప్రణాళికను ప్రధానిమోడీకి అందించారు. దానికి భారతదేశం ఆమోదం కోరారు. ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోడీని ఆహ్వానించారు.75ఏళ్ల స్వతంత్ర భారతంలో పాకిస్థాన్, చైనాతో యుద్ధాలు జరిగినప్పటికీ ప్రధానంగా మనది శాంతికాముక దేశం. మిగిలిన దేశాల్లో కూడా మనకు అదే గుర్తింపు ఉంది. భారత్ శాంతినే కోరుకుంటుంది. శాంతియుతంగానే జీవిస్తుంది. యుద్ధాలు జరగకుండా ఉండేందుకు, జరుగుతున్న యుద్ధాన్ని నిలిపివేసేందుకు చేయదగిన అన్ని ప్రయత్నాలు చేస్తుంది.ఈ క్రమంలోనే రష్యా,ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు భారత ప్రధానిమోడీ ప్రయత్నాలు ప్రారంభించారు. వీలైనంత త్వరగా యుద్ధ పరిష్కారాన్ని కనుక్కోవడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతర్జాతీయ శాంతిపరిరక్షక ప్రయత్నాలలో ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి మిషన్లలో పాల్గొనడంద్వారా భారతదేశం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ వస్తోంది. ఐరాస శాంతి పరిరక్షక కార్యకలాపాలకు దళాలను స్థిరంగా అందించిన సుదీర్ఘ చరిత్ర భారత్‌కు ఉంది. పైగా ప్రపంచవ్యాప్తంగా సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో శాంతిభద్రతలను నిర్వహించడంలో భారత్ ముఖ్యపాత్రను పోషించింది. భారతదేశం సాంప్రదాయకంగా అంతర్జాతీయ సంఘర్షణలలో అలీనవిధానాన్ని, తటస్థవిధానాన్ని అనుసరిస్తోంది. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న సంఘర్షణపై భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తూ సంక్షోభాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. ●

# వృద్ధుల పట్ల నిర్లక్ష్యం విలువల పతనానికి పరాకాష్ట!

బుర్ర మధుసూదన్ రెడ్డి

విశ్వవ్యాప్తంగా జనాభా పెరగడం, సగటు ఆయుర్దాయం పెరగడంతో వృద్ధుల పట్ల నిర్లక్ష్య ధోరణిలు కూడా దినదినం పెరుగుతూ వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం పడడం, హక్కుల ఉల్లంఘనలు జరగడం, చివరికి దయనీయస్థితుల్లో ప్రాణాలు పోవడం మనం తరుచుగా చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఈ మా'నవ సమాజం' పండుటాకులను పలు రకాలుగా వేధిస్తున్నది. వయోవృద్ధులను వేధించడం, హింసించడం, శారీరకంగా, మానసికంగా గాయపరచడం, నిరాదరణకు గురి చేయడం, వృద్ధుల హక్కులను కాలరాయడం, అమ్మనాన్నల్ని అనాథలుగా ఇంట్లోంచి గెంటేయడం, అనాథాశ్రమాల్లో చేర్పించడం, తిట్లు, చివాట్లు పెట్టడం, అకారణంగా అవమానించడం, వారి గౌరవానికి భంగం కలిగించడం, ఆలనా పాలన చూసుకోకపోవడం, వృద్ధులను కుటుంబ సభ్యులుగా పరిగణించకపోవడం, పలు రకాలుగా బాధించడం లాంటి పలు సన్నివేశాలు మన చుట్టూ నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అపార అనుభవాల నిధులైన వయోవృద్ధుల పట్ల సమాజ నిర్లక్ష్యం నేర సమానం.హక్కుల హననం కిందకు వస్తుంది. నేడు ప్రపంచంలో జనాభాతోపాటు సగటు ఆయుర్దాయం పెరగడం, వైద్య ఆరోగ్య వసతులు పెరగడంతో వయోవృద్ధుల జనాభా కూడా క్రమంగా పెరుగుతోంది. 2030 నాటికి ప్రపంచ వయోవృద్ధుల జనాభా 1.4 బిలియన్ల వరకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. పరిశోధనా సంస్థల ఆధారంగా ఆరు శాతం వరకు వృద్ధుల వేధింపులు మాత్రమే రిపోర్టు అవుతున్నాయని, అసలు సంఖ్య అనేక రెట్లు అధికంగా ఉండవచ్చునని అభిప్రాయపడుతున్నారు. ఇండియాలో దాదాపు 13.8 కోట్ల మంది వృద్ధులు (6.7 కోట్ల మంది పురుషులు, 7.1 కోట్ల మంది స్త్రీలు) ఉన్నారని అంచనా. ఇండియాలో దాదాపు 50 శాతానికి పైగా వృద్ధులు ఏదో ఒక రకమైన వేధింపులకు, నిర్లక్ష్యాలకు లోనవుతున్నారని హెల్పేజ్ ఇండియా నిర్వహించిన సర్వే నివేదిక పేర్కొంటున్నది. కొడుకుల వేధింపులకు 35శాతం వృద్ధులు, 21 శాతం కోడళ్ల వేధింపులు, రెండు శాతం ఇరుగుపొరుగు లేదా ఇతర కుటుంబ సభ్యులు వేధిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇండియాలో 46 శాతం మంది వేధింపులకు గురవుతున్న వృద్ధులకు (సెక్షన్స్ 506, 294) చట్టపరమైన వెసులుబాటు రక్షణ పట్ల సరైన అవగాహన లేదని తెలుస్తున్నది. వేధింపులు, నిరాదరణ వలలో చిక్కిన వృద్ధుల పట్ల సమాజానికి దిశ నిర్దేశం చేయడానికి, వారి అంతరంగ ఆవేదనలు విని అర్థంచేసుకోవడానికి, వయోవృద్ధుల హక్కులను కాపాడే అవసరాలను చర్చించడానికి ప్రతి యేటా 15 జూన్ రోజున విశ్వవ్యాప్తంగా ' ప్రపంచ వృద్ధుల వేధింపుల /దుర్వినియోగ /నిర్లక్ష్య అవగాహన దినం' (వరల్డ్ ఎల్డర్ అబ్యూస్



ఆవేర్‌నెస్ డే) పాటించడం ఆనవాయితీగా మారింది. ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ ఎల్డర్ అబ్యూస్' అభ్యర్థన మేరకు 2011లో ఐరాస సర్వసభ్య సమావేశం తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం (డబ్ల్యూహెచ్‌ఓ సహకారంతో) నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం 2023 నినాదంగా 'క్లోజింగ్ ది సర్కిల్ అడ్రెసింగ్ ది జెండర్ టెస్ట్ వయొలెన్స్ ఇన్ ఓల్డర్ ఏజ్ పాలసీ' లా అండ్ ఎవిడెన్స్ బేస్ట్ రెస్పాన్సెస్ అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. వయోవృద్ధుల పట్ల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, భావోద్వేగ, శారీరక, మానసిక వేధింపులు అనాదిగా జరుగుతూనే ఉన్నాయి. వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం చొరవ చూపి వారి పట్ల జరుగుతున్న నిర్లక్ష్య ధోరణిల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం, వేధించిన కుటుంబ సభ్యులను, సమాజాన్ని కఠిన చట్టాల అమలుతో కట్టడి చేయడం, నిరంతరం యజ్ఞంగా కొనసాగాలి. వృద్ధులు అనుభవ నిధులని, పిల్లలకు వారి మార్గనిర్దేశనం రేపటి నైతికత కలిగిన సమాజ నిర్మాణానికి గట్టి పునాది అని మరిచిపోరాదు. వృద్ధాప్యం అంటే మరో బాల్యమని, పసివాళ్లల వలె వృద్ధులను కంటికి రెప్పలా కాపాడాలని, వృద్ధుల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని నేటి డిజిటల్ స్మార్ట్ సమాజానికి అవగాహన కల్పించాలి. నాలుగు గోడల మధ్య నలుగుతున్న పండుటాకులను సంతోషంగా ఉంచడానికి మనందరం పూనుకోవాలి. వృద్ధులు సంపాదించిన స్థిరచరాస్తులను ఆస్తులను అనుభవిస్తూ వారి శక్తికి మించిన పలు పనులను అప్పగిస్తూ తల్లిదండ్రులను సైతం అకారణంగా ధూషిస్తూ, నిరాదరణకు గురిచేస్తూ, అవమానపరుస్తూ, ఒంటరిగా వదిలేస్తూ, అనాథలుగా మార్చడం సర్వసాధారణం అయింది. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం వేదికగా విద్యాలయాల్లో వృద్ధుల పట్ల అవగాహన కల్పించడం, ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించడం, వృద్ధుల హక్కులను కాపాడే సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ ప్రోత్సహించడం, వృద్ధులను హింసించే వ్యక్తులకు చట్టపరిధిలో శిక్షించడం, మీడియా ద్వారా అవగాహనను కల్పించడం,వృద్ధులకు అవసరమైన చేయూతనివ్వడం, వృద్ధుల సంరక్షణకు సంబంధించిన మౌలిక శిక్షణలు ఏర్పాటు చేయడం లాంటి పలు చర్యలు,కార్యక్రమాలు నిర్వహించాలి. పిల్లల పెంపకంలోని సంస్కారాలే వృద్ధులకు రక్షణగా నిలుస్తాయి. పిల్లల పట్ల అవ్యాజమైన ప్రేమలే వృద్ధాప్యంలో వారికి శాపంగా మారుతున్నాయి. తల్లిదండ్రుల్ని వదిలించుకోవడానికి సంతానం దురాలోచనలు చేస్తున్నది. కడదాకా కళ్లల్లో పెట్టుకొని పోషించాల్సిన కన్న కొడుకులు కాదుపొమ్మనే రోజులు వచ్చాయని వృద్ధ తల్లిదండ్రులు కూడా గమనించాలి. రెక్కలు వచ్చాక ఆస్తిపాస్తులను తీసుకొని ముసలి అమ్మనాన్నల్ని అనాథలుగా చేసి ఎగిరిపోయే సంతాన విష సంస్కృతి పెరగడం సమాజానికి శాపంగా మారుతున్నది. తండ్రిని చూసి ఆడ కూతురు, తల్లిని చూసి సుపుత్రుడు సంస్కార సుగంధాలు నేర్చుకుంటారు. అమ్మలా ఎవరూ ప్రేమించరని, నాన్నల ఎవ్వరూ కాపాడలేరని తెలుసుకొని మన వయోవృద్ధులకు మనమే ఊతకర్రలవుదాం. కడదాకా వారిని పువ్వుల్లో పెట్టి కాపాడుకుందాం. ●

# ఎన్నికల కోసమే చంద్రబాబు కుల సమావేశాలు

## - మంత్రి ఆదిమూలపు సురేష్ మండిపాటు

గుంటూరు, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి: కులాల మధ్యచిచ్చుపెట్టటం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. దళితులను కించపరిచిన చంద్రబాబుకు డప్పు కొట్టటానికి సిగ్గులేదా అని అన్నారు. ఉన్నట్టుండి తెదేపా నేతలకు , చంద్రబాబుకు కులాల సమావేశాలు ఎందుకు గుర్తుకొచ్చాయని ప్రజలు ఆశ్చర్యపోతున్నారని అన్నారు.. చంద్రబాబుకు తన వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు ఎన్నడూ పట్టవని విమర్శించారు. ఇప్పటికపుడు ఆయనకు కులాల ప్రస్థావన గుర్తుకువస్తోందంటే ఎన్నికల కోసమే అనేది సుస్పష్టమన్నారు. తెదేపా నేతలు దళితులను అసహ్యించుకుంటే.. మా నేత వెస్ జగన్ దళితులను అక్కున చేర్చుకుని అందలంఎక్కించారన్నారు.. డప్పుకళాకారులకు, చర్మకళాకారులకు పింఛన్ మేమిచ్చామని చెప్పుకుంటున్నారని, మీరు చెప్పే మాటల్లో వాస్తవాలంతో ప్రజలంతా గమనించాలన్నారు.



**సిఎంగా జగన్ వచ్చాకే దళితులకు రాజకీయ సాధికారత:** మాదిగా సామాజిక వర్గానికి పెద్దపీట వేసి, రాజకీయంగా సాధికారిత కల్పించే దిశంగా రాష్ట్రంలో జగన్ ప్రభుత ం అడుగులు వస్తోందని మంత్రి అన్నారు.. దళితుల్లో మూడుప్రధాన ఉపకులాలకు ఆర్థికంగా వెసులుబాటు, సాధికారత కల్పించాలని ఫైనాన్స్ కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగ సామాజిక వర్గానికి సంబంధించి ముగ్గురిని ఎస్సీ కమిషన్ మెంబర్లుగా నియమించటం జరిగిందన్నారు. నాలుగు మునిసిపాలిటీలకు చైర్‌పర్సన్లుగా మాదిగలకు కేటాయించటం జరిగిందని అన్నారు. గుంటూరు జడ్పీ చైర్‌పర్సన్‌గా క్రిస్టినాకు అవకాశం ఇవ్వటం జరిగిందని, డిసిఎమ్మెస్ చైర్‌పర్సన్లుగా మరో ఇద్దరు మాదిగలకు ఇవ్వటం జరిగిందన్నారు. మరో ఇద్దరు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్లు, డిప్యూటీమేయర్లు ఇద్దరు, 46మంది జడ్పీటిసిలు, 55 మంది ఎంపిపిలు, 13 మంది మునిసిపల్ వైస్ చైర్మన్లు కూడ మాదిగ సామాజిక వర్గం వారేనని మంత్రి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో తొలిసారిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీగా ప్రతినిధ్యం ఇచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో తెదేపాకు,చంద్రబాబుకు సరైన విధంగా బుద్ధి చెప్పటానికి దళితులు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఏలూరులో మహిళపై యాసిడ్ దాడి

## - నేరస్తులను వెతికేపనిలో నిమగ్నమైన పోలీసులు

## - స్వీయ పర్యవేక్షణ చేస్తున్న డిఐజి, ఎస్పీలు

**ప్రభాతవార్త-ఏలూరు:** రాష్ట్రంలో రోజు రోజుకూ మహిళలపై దాడులు పెరుగుతూనే వున్నాయి. మహిళల పట్ల జరుగుతున్న వికృత, పైశాచికత్వ దాడులు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తుంది. ఒక ప్రక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు పెద్దపీట వేస్తూ దిశ వంటి చట్టాలు అమలులోకి తీసుకువచ్చినప్పటికీ దాడులు నిరంతరం కొనసాగుతూనే వుండటం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. నిన్న మొన్నటి వరకు మహిళలపై జరిగిన సామూహిక అత్యాచారాలు, హత్యలు జరిగిన సంఘటనలు ఇంకా మరువక ముందే తాజాగా ఏలూరు నగరంలో ఒక మహిళపై యాసిడ్ దాడి జరగడంతో హేలాపురి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గతంలో ఎన్నడూ వినని, ఎవ్వరూ ఊహించని విధంగా జరిగిన ఈ యాసిడ్ దాడి ఇటు ప్రభుత్వంతో పాటు అటు పోలీసు శాఖను సైతం విస్మయానికి గురిచేసింది. హైదరాబాద్ వంటి మెట్రో పాలిటన్ నగరాల్లోనే ఇటువంటి యాసిడ్ దాడులు అరకొరగా కనిపిస్తున్న నేపథ్యంలో ఎన్నడూలేని విధంగా ఏలూరు నగరంలో ప్రప్రథమంగా యాసిడ్ దాడి జరగడం నగర ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. దీంతో ఈ విషయంపై ప్రభుత్వంతో పాటు ఇటు పోలీసు శాఖ సైతం తీవ్రంగా పరిగణించింది. యాసిడ్ దాడి సంఘటనలో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసు శాఖ సవాల్‌గా స్వీకరించింది. అంతేకాకుండా నిందితుల కోసం ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి స్వీయ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు నగరంలోని శ్రీరామ్ నగర్ 9వ రోడ్డులోని బెనీలా చర్చి సమీపంలో నివాసం వుంటున్న ఎడ్ల ప్రాంచీన అనే మహిళ స్థానికంగా ఒక ప్రైవేటు డెంటల్ ఆసుపత్రిలో రిసెప్షనిస్టుగా పని చేస్తుంది. అయితే ఈమెకు గత 6 సంవత్సరాల క్రితం ఆంజనేయులు అనే వ్యక్తితో కులాంతర వివాహం జరిగింది. వీరి దాంపత్య జీవితంలో 4 సంవత్సరాల కుమార్తె జన్మించింది. అయితే గత రెండు సంవత్సరాల క్రితం కుటుంబ తగాదాల నేపథ్యంలో ప్రాంచీన ఏలూరులోని తల్లిదండ్రుల వద్దే వుంటూ జీవిస్తుంది. అయితే ఈ తరుణంలో ఈ నెల 13వ తేదీ రాత్రి ఇరువురు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె నివాసానికి సమీపంలో ప్రాంచీన శరీరంపై యాసిడ్ దాడి చేసి ద్విచక్రవాహనంపై పరారయ్యారు. యాసిడ్ దాడిలో తీవ్ర గాయాలపాలైన ప్రాంచీన బిగ్గరగా కేకలు వేస్తూ సమీపంలోని ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పడంతో వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ప్రాంచీన ఛాతిపైభాగం, కుడివైపు ముఖంపైభాగం, భుజాలు, వీపు భాగం యాసిడ్ వల్ల తీవ్రంగా గాయమైంది. దీంతో సమాచారం అందుకున్న ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్, ఎస్పీ మేరి ప్రశాంతిలు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బాధితురాలిని పరామర్శించి జరిగిన విషయం అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా యాసిడ్ దాడి జరిగిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి సెల్‌ఫోన్ ఆధారంగా ఆమెపై ఎవరైనా ఇటువంటి దుశ్చర్యకు పాల్పడి వుంటారా అనే కోణంలో కూడా దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే భర్త, వారి కుటుంబీకులతో పాటు బాధితురాలి స్నేహితులు, ఇతరత్రా సమాచారాన్ని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జల్లెడ పడుతున్నారు. వీలైనంత త్వరితగతిన నేరస్తులను అదుపులోకి తీసుకునేందుకు పోలీసు శాఖ తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టింది. ఇదిలా వుంటే యాసిడ్ దాడి సంఘటనతో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత స్పందిస్తూ నేరస్తులు ఎంతటి వారైనప్పటికీ వి డిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో ఇటువంటి దాడి జరగడం బాధాకరమని, బాధితురాలికి మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం మణిపాల్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. బాధితురాలికి కుడివైపు కంటి భాగం, ఛాతి భాగంలో గాయాలు తీవ్రంగా వున్నట్లు వైద్యులు నిర్ధారించడం జరిగిందన్నారు. నేరస్తులను విడిచిపెట్టే ప్రసక్తేలేదని, ఈ విషయంపై ఏలూరు జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతితో మాట్లాడటం జరిగిందన్నారు. ఇదిలా వుంటే అసలు బాధితురాలిపై ఇంతటి కక్షపూరిత ధోరణిలో యాసిడ్ దాడికి పాల్పడిన వ్యక్తులు ఎవరనే దానిపై సర్వత్రా చర్చనీయాంశమైంది. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు యాసిడ్ దాడి చేసి పరారవ్వడం పట్ల కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మహిళల రక్షణ కోసం జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని చెప్పవచ్చు. ఇటీవల కాలంలో జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు అధికంగానే వుంటున్నాయి. 13వ తేదీ రాత్రి శ్రీరామ్‌నగర్‌లో ఒక మహిళపై యాసిడ్ దాడి జరగగా వట్లూరు గ్రామంలో మరొక మహిళపై ఇరువురు వ్యక్తులు మద్యం మత్తులో దాడి చేశారు. ఇంకోవైపు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న గంగాభవాని అనే వివాహితపై ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కాంట్రాక్టర్‌తో పాటు మరో ఇరువురు అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె న్యాయం చేయాలని కోరుతూ 12వ తేదీ ఏలూరులో ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మహిళల సంరక్షణ కోసం అమలులోకి తీసుకువచ్చిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని చెప్పవచ్చు.



యాసిడ్ దాడికి గురైన ఎడ్ల ప్రాంచీన

# అవగాహన లేని అసమర్ధుడు సిఎం జగన్మోహన్‌రెడ్డి

## వైఎస్సార్సీ ప్రభుత్వంపై లోకేష్ ఘాటు విమర్శలు

**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలోపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవగాహన లేని అసమర్ధుడని జాతీయ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఆరోపించారు. మెట్ట ప్రాంత రైతులతో ఆయన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లిలో ముఖా ముఃి సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్రంలో ని రైతుల కష్టాలు, చావులు ప్రభు త్వానికి పట్టడం లేదన్నారు. కల్తీ విత్తనాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైసిపి ప్రభుత్వం పేరు సంపాదించుకుందన్నారు. టిడిపి హయాంలో రైతులను అన్ని విధాల ఆదుకున్నామన్నారు. పట్టుసీమ వంటి ప్రాజెక్టులను పూర్తిచేశామని ప్రస్తుతం పూర్తిచేశామని డబ్బా కొట్టుకుంటున్న ప్రాజెక్టులన్నీ టిడిపి హయాంలో ప్రారంభించి అరాకొరా పనులు మిగిలి ఉన్నాయన్నారు. జగన్ ప్రభుత్వం అలాంటి ప్రాజెక్టులను తామే పూర్తిచేశామని అంటున్నారని హేళన చేశారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వ్యవసాయ శాఖామంత్రిగా ఇచ్చినా ఎలాంటి ప్రయోజనం జరగలేదన్నారు. టిడిపి హయాంలో సమావేశం జరిగిన ప్రతిసారి మేలు చేసే విషయంలో పలువురి పెద్దల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్ళేవారమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం లో జగన్ చెప్పే మాటలకు మంత్రులు తల ఊపడం తప్ప క్యాబినేట్ మీటింగ్‌లో ఏ చర్చ జరగడం లేదన్నారు. బాబు హయాంలో ఏర్పాటు చేసిన భూసార పరిక్షలు ప్రస్తుతం అదృశ్యమయ్యాయన్నారు. రైతులు లేని రాజ్యంగా పాలన చేస్తున్న ప్రభుత్వం వైసిపిదేనన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దిగే సమయంలో ప్రతి రైతుకి తలసరిగా 75 వేల రూపాయలు అప్పు ఉండదని ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి రైతుపై తలసరి అప్పు 2.50లక్షలుగా పెరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మెట్టప్రాంత రైతులకు వరప్రసాదమైన సోమశిల హైలెవల్ కెనాల్ ముంపు ప్రాంత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించడం, 5సంవత్సరాల లోపు ప్రాజెక్ట్ పనులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వం పని అయిపోయిందని అధికారం లోకి రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వ మేనన్నారు. చంద్రబాబు లక్ష్యం ప్రతి ఎకరాకు నీరు అందించడమేనని, అవగాహన లేని అనుభవం లేని ముఖ్యమంత్రి వలన అన్నమయ్య ప్రాజెక్ట కొట్టుకు పోయే పరిస్థితి వచ్చింద న్నారు. కల్తీ విత్తనాల విక్రయాలను నిరోధించడానికి ఒక పిడి యాక్ట్ తెచ్చి సంవత్సరం జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులకు ఫోటోలు తీసే బాధ్యతను మాత్రమే ఇచ్చారని, మన రాష్ట్రంలో గంజాయిని పక్కరాష్ట్రంలో పట్టుకుంటుండడం ప్రతినిత్యం గమనిస్తున్నా మన్నారు. ఆటోలను ఆపి మరీ చలానా విధించడంతో వారి బాధలను తమ ముందు చెప్పుకుంటున్నారని, పాలు ఇచ్చే ఆవును వదులుకొని తన్నే దున్నపోతును తెచ్చుకోవడంతో ప్రజలు విసిగిపోయారన్నారు. ముద్దులు పెట్టి మళ్ళీ మాయమాటలు చెప్పి ఓట్లు అడిగేందుకు జగన్ వస్తాడని ఆ ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దన్నారు. అకాల వర్షాలతో అపార నష్టం పొందిన రైతులకు ఆర్థిక సాయం అందక ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటనలు రాష్ట్రంలో మెండుగా చూస్తున్నా మన్నారు. బాబు హయాంలో అయితే నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే అందించి రైతుల పట్ల అభిమానాన్ని చూపిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమేనన్నారు. రానున్న రోజుల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సమస్య పరిష్కారానికి నడుం భిగించి పనిచేస్తామని లోకేష్‌బాబు పేర్కొన్నారు. మాజీ మంత్రి , వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న మెట్ట రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రైతులతో ప్రత్యక్షంగా సమావేశం కావాలనే ఉద్దేశంతో లోకేష్‌బాబుతో ఈసమావేశం నిర్వహించామన్నారు



# ఎఎన్‌యులో ఆర్.నారాయణమూర్తికి సత్కారం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్14, ప్రభాతవార్త: ప్రముఖ దర్శకుడు, నిర్మాత, నటుడు, ఆర్.నారాయణమూర్తి నిర్మించి నటించిన 'యూనివర్సిటీ' అనే సినిమాపై బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధకులతో ఆర్.నారాయణమూర్తి మాట్లాడారు. సినిమాపై విద్యార్థుల అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాలాయూనివర్సిటీల్లో విద్యార్థులు పడుతున్న బాదలను కళ్ళకుకట్టినట్లు చూపించారని పేర్కొన్నారు. చాలా యూనివర్సిటీల్లో ఫీజులు చెల్లిస్తేనే హాల్‌టికెట్‌లు ఇచ్చి పరీక్షలు రాయిస్తామంటున్నారని, ప్రభుత్వం చెల్లించే ఫీజులను కూడా విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారని సినిమాలో చూపించినట్లు వివరించారు. అనంతరం నారాయణ మూర్తి మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన సినిమాలకు ప్రజాదరణ ఎక్కువగా ఉంటుందని తన సినిమాల్లో ఇదే ఎక్కువగా ఉంటుందన్నారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ నారాయణమూర్తి సినిమాల్లో ఎక్కువగా సమాజంలో చోటుచేసుకున్న సంఘనటలతో కూడి ఉంటాయన్నారు. అందుకే ఆయన పీపుల్‌స్టార్ అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్యులు స్వరూపరాణి, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి, జాన్సన్, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, ఐఎస్‌సి డైరెక్టర్ ఆచార్య చెన్నారెడ్డి, బాలురవసతిగృహాల చీఫ్ వార్డెన్ నాగరాజు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్.నారాయణమూర్తిని సన్మానిస్తున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు




# నీట్-2023 ఫలితాల్లో రికార్డులతో కొనసాగిన నారాయణ విజయపరంపర

## ఆలిండియా 10 లోపు 4,100 లోపు 35 ర్యాంకులు నారాయణవే!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2023 ఆల్ ఇండియా ఆల్ కేటగిరిలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. శశాంక్ సిన్హా ఆలిండియా 4వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు. వీటితో పాటు పాటు ఆలిండియా అన్ని కేటగిరీల్లో 4,7,8,8,12,12,15,19,19,19,20,24,25,31,35,37,38,47, 51,51,51,52,53,55,56,57,62,68,69,79,80,85,89,93,97, వంటి 100 లోపు 35 ర్యాంకులు,అలాగే 500 లోపు112,1000 లోపు 169 సాధింపజేసి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థ డైరెక్టర్స్ డాక్టర్ పి,సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. విశిష్టమైన ప్రణాళికతో రూపొందించిన స్టార్ సిఒ బ్యాచ్,ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సీబీఎస్ ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్స్ తెలిపారు. సీబీఎస్‌ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా,ఫిజిక్స్,కెమిస్ట్రీలలో సిబీఎస్‌ఈ వారు తయారు చేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్స్ బేస్డ్ విద్యా విధానాన్ని పరిగణలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మొట్టమొదటిసారిగా మూడు సార్లు ఎఐపీయంటీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఘనత ఒక్క నారాయణ విద్యా సంస్థదే అని గుర్తు చేశారు. సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తాయరు చేస్తున్నట్లు చెప్పారు.

# నీట్ 2023 ఫలితాల్లో ఆలిండియా టాపర్ శ్రీచైతన్య

## జాతీయ స్థాయితో పాటు ఏపీ,తెలంగాణలో మొదటి స్థానం





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14:** దేశ వ్యాప్తంగా 20లక్షలకు పైగా విద్యార్థుల పోటీపడి నీట్-2023 ఫలితాల్లో శ్రీచైతన్య ఆలిండియా టాపర్‌గా నిలిచింది. 720కి 720 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంకు శ్రీచైతన్య విద్యార్థి బోరా వరుణ్ చక్రవర్తి కైవసం చేసుకోగా 715 మార్కులతో ఆలిండియా 9వ ర్యాంకును ఎస్.వరుణ్, 715 మార్కులతో ఆలిండియా 14వ ర్యాంకును శంశాక్‌కుమార్, 715 మార్కులతో ఆలిండియా 15వ ర్యాంక్‌ను కంచని రఘురామరెడ్డి హస్తగతం చేసుకుని శ్రీచైతన్య సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 15లోపు 4, టాప్ 50లోపు 10, టాప్ 100 లోపు 16 ర్యాంకులు, అలాగే వివిధ కేటగిరీల్లోనూ ఆలిండియా 1,1,1,2,3,3,5,7,7,9,10 ర్యాంకులతో టాప్ 10లోపు 11, టాప్ 100 లోపు 79 ట్యాంకులు ఒక్క శ్రీచైతన్య సాధించింది. 700 మార్కులు ఆపైన 55 మంది శ్రీచైతన్య విద్యార్థులే ఉండటం నీట్‌లో శ్రీచైతన్య అధిపత్యానికి నిదర్శనం. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 1,,9,14,15 ర్యాంకులతోపాటు ఆల్ కేటగిరీల్లో ఆలిండియా 1,1,1,2,3,3, 5,7,9, 10 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 1వ ర్యాంకుతో పాటు ఎస్టీ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంకులు విజయవాడ శ్రీచైతన్య విద్యార్థులవే. ఎస్సీ కేటగిరిలో 3వ ర్యాంక్,ఎస్టీ కేటగిరిలో ఆలిండియా 7వ ర్యాంకులు హైదరాబాద్ నారాయణగూడ శ్రీచైతన్యవే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్,ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యూల్స్,ఇంటర్నల్ ఎగ్జామ్స్,ర్యాంకింగ్ సిస్టమ్స్‌తో ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఘన విజయం సాధించిన విద్యార్థు లను,వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు అభినందించారు.

# పట్టాలు తప్పిన గూడ్స్

## అనకాపల్లి రూట్‌లో

## ప్రయాణించే పలు రైళ్లు రద్దు

**జూనాపురం , జూన్ 12 ప్రభాతవార్త** ఇప్పుడు గూడ్స్ పట్టాలు తప్పింది. విశాఖ రావాల్సిన గూడ్స్ రైలు అనకాపల్లి తాడి వద్ద పట్టాలు తప్పడంతో ట్రాక్ బాగా దెబ్బతిన్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరి గూడ్స్ రైలు పునరుద్ధరణ పనులు చకచకా నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున 3.30గంటలకు తాడి వద్ద బొగ్గులోడ్‌తో ప్రయాణిస్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్ళాల్సిన పలు రైళ్లను వాల్తేరు డివిజన్ అధికారులు రద్దు చేశారు. మరికొన్ని రైళ్ల ఆలస్యంగా నడుస్తున్నట్టు అధికారులు తెలిపారు. జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు, విశాఖ-గుంటూరుల మధ్య నడిచే సింహాద్రి ఎక్స్‌ప్రెస్ , రత్నాచల్‌లు జూన్ 15వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే విశాఖ నుంచి రాజమండ్రి, కాకినాడల మధ్య నడిచే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. విశాఖ-సికింద్రాబాద్‌ల మధ్య నడిచే వందేభారత్ రైలు సుమారు 3 గంటలు ఆలస్యంగా నడుస్తోంది. రీషెడ్యుల్ చేసిన రైళ్ళు రైలు నెంబర్ 20834 సికింద్రాబాద్-విశాఖల మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14న మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరాల్సి ఉండగా ఈ రైలు రాత్రి 7 గంటలకు బయలుదేరింది. రైలె నెంబర్ 17243 గుంటూరు-రాయఘడల మధ్య నడిచే రైలు ఈ నెల 13న గుంటూరులో బయలుదేరి విజయనగరం వరకు నడిపారు. అలాగే రాయఘడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14వ తేదీన విజయనగరం నుంచి ప్రారంభమైంది. విశాఖ-కోర్బాల(18518) ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 09.05 గంటలకు విశాఖ నుంచి బయలుదేరాల్సి ఉండగా ఈ రైలు రాత్రి 11 గంటలకు బయలుదేరింది.



# చంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాలు భవిష్యత్తుకు సోపానాలు

## - గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడు గేట్లు పెట్టలేని సిఎం మూడు రాజధానులు ఎలా కడతాడు

**అద్దంకి, జూన్ 14, ప్రభాతవార్త** నందమూరి తారాక రామారావు జన్మదిన సందర్భంగా మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫెస్టోలోని ఆరు అంశాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు సోపాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలోని ఎస్‌బి కన్వేన్షన్ హాలులో మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొరిశపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ అధ్యక్షతవహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి గొట్టిపాటి రవికుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాలనలో గుండ్లకమ్మ ప్రాజెక్ట మూడు గేట్లు దెబ్బతింటే వాటికి మరమ్మత్తు చేయటమే చేతకాలేదని ఇటువంటి ముఖ్యమంత్రి రాష్ట్రంలో మూడు రాజధానులను ఏలా కడతారని ఏద్దేవ చేశారు. రాష్ట్రంలో ఇసుకు, లిక్కర్ మాఫియాల రాజ్యం నడుస్తుందని వీరా ప్రజలకు మేలు చేసేదని ఎమ్మెల్యే ప్రశ్నంచారు. యువ నాయకులు నారా లోకేష్ యువగళం యాత్ర ఇప్పటికే 1585 కిలోమీటర్ల పూర్తి అయిందని, ఎన్నో అవరోధాలను అధికమించి యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతూ విశేష ప్రజాదారణతో పొందుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో యువగళం యాత్ర ప్రవేశంచనున్నదని, కడప జిల్లాలో యువగళానికి అపూర్వ ఆదరణ లభించదని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్యుత్ చార్జీలు, ఇబ్బడిముబ్బడిగా పెంచి, ప్రజలపై మోయలేని భారాన్ని ఈ ప్రభుత్వం మోపిందన్నారు. ఆర్‌టిసి చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తుందన్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులను అనేక బాధలకు గురిచేసుందని, ఈ వైసిపి ప్రభుత్వానికి ఉద్యోగులు గుణపాఠం చేబుతారని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట గేట్లకు మరమ్మత్తులు చేయకుండా గుండ్లకమ్మనదిలో అక్రమంగా ఇసుక త్రవ్వకాలకు తెరలేపి గుండ్లకమ్మ ప్రాజెక్టునుండి రైతులకు సాగునీరు అందించలేని దౌర్భాగ్య స్థితిలో వుందన్నారు. ఈ స్థితిలో కొన్ని వేల ఎకరాలు బీడ్లుగా మారాయని ఎమ్మెల్యే అన్నారు. ఇక ప్రాజెక్ట గేట్లకు మరమ్మత్తులు చేయనందువలన మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారన్నారు. ఇక ప్రజాదారణ కోల్పోయని వైసిపి ప్రభుత్వం టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించేందుకు కుట్రలు పన్నుతుందని అయన అన్నారు. ముఖ్యంగా కొరిశపాడు మండలంలో యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం ముంపు గ్రామాల సమస్యలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా పూర్తిచేస్తామన్నారు. ఈ పరిస్థితిలలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు రానున్నఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేపట్టబోతుందని వారి భవిష్యత్తు గ్యారంటీ కోసం ఆర పథకాలను నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని ఆ పథకాలే ప్రజలకు సోపానాలు కానున్నాయని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వివరించారు. వీటిలో మహిళాశక్తి - ఈ పథకం ద్వారా తెలుగింటి ఆడపచులను అన్నిరంగాలలో ముందుండేలా ప్రొత్సహించేందుకు భద్రత, భరోసా, ఆర్థిక, సమాజిక, ఉన్నతికి తెలుగుదేశం పార్టీ ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. అమ్మకు వందనం - తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ప్రతిఇంటిలో ఎంతమంది చదవుకుంటున్న అందరికీ 15వేల చొప్పున తల్లుల ఖాతాలో జమచేస్తారని, 18 సంవత్సరాలనుండి 59 సంవత్సరాలు వయస్సు వున్న వారికి ఇంట్లో ఎంత మంది వున్నా 1500 రూపాయల చొప్పున వారి ఖాతాలలో వేస్తారని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్‌లు - దీపం పథకం కింద ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్‌లను ఉచితంగా ఇవ్వనున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాం - మహిళలకు పూర్తిగా టిక్కెట్ లేకుండా ఉచిత బస్సుసౌకర్యాం కల్పిస్తామని అన్నారు. అన్నదాత పథకం - రైతులకు ఏడాదికి 20వేలు ఖాతాలో జమచేస్తామన్నారు. బిసిల రక్షణ కోసం - ప్రత్యేక చట్టం తెచ్చి ఫార్మలా -4, ప్రకారం పేద వాడిని ధనికుడిగా మార్చడమే చంద్రబాబు నాయుడు అంతిమలక్ష్యమన్నారు. యువతకి ఉపాధి - 3వేల నిరుద్యోగభృతి - యువగళం నిధికింద ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం వచ్చేవరకు నెల 3వేలు నిరుగ్యోగ భృతి ఇస్తామని, 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళతామని చెప్పారు. ఇంటింటికి మంచినీటి పథకం - ప్రతి మనిషికి రోగాల బారిన పడకుండా రాష్ట్ర మొత్తం ఇంటింటికి ఉచిత సురక్షత మంచినీటి కుళాయిల కన్‌క్షన్‌లు ఇస్తామన్నారు. అనంతరం మేనిఫెస్టో ప్రతులను అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ స్దానిక నేతలతో కలిసి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మన్నె రామారావు, నాగినేని రామకృష్ణ, కర్నాటి పూర్ణచంద్రరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, బొల్లేపల్లి సుబ్బారావు, మన్నె దుర్గారావు, చెన్నుపాటి హరిబాబు, కారుసాల గురుబాబు, కారుసాల బాబు, రవ్వారపు బ్రహ్మయ్య, చావా రాజేష్, గండి ఏహేజ్కెల్ తోపాటు మండలంలోని అన్ని గ్రామాల టిడిపి కార్యకర్తలు, అభిమానులు, పార్టీలోని అనుబంధసంఘాల నేతలు పార్టీలో వివిధ హోదాలలో వున్న నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎల్లప్పుడు రుణపడి ఉంటుంది

**పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్**

**యర్రగొండపాలెం, జూన్ 14, ప్రభాతవార్త** రాష్ట్రప్రజలకు సంక్షేమ ప్రభుత్వం అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని,ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం మండంలోని వీరభద్రపురం పంచాయతీలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు మంత్రి సురేష్‌కు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్ళి 4సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్దిగురించి ఆయన వివరించారు.

pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ-110001
ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
బ్రాంచి చిరునామా: # 39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జుయెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010, ఫోన్ నెం.: 0866-2499501

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002లోని నిబంధనలు 8(1) అనుసరిస్తూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన మొత్తాలను సదరు నోటీసు/లు అందిన తేదీ/నోటీసు(లు) తేదీ నుండి 60రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఆయా రుణగ్రహీత/లను కోరుతూ ప్రతి ఖాతాకెదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లింపుటలో రుణగ్రహీత/లు విఫలమైనందున, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను ప్రతిఖాతాకెదురుగా పేర్కొన్న తేదీలనాడు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తి/ఆస్తులతో వ్యవహరించరాదని, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారమైనా రుణ ఒప్పందం ప్రకారం మొత్తానికి, దానిపై వడ్డీకి PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఆస్తులు విడిపించుకోవడానికి, లభించు సమయం విషయంలో చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8లో గల అంశాలు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| క్రమ సంఖ్య | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ గ్యారంటర్ పేరు | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి మొత్తం | స్వాధీనతా తేదీ | తనఖాపెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|---|---|---|---|
| 1. | NHL/VJWD/ 0516/284868 BO: విజయవాడ | Mr. చింతా రాధా కృష్ణ శ్రీమతి చింతా కల్యాణి, చింతా కిరణ్ కుమార్, నాగ ప్రసాద్ చింతా మరియు శ్రీ చింతా చంద్రశేఖర్ రావు | 20-04-2023 | 47,12,448.16 (రూపాయలు నలభై ఏడు లక్షల పన్నెండు వేల నాలుగు వందల మరియు నలభై ఎనిమిది మరియు పదహారు పైసలు మాత్రమే) | 09.06.2023 | గుంటూరు జిల్లా SRO పెద్ద కాకాని యొక్క పరిధిలోని మరియు గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు తాలుకా, పెదకాకానిలో వున్న అగతవరప్పాడు గ్రామము యొక్క సర్వే నం. 179లో 972.16చ. గజాలు లేదా 812.84 చ.మీటర్ల యొక్క విస్తీర్ణంలో నెలకొల్పిన AA.C.C. షీట్ షెడ్. సరిహద్దులు లే: పెద్దాలు : తూర్పు 50.0" వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నం. 63 మరియు 62. పడమర : ప్లాట్ నం. 60, ఉత్తరం : 60.0" వెడల్పు రోడ్. |

ప్రదేశం : విజయవాడ, తేది: 14.06.2023

అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత



**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** పేదలకు చెందాలి ్సన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చూస్తూ ఊరుకోబోమని తహశీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. చేబ్రోలు మండలం నారాకోడూరు సెంటర్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న నేపథ్యంలో 250క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని గుర్తించారు. విజిలెన్సు అధికారులకు రాబడిన సమాచారం మేరకు అధికారులు నారాకోడూరు సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో తెనాలి వైపు నుంచి గుంటూరు వైపుకు లోడ్‌తో వస్తున్న లారీ జిజడ్10టివి 8711ను తనిఖీ చేశారు. లారీలో ఉన్న సరుకును పరిశీలించగా అవి లలితా ట్రేడర్స్, నడింపల్లి గ్రామానికి చెందిన కారుమూరు సత్యనారాయణకు చెందినవిగా గుర్తించామన్నారు. ప్లాస్టిక్ బస్తాలలో పిడిఎస్ బియ్యాన్ని చెరుకుపల్లి నుంచి గుజరాత్‌కు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. కారుమూరు సత్యనారాయణ చెరుకుపల్లి, చట్టుప్రక్కల గ్రామాల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి నకిలీ బిల్లులతో అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసిందన్నారు. లారీలోని 500ప్లాస్టిక్ బస్తాలలో వున్న 250క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, కారుమూరు సత్యనారాయణపై 1955 నిత్యావసరాల చట్టం ప్రకారం 6(ఎ), క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు స్థానిక సిఎస్‌డిటిని విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. తనిఖీలలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, సిఎస్‌డిటి కంటే భువనేశ్వరి, చేబ్రోలు ఎస్సై వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి



**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** అన్ని వసతులున్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని వ్యవసాయ సలహా మండలి మండలాధ్యక్షుడు లంకపోతు పిచ్చిరెడ్డి కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున ్న ఉపాధ్యాయులు బుధవారం మామిళ్ళపల్లి గ్రామంలో క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను ఇంటింటికి తిరిగి వివరించారు. గ్రామంలోని సర్పంచి జాలాదియానాదిరావును, ఇతర ఎంపీటీసి సభ్యుల సహకారాన్ని తీసుకున్నట్లు ఉపాధ్యాయులు చెప్పారు.

# విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్న వైకాపా

**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** ప్రశాంతంగా ఉండే పొన్నూరు నియోజకవర్గంలో ఎప్పుడూ లేని విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విష సంస్కృతిని ప్రోత్సహిస్తుందని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో వైకాపా వారు ఏర్పాటు చేసుకున్న



ఫ్లెక్సీని ఆ పార్టీకి చెందినవారే చించేసి, కావాలనే టిడిపిపై గొడవ దిగారన్నారు. పట్టపగలు గ్రామంలోని సెంటర్‌లో వున్న టిడిపి జెండా దిమ్మెను వలుగులతో పగులగొట్టి కులం పేరుతో దుర్భాషలాడి నానా బీభత్సం సృష్టించారన్నారు. ఎన్నడూ లేని విధంగా వైకాపా నాయకులు విష సంస్కృతికి బీజం వేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు తెరలేపారన్నారు. టిడిపి హయాంలో ఇలాంటివి ఎప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం అధికార అహంకారంతో ఇటువంటి చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. అరాచకాన్ని ప్రశ్నించడానికి వెళ్ళిన టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావుపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి పోలీసుల సమక్షంలోనే ద్విచక్రవాహనంతో హత్యాయత్నానికి పాల్పడడం వైకాపా గూండాగిరికి నిదర్శనమన్నారు. పోలీసులు ఇటువంటి సంఘటనలపై నిష్పక్షపాతంగా, కఠినంగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో అనేక సంఘటనలకు పురిగొల్పినవారవతారని సూచించారు. సమావేశంలో గ్రామ అధ్యక్షుడు యలవర్తి శేషగిరిరావు, మాజీ ఎంపిటిసి సోమేపల్లి శ్రీనివాసరావు, బండ్లమూడి బాబూరావు, మైలా వెంకటరామరాజు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, మొవ్వా వెంకటకృష్ణయ్య, తోటకూర నరేష్, అనంత లక్ష్మీనారాయణ, కొసరాజు బసంత్‌బాబు, ఆకుల సాంబశివరావు, షేక్ సిలార్‌బాష, తమనం రవి, చలమశెట్టి సీతారామయ్య, ఆరె వరప్రసాదరావు, మోపర్తి స్టాలిన్, నిమ్మకూరి ధర్మారావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త ఆవిష్కరణలకు బోలెడు అవకాశాలు

**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో సరికొత్త ఆవిష్కరణలు రూపొందించడానికి బోలెడు అవకాశాలున్నాయని యూఎస్‌ఏలోని రావూస్ కన్సల్టంట్స్ ప్రెసిడెంట్, సీఈవో, ఐఈఈఈ లైఫ్ ఫెల్లో డాక్టర్ సుధాకరరావు అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలోని ఈసీఈ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ అండ్



యాంటినా టెక్నాలజీస్ ఫర్ స్పేస్, ఏయిర్ అండ్ గ్రౌండ్ అప్లికేషన ్స అనే అంశంపై బుధవారం అంతర్జాతీయ స్థాయి వర్క్‌షాపును నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సుధాకరరావు మాట్లాడుతూ ఆవిష్కరణ అనేది ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు రోజువారి దినచర్యగా ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థికి లెర్నింగ్, అప్లై, డెవలప్, ఇన్నోవేట్, లీడ్ చేసేటటువంటి ఐదు గుణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సిస్టమ్స్, హార్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్, మెకానికల్, టెస్ట్ ్స అండ్ కస్టమర్ అండర్‌స్టాడింగ్ వంటి క్రిటికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. అవుట్‌సైడ్ ఆఫ్ ద బాక్స్ ఆలోచించి కాన్సెప్ట్‌లను డెవలప్ చేయాలన్నారు. ప్రాథమిక అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని వాటిని సమస్యలకు అన్వయించి ఫలితాలను రాబట్టాలన్నారు. మీ అభిరుచులను అనుసరించి మీకు ఏది ఇష్టమో వాటిని మాత్రమే చేయండని విద్యార్థులకు సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన పులివెందుల జెఎన్‌టియుఏలోని ఈసీఈ హెడ్ ప్రొఫెసర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఎప్పుడూ ఒకే విధంగా మూసధోరణిలో పనులు చేసుకుంటూ వెళితే కొన్నాళ్ళకే విద్యార్థులకు బోరు కొట్టేస్తుందన్నారు. పరిధిని దాటి సులువైన పద్ధతుల కోసం ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డాక్టర్ నాసెర్ చహత్, ప్రొఫెసర్, డాక్టర్ ఎల్‌సెప్గి, డాక్టర్ గౌరాంగి గుప్త, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్జెక్టు ఆబెక్టు సమాంతర బోధనవల్లే మెరిట్ పలితాలు

ఎన్ఆర్ఐ డీన్ ఉమామహేశ్వరరావు



**తెనాలి, జూన్ 14, ప్రభాత వార్త :** నీట్ మెడికల్ ఫలితాల్లో, ఇంజనీరింగ్ పలితాల్లో ఎన్ఆర్ఐ విద్యార్థులు ఇంటర్ ఫలితాలతో పాటుగా ఆబ్జెక్టులో కూడా తెనాలికే గర్వకారణమైన ఫలితాలు సాధించడం ఎన్ఆర్ఐ విద్యా విధానానికే సాధ్యమని రుజువు చేశారని ఎన్ఆర్ఐ కళాశాల డీన్ ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎన్ఆర్ఐ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నీట్ ఫార్మశీ ఫలితాల్లో తమ విద్యార్థులు శ్రీధర్‌రెడ్డి, భవ్యశ్రీ, గ్రేసీ, హర్షద్, ప్రవళికలు వెయ్యి లోపు ర్యాంకులు సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో జాస్థి కమల 911వ ర్యాంకు సాధించగా కళాశాలలో పరీక్షలు వ్రాసిన వారిలో 2వేల లోపు ర్యాంకులు సాధించిన వారు ఏడుగురు, 5వేల లోపు ర్యాంకు సాధించిన వారు 25మంది, మెడికల్ విభాగంలో సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో వెయ్యి లోపు ఒకరు, 2వేల లోపు నలుగురు, 5వేల లోపు 15మంది, 10వేల లోపు 27మంది ర్యాంకులు సాధించి కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచడం ఆనందదాయకంగా ఉందని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల యాజమాన్యం విజేతలైన విద్యార్థులను దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఎఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ రక్తదాన దినోత్సవం

**తెనాలి, జూన్ 14, ప్రభాత వార్త :** ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని విద్యా సంస్థల ఛైర్మన్, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలువురు విద్యార్థులు రక్తదానాన్ని చేసి తమ సేవా దృక్పదాన్ని చాటుకున్నారు. రక్తదానం ప్రయోజనాన్ని విద్యార్థులకు వివరించారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ పక్కాగా నిర్వహించాలి

- ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఫణికుమార్

**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ పక్కగా నిర్వహించాలని ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం బిఎల్వోల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. జాబితా స్వచ్ఛీకరణలో భాగంగా ఒకే డోర్ నెంబరుపై 10మంది కంటే ఎక్కువ ఓటర్లుగా నమోదు అయి ఉంటే వాటికి సంబంధించిన యదార్ధ పరిస్థితిని నమోదు



చేయాలన్నారు. యువకులను ఓటర్లుగా నమోదు చేయించే విధంగా బిఎల్వోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. డోర్ నెంబర్లు లేకుండా ఉన్న ఓటర్లు, డోర్ నెంబరు వద్ద సున్నా ఉన్న ఓటర్లు, డోర్ నెంబర్ వద్ద గ్రామం పేరు ఉన్న ఓటర్లను గుర్తించి, ఆయా ఓటర్లతో సంబంధిత సవరణకు ఫారాలను దరఖాస్తు చేసే విధంగా చూడాలన్నారు. 100సంవత్సరాలు పైబడిన ఓటర్లను గుర్తించాలన్నారు. జూలై నెలలో ప్రారంభమయ్యే ఓటర్ల సమరీ రివిజన్‌కు సమాయత్తం కావాలన్నారు. సమరీ రివిజన్‌లో ఇంటింటికి తప్పనిసరిగా తిరిగి ఓటర్ల జాబితా పక్కాగా ఉండే విధంగా చూడాలన్నారు. అదే విధంగా పోలింగ్ బూత్‌లను సందర్శించి యదార్ధస్థితిని నమోదు చేయాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుండెబోయిన రామకృష్ణ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, కంప్యూటర్ ఆపరేటర్స్ సయ్యద్ లాల్, సిరాజ్ పాల్గొన్నారు.

# నీట్ యూజీ పరీక్షలో పొన్నూరు విద్యార్థికి టాప్ మార్కులు



**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** నీట్ యూజి(ఎంబిబిఎస్)2023 ప్రవేశ పరీక్షలో పొన్నూరు పట్టణానికి చెందిన ఎండి సెల్ పాయింట్ అధినేత మొహమ్మద్ ఇబ్రహీం తనయుడు మొహమ్మద్ సుహైల్ తన్వీర్‌కు టాప్ మార్కులు వచ్చాయి. దేశ వ్యాప్తంగా ఈ పరీక్షను 20లక్షల మందికి పైగా వ్రాశారు. వీరిలో 11,45,976మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరిలో మొహమ్మద్ సుహైల్ తన్వీర్‌కి ఆల్ ఇండియా స్థాయిలో 3030ర్యాంకు వచ్చింది. 720మార్కులకు గాను 655మార్కులు సాధించి పట్టణ కీర్తి ప్రతిష్టలు పెంచాడు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులు, విద్యాధికులు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మాద్(మాము), మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, షేక్ జాఫర్, వలిబాష, ముస్లీం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు అభినందనలు తెలిపారు.

# రక్తదానం చేయండి - మానవత్వాన్ని చాటండి



**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** రక్తదానం చేయండి – మానవత్వాన్ని చాటండని ఖాజీపాలెం సర్పంచి ప్రసన్నరాజు అన్నారు. స్థానిక కెవిఆర్ అండ్ ఎంకేఆర్ కళాశాలలో బుధవారం పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ వెల్ఫేర్ సొసైటీ బ్లడ్ బ్యాంకు వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి ప్రసన్నరాజు మాట్లాడుతూ రక్తదానం ఇవ్వడం వల్ల అనేక ఉపయోగాలున్నాయన్నారు. ప్రజలందరూ అపోహలను పక్కనపెట్టి రక్తదానాన్ని చేయాలని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో, ప్రమాదంలో వున్నవారిని ఆదుకొన్నట్లవుతుందన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి ఉమాశంకర్, గుడివాడ పవన్, చిల్లా అనీల్, సునీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూములు సంరక్షిస్తాం

- విశ్వహిందూ పరిషత్ సభ్యులు

**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** పట్టణంలోని అతిపురాతనమైన దేవాలయం శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత సాక్షి భావనారాయణస్వామి దేవాలయానికి సంబంధించిన భూములను ఆటోనగర్‌కు ఇచ్చేందుకు తాము వ్యతిరేకమని, భూములను పరిరక్షిస్తామంటూ విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పేర్కొన్నారు. భూముల సంరక్షణార్థం బుధవారం శ్రీ భావదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా దేవాలయం భూములే




కనపడుతున్నాయని, ఇప్పటికే చాలా భూములను ప్రభుత్వం అతి తక్కువ ధరకు తీసుకొని ఇళ్ళ స్థలాలకు తదితరాలకు వినియోగించిందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇకమీదట దేవాలయం భూములను అన్యాక్రాంతం కానివ్వమని, న్యాయపోరాటం చేస్తామని విశ్వహిందూ పరిషత్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు మొగిలిపువ్వు సాంబశివరావు, కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, వడ్రాణం ఉదయ్‌రామ్, తన్నీరు శివరామకృష్ణ, గురుబాలు, కనమర్లపూడి చక్రవర్తి, మునగా సందీప్, కోటేశ్వరరావు, గుడివాడ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# వారాహి యాత్రకు విఘ్నాలు కలిగించొద్దు

- జనసేన నాయకులు సిద్ది వినాయకునికి వేడుకోలు

**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు ఎలాంటి విఘ్నాలు కలిగించవద్దని మొక్కుతూ జిబిసి రోడ్డులోని సిద్ది వినాయకునికి నారికేళాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. జనసేనాని యాత్రలో ప్రజా సమస్యలను దగ్గరగా చూసి, అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను పరిష్కరించే విధంగా శక్తిని ప్రసాదించాలని వేడుకొన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని, అరాచకపాలనకు



చరమగీతం పాడాలని, సుపరిపాలన అందించేందుకు జనసేన పార్టీని అధికారంలోకి తెచ్చి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసే విధంగా సిద్ది వినాయకుని ఆశీస్సులుండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా, ఉపాధ్యక్షుడు యరసారి నాగభూషణం, కార్యదర్శి పున్నారావు, నాయకులు ఎంఎం నాయకుడు, వల్లంశెట్టి శ్రీధర్, శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి తాళ్లూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సునీల్‌కు ఘన నివాళి



**పొన్నూరు, జూన్ 14, ప్రభాతవార్త:** మండల పరిధి చింతలపూడి గ్రామానికి చెందిన చెరుకూరి సునీల్(నాని) బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి చింతలపూడి వెళ్ళి సునీల్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మాజీ కౌన్సిలర్ మూకిరి అనీల్‌కుమారి, గేరా కుమారి, దక్కుమళ్ళ రవి తదితరులున్నారు.

# భక్తులందరికి భాగస్వాములను చేయడమే అన్నాభిషేక లక్ష్యం

**తెనాలి, జూన్ 14, ప్రభాత వార్త :** నగరేశ్వరస్వామికి ప్రీతిగా జులై మాసంలో అన్నఅభిషేక పూజలను ఈనెల 16న నిర్వహిస్తున్న క్రమంలో ఈ కార్యక్రమం ద్వారా భక్తులందరిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో శివపంచాక్షరి దీక్ష చేపట్టడం జరిగిందని వుప్పల వరదరాజులు పేర్కొన్నారు. ప్రతి భక్తుడు గుప్పెడు బియ్యాన్ని స్వామివారి అన్న అభిషేక సేవకు శివపంచాక్షరితో సమర్పించాలన్నదే శివ దీక్ష లక్ష్యంగా ఏర్పాటైన కార్యక్రమంలో బుధవారం భక్తుల నుండి శివపంచాక్షరితో పోగు చేసిన బియ్యాన్ని సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ నూకల వెంకట



వేణుగోపాలరావు ఆధ్వర్యంలో భక్తులు శివపంచాక్షరితో ఇచ్చిన బియ్యాన్ని సేకరించే కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా వరదరాజులు మాట్లాడుతూ 16న జరిగే అన్నాభిషేక సేవకు 15సాయంత్రం వరకు భక్తుల నుండి శివపంచాక్షరి నామజపం చేసిన బియ్యాన్ని సేకరించడం జరుగుతుందని శివపంచాక్షరి చేసి బియ్యాన్ని స్వామికి సమర్పించదలచిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నాభిషేక పూజల అనంతరం భక్తులకు అభిషేక ప్రసాదంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి భక్తుడు అన్నాభిషేకలో పాల్గొని శివ అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.నరసింహారావు, మద్దాలి శేషాచలం, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, గొడవర్తి శ్రీసాయి హరేరామ్, నూకల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుక కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్



**తెనాలి, జూన్ 14, ప్రభాత వార్త :** వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ప్రయోజనాల కోసం అమలు చేస్తున్న జగనన్న విద్యా కానుక పాఠశాల ప్రారంభ సమయంలోనే అందజేయడం శుభపరిణామమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. స్థానిక మారీసుపేటలోని నల్లమోతు చెంచురామానాయుడు ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థినీ, విద్యార్థులకు ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలి



**భట్టిప్రోలు, జూన్ 14, ప్రభాత వార్త :** మండలంలోని ఐలవరం గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్లలో మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలను చేర్పించాలని గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం మండలంలోని భట్టిప్రోలు సెక్టారు ఐలవరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల వద్ద జనభాగీధారీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులను చేర్పించండి, సమయానికి పౌష్టికాహారం అందించబడుతుందని, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ పోలీస్ అంగన్‌వాడీ, కార్యకర్తలు, ఆయాలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు వ్యక్తి మృతి

**తెనాలి, జూన్ 14, ప్రభాత వార్త :** వేసవి ఎండ తీవ్ర రోహిణీ కార్తె పూర్తి అయ్యి మృగశిర ప్రవేశించినా గ్రీష్మతాపం ప్రజలను అల్లాడిస్తుంది. విపరీతంగా వీస్తున్న ఈదురు గాలులు ఊహాకు అందని విధంగా ఎండ తీవ్రతతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలోనే స్థానిక రామలింగేశ్వరపేట గాంధీజీ వీధికి చెందిన సూరే రాఘవేంద్ర గుప్త వడదెబ్బ తగలడంతో మంగళవారం సాయంత్రం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా బుధవారం ఉదయం మృత్యువాత పడ్డాడు. ఆయనకు ఇరువురు సంతానం. సూరే రాఘవేంద్ర గుప్త వడదెబ్బకు మృతి చెందడం పట్ల పలువురు ఆయన అభిమానులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# జగనన్న విద్యా కానుక విద్యార్థినిలుకు కలిసొచ్చిన అదృష్టం

మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్



**తెనాలి, జూన్ 14, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విద్యార్థినీ, విద్యార్థుల ప్రయోజనాలకు పెద్ద పీఠ వేశారని పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటుగా విద్యార్థుల విద్యా అవసరాలు తీర్చే జగనన్న విద్యా కానుక పథకం విద్యార్థులకు కలిసొచ్చిన అదృష్టమనే చెప్పాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు విద్యా కానుక కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అందరికి ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మామయ్యగా కీర్తించబడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులందరూ చక్కని ప్రతిభతో విద్యలో ఉన్నతంగా రాణించాలని తద్వారా రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెలగా శాంతకుమారి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవో నెం.52ను రద్దు చేయాలంటూ 18న గుంటూరులో రౌండ్ టేబుల్ సమావేశం

**తెనాలి, జూన్ 14, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం బోయా వాల్మికలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ తీసుకువచ్చిన జీవో నెం.52ను రద్దు చేయాలని కోరుతూ ఎస్టీ రిజిస్ట్రేషన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 18న గుంటూరు అరండల్ పేటలో ఎస్టీ, ఎస్సీ, ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు జంపాల దుర్గ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తేలప్రోలు ఎస్టీ కాలనీలో జీవో నెం.52ను రద్దు చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జంపాల దుర్గ, చేవూరి దుర్గాభవాని, సురేష్, తిరువీధుల కోటి లింగమ్మ, కె.నాగమణి, అంజమ్మ, మాంకాళమ్మ, వెంకటమ్మ, నాగమణి, కత్తి గోవిందమ్మ, తిరువీధుల దుర్గారావు, వనజాక్షి, రేణుక, వెంకాయమ్మ తదితరులు తమ నిరసనను వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు.

# స్వయం సహాయక సంఘాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

డీఆర్‌డిఏ ఎపిఎం ప్రియదర్శిని

**కొల్లిపర, జూన్ 14 ప్రభాతవార్త:** స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి చేయటమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని డీఆర్‌డిఏ ఎపిఎం ప్రియదర్శిని పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో అధికారులు మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ రూ.26 కోట్లు రూపాయలు రుణాలు మండలంలోని డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా స్త్రీనిధి ద్వారా రుణాలు మరో రూ.6 కోట్లు 30 లక్షలు వరకు ఇచ్చినట్లు



చెప్పారు. బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను..స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను సరైన సమయంలో చెల్లిస్తే ఎక్కువ రుణాలను పొందటానికి వీలుకలుగుతుందన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులు ప్రతి నెల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో మండల సమాఖ్య అద్యక్షురాలు సుజాత, సీసీలు నాంచారయ్య, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫేస్టోలో చెప్పింది చేశాం : ఎమ్మెల్యే కాసు

**గురజాల, జూన్ 14 ప్రభాతవార్త:** మేనిఫేస్టోలో చెప్పిన అంశాలన్నిటిని పూర్తి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురజాల నియోజకవర్గంలో పేదలు



దూర ప్రాంతాలకు వెళ్లే పని లేకుండా ప్రభుత్వాసుపత్రికి కళాశాలను మంజూరు చేయించామన్నారు. అలాగే దాచేపల్లి, గురజాల పంచాయతీలను పట్టణాలను చేశామన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు, వృద్ధులకు పింఛన్లు, అమ్మ ఒడి, మహిళలకు ఆసరా తదితర ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఆయన వెంట వైసీపీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మురళీధరరెడ్డి, సీనియర్ నేత కొమ్మినేని వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గాంధీ, మున్సిపల్ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్ బడేజాని, మార్కెట్‌యార్డు చైర్మన్ ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఈఏపీ సెట్‌లో సత్తా చాటిన కృష్ణవేణి కళాశాల విద్యార్థి



**మాచర్ల, జూన్ 14 ప్రభాతవార్త:** ఏపీఈఏపీ సెట్‌లో మాచర్ల పట్టణానికి చెందిన కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థి షేక్ ఖాసీంబాషా తన సత్తా చాటాడు. ఇంజనీరింగ్‌లో 8655 ర్యాంకును సాధించి ప్రభంజనం సృష్టించాడు. అలాగే కళాశాలకు చెందిన ఎంతో మంది విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్‌లో ఎన్నో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. అత్యుత్తమ ఫలితాలతో కళాశాలకు పేరు, ప్రఖ్యాతలు తీసుకొచ్చిన విద్యార్థులను బుధవారం ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య ప్రత్యేకంగా అభినందించారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే శిక్షణ ఇప్పించడంతోపాటు నిరంతర పర్యవేక్షణే తమ విజయరహస్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు కార్డులను నమోదు చేసుకోవాలి



**మాచర్ల, జూన్ 14 ప్రభాతవార్త:** అర్హులైన కౌలు రైతులు కార్డుల కోసం నమోదు చేసుకోవాలని, ఇందుకోసం రెవెన్యూ అధికారి, రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని ఏడీఏ జగదీశ్వరరెడ్డి సూచించారు. బుధవారం మాచర్ల పట్టణంలో ఆయన మాట్లాడుతూ మాచర్ల సబ్‌డివిజన్ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరమైన రైతులు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చంద్రబాబునాయుడుకు పాలాభిషేకం

**గురజాల, జూన్ 14 ప్రభాతవార్త:** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ సమావేశంలో మాదిగలకు జీవో నంబరు 25 తీసుకొచ్చి జనాభా ప్రాతిపదికన అన్ని విభాగాల్లో ప్రత్యేకస్థానం కల్పిస్తూ అధికారంలోకి రాగానే జీవో అమలు



చేస్తామని హామీ ఇవ్వడంపై గురజాల మండల టీడీపీ నేతలు, ఎస్సీ సెల్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నేతలు, ఎస్సీ సెల్ నేతలు పాల్గొన్నారు.

# అపోహలు వీడి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

**జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అంకారావు**



**గురజాల, జూన్ 14 ప్రభాతవార్త:** ప్రజలు రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కటికం అంకారావు కోరారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో అంకారావు, ఆయన సతీమణి పావని రక్తదానం చేశారు. అంకారావు మాట్లాడుతూ రక్తదానం చేస్తే ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు. గురజాలలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని ఐదేళ్లుగా కోరుతున్నామని, ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# 21న అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూ

**విజయపురిసౌత్, జూన్ 14 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ దక్షిణ విజయపురిలో గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21న అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ విభాగం -1, ఫిజిక్స్ విభాగం -1 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సంబంధిత సబ్జెక్ట్‌లో 55 శాతం మార్కులు తగ్గకుండా ఉండాలని, ఆంగ్లమాధ్యమంలో పాఠాలు చెప్పగలవారు మాత్రమే అర్హులన్నారు. ఎంఫిల్, పిహెచ్‌డి, యుజిసి నెట్ లేదా ఏపిసెట్ అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థులు తమ ఒర్జినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 21న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఏపిఆర్‌డిసిడాట్ నాగార్జునసాగర్‌ఎట్‌దడేటాఫ్‌నాగార్జునసాగర్‌కు తమ రెజూమ్‌ను పంపాలన్నారు. మరిన్ని వివరాలకు : 7036318863ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి సూచించారు.


# వైకాపా పాలన అప్పుల కుప్ప

**సత్తెనపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ళ పాలన అప్పుల కుప్పగా మారిందని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం సత్తెనపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం 2019 నుండి 2023 వరకు చేసిన అప్పు రూ.7.50 లక్షల కోట్లు అని అన్నారు. వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వ్యవసాయ, సాగునీటి రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. దీంతో రైతులు, కౌలు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. పన్నులు, ఛార్జీలు, ధరలు పెంచడం ద్వారా జగన్ ప్రభుత్వం సామాన్యులపై ఎనలేని భారాన్ని మోపుతుందన్నారు. రాష్ట్రం అవినీతి అరాచక డ్రగ్ కేంద్రంగా తయారైందన్నారు. నాడు రావాలి జగన్...కావాలి జగన్ అన్న ప్రజలే నేడు పోవాలి జగన్...వద్దు జగన్ అంటున్నారని ఎద్దేవ చేశారు. సమావేశంలో నాయకులు చుక్కా చంద్రపాల్, సుధాకర్, రాధాకృష్ణ, వేద్రాది, జ్యాన్‌రాజ్‌పాల్, చిన్నగురువులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి తహాశీల్దార్‌గా సురేష్



**సత్తెనపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మండల తహాశీల్దార్‌గా ఎస్.సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటివరకు నకరికల్లు మండల తహాశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహాశీల్దార్ సురేష్‌కు డిప్యూటీ తహాశీల్దార్ రాజేంద్రప్రసాద్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# చంద్రబాబును విమర్శించే అర్హత కనకారావుకు లేదు

**క్రోసూరు, జూన్ 14 ప్రభాతవార్త :** మాదిగ కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత లేదని టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కృష్ణారావు, విజయపాల్, బుల్లెయ్య, సి.హెచ్.రాంబాబు, ఎస్.ఏలియా, చిలకా శ్రీను, అట్లూరి రామారావులు అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేయలేదని తెలిపారు. విదేశీ విద్యాకానుకను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఆటోలు, ట్రాక్టర్లు పంపిణీ చేయలేదన్నారు. నాటికలకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. ఎస్సీ కార్పోరేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వం మాదిగ కార్పోరేషన్, మాల కార్పోరేషన్, రెల్లి కార్పోరేషన్ అంటూ మూడు ముక్కలు చేసిందని విమర్శించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీ

**నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త :** లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తహాశీల్దార్ ఆర్.వి.రమణానాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ 33 సంవత్సరాల క్రితం లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలను ప్రకటించారని తెలిపారు. 1991లో అప్పటి ప్రభుత్వం ఇళ్ళ పట్టాలను గాంధీనగర్‌లో



కేటాయించారని తెలిపారు. మొత్తం 110 మందికి అప్పట్లో ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. పొజీషన్ సర్టిఫికెట్లను ఇచ్చి స్థలం చూపకపోవడంతో గాంధీనగర్‌లో పలు వివాదాలు నెలకొన్నాయని తెలిపారు. వైకాపా అధికారంలోకి రాగానే ఈ సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపిందని తెలిపారు. 20 మంది వరకు ఇళ్ల పట్టాలను జగనన్న కాలనీలో ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అర్హత కలిగిన మిగిలినవారికి సైతం తప్పకుండా న్యాయం చేస్తామని, ఇళ్ళ పట్టాలు అందిస్తామన్నారు. లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దిరెడ్డి, ఆర్టీసీ రవి, తహాశీల్దార్ రమణానాయక్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఎస్పీ, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం

**నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ సతీమణి ఉమాదేవి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, పల్నాడు జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శోభారాణి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పి.వి.ఎం.శరత్‌బాబు, బత్తుల మురళి, డాక్టర్ సృజన,



రామాంజనేయులు, గెల్లి వీరారెడ్డి, సి.ఐ. భక్తవత్సలరెడ్డి, అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీ చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేస్తే నీరసం వస్తుందని అపోహపడటం సరికాదన్నారు. అత్యవసర పరిస్థితులలో రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 226 మంది రక్తదానం చేశారని తెలిపారు. సి.ఐ. భక్తవత్సలరెడ్డి 54 సార్లు రక్తదానం చేశారని, కానిస్టేబుల్ శ్రీనివాసరావు 21 సార్లు రక్తదానం చేశారని, లేడీ కానిస్టేబుల్ కీర్తి ఆరు సార్లు, గాయత్రీ ఎలక్ట్రానిక్స్ యజమాని శ్రీనివాసరెడ్డి 29 సార్లు రక్తదానం చేశారు. వారిని ఘనంగా సత్కరించారు.

# విద్యకు సిఎం వేల కోట్లతో ప్రాధాన్యత కల్పిస్తున్నారు


**: ఎమ్మెల్యే గోపిరెడ్డి**

**నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని ప్రాధాన్యతను సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్య కోసం ఖర్చు పెడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలలు తెరిచిన మొదటి రోజునే రూ.1000 కోట్లతో విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, షూస్, బ్యాగులు, పుస్తకాలు ప్రభుత్వం



అందిస్తుందని తెలిపారు. బుధవారం లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ పాఠశాలలో విద్యాకానుక కిట్లను చిన్నారులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పేద కుటుంబమైనా ఆర్థిక సమస్యల నుండి బయటకు వచ్చేందుకు, ఉన్నతంగా ఎదిగేందుకు చదువు మాత్రమే దారి చూపుతుందన్నారు. విద్య కోసం రూ.60 వేల కోట్లను ప్రతి ఏడాది బడ్జెట్‌లో కేటాయిస్తున్నారని తెలిపారు. జూలై నెలలో అమ్మఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాలలో నిధులు జమ చేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఈ సందర్భంగా విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్యోతికిరణ్, ప్రముఖులు పొన్నపాటి విజయ్, జెడ్పీటీసీ చిట్టిబాబు, షేక్.ఖాజావలి, ఇ.ఎం.స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టణంలో పర్యటించిన టిడిపి నాయకులు



**నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు కార్యక్రమాల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తల గృహాలలో జరిగిన కార్యక్రమాలకు వారు హాజరయ్యారు. వారికి ఆశీర్వచనాలు అందించారు. నాయకులు, కార్యకర్తలు వారికి జిందాబాద్‌లతో నినాదాలు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీని వారు ప్రారంభించారు. నిర్వాహకులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు కన్నా లక్ష్మీనారాయణను ఘనంగా సత్కరించారు.

# జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎస్ఎస్ఎన్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు



**రొంపిచర్ల, జూన్ 14 ప్రభాతవార్త :** జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఇంటర్ ఇంటెన్సివ్ క్యాంపస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ ర్యాంకులను సాధించారు. జి.మోహిత 460 మార్కులతో రాష్ట్ర 7వ ర్యాంక్‌ను సాధించారు. అశ్విని 458, బి.సువర్ణదీపిక 450, బైపిసిలో అక్షయ పురుషోత్తం 424 మార్కులు, బి.నిఖిలేశ్వర్ 415 మార్కులు, సిఈసిలో వాణి 394 మార్కులు సాధించారని వారు తెలిపారు. విద్యార్థులను కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ మల్లయ్య, సుధీర్, అధ్యాపకులు అభినందించారు.

# ఈశ్వర్ విద్యార్థుల రక్తదానం

**నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త :** ఈశ్వర్ విద్యార్థులు బుధవారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదానం చేశారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో రక్తదానం చేసిన విద్యార్థులను ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు అభినందించారు. 50 యూనిట్లకు పైగా తమ కళాశాల విద్యార్థులు రక్తదానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఛైర్మన్ మీరావలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, గంగాధర్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# వైఎస్సార్ యంత్ర సేవా పథకం సద్వినియోగం చేసుకోవాలి



**వినుకొండ, జూన్14, ప్రభాతవార్త:** వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా అందజేసిన యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరచాలని మండల వ్యవసాయాధికారిణి షేక్ సుగుణాబేగం అన్నారు. మండలకేంద్రమైన నూజెండ్ల రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు అవగాహన శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆమె యంత్ర పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. 50 శాతం రాయితీపై రైతులకు పచ్చిరొట్టె విత్తనాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని రైతులకు అన్ని విషయాలపై పూర్తి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ఎలీషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్వీ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంకట్రావు జన్మదిన వేడుకలు



**వినుకొండ, జూన్14, ప్రభాతవార్త:** ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెదేపా నాయకులు పోకా వెంకట్రావు జన్మదిన వేడుకలు సినీ నిర్మాత రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి లగడపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ టౌన్ తెలుగు యువత అధ్యక్షులు నల్లబోతుల శ్రీను, మాజీ ఎంపిటిసి బోడేపూడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ ఎస్. కె. జానీ, సోషల్ మీడియా ఫరుక్, టిఎన్ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షులు ఖాజా, పార్లమెంట్ అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్, వెంకట సాయి, మాలిక్, నూజెండ్ల నాయకులు అప్పిశెట్టి శ్రీను, రాకేష్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని జగన్ భ్రష్టు పట్టించారు

**వినుకొండ, జూన్14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి భ్రష్టు పట్టించారని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. బుధవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా



అధికారంలోకి వచ్చాక ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందా అని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో పేద విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించేందుకు విదేశి విద్య వంటి పథకాలు అమలు చేశారన్నారు. నేడు జగన్ పాలనలో ఒక్క పేద విద్యార్థి అయినా విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించే పరిస్థితి లేదన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ అందక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జగన్ ప్రవేశపెట్టిన ఏ ఒక్క పథకం కూడా విద్యార్థులకు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారని దుయ్యబట్టారు. అమ్మఒడి పథకాన్ని ప్రతి ఇంటిలోని పిల్లలందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దోపిడి అధికమైందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి భారీగా ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. పదవులు అమ్ముకోవడం, బియ్యం, మద్యం వంటి అక్రమ దందాలు బినామీలతో చేయించి కోట్లు స్వాహా చేస్తున్నారని ధ్వజమెత్తారు. దమ్ముంటే నిజాయితీగా మాట్లాడాలని అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో తెదేపా నాయకులు, తెలుగు యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



**నూజెండ్ల, జూన్14, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిలు, క్రీడా వస్తువులు దాతలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈపెనగండ్ల అంజమ్మ, గ్రామ పెద్దలు వంగూరి ప్రసాద్, విద్యాకమిటీ ఛైర్మన్ సైదావలి, నరసయ్యల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం అచ్యుత్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రవీణ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లి నగరపంచాయితీ ఇంచార్జ్‌కమీషనర్‌గా వేల్పూరి



**దాచేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:** దాచేపల్లి నగరపంచాయితీ ఇంచార్జ్ కమీషనర్‌గా వేల్పూరి సత్యన్నారాయణ బుధవారం భాద్యతలు స్వీకరించారు. దాచేపల్లి నగరపంచాయితీ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అనిశెట్టి శ్రీవిద్య కాకినాడకు బదిలిపై వెళ్ళిపోయారు. పిడుగురాళ్ళ కమీషనర్‌గా భాద్యతలు నిర్వహిస్తున్న వేల్పూరి సత్యన్నారాణ దాచేపల్లి నగరపంచాయితీ ఇంచార్జ్ కమీషనర్‌గా బదిలిపై వచ్చారు. ఈ సంరదృంగా ఇంచార్జ్ కమీషనర్ వేల్పూరి సత్యన్నారాయణ విలేకరులతో మాట్లాడుతూ దాచేపల్లి నగరపంచాయితీ పరిదిలోని సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరిస్తామని, ఇంటిపన్నులు, నగరపంచాయితీ అనుమతులు తదితర విషయలకు నేరుగా తమ వద్దకు రావాలని మధ్యవర్తులను ఆశ్రయించవద్దని అన్నారు. నగరపంచాయితీ ఆదాయాంపై దృష్టి సారిస్తామని అన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**దాచేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:** దాచేపల్లి నగరపంచాయితీ కార్యాలయంలో బుధవారం జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామసచివాలయం టూ పరిధిలోని అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఇంచార్జ్ కమీషనర వేల్పూరి సత్యన్నారాయణ, ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్యలు హాజరై ఐదు సంవత్సరాలు నిండిన 5సంవత్సరాలు నిండిన చిన్నారులకు



దృవపత్రాలు అందజేసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణా, శ్రద్ధ వంటి లక్షణాలను నూర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన భాద్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యాక్రమంలో వార్డు కౌన్సిలర్లు, అంగన్‌వాడీ టీచర్లు సిహెచ్.పద్మావతి, వి.నాగేంద్రం, కె.పుష్పలత, బి.నాగలక్ష్మీ, షేక్ కమాల్‌హుస్సేన్‌బి , హెల్త్ సూపర్‌వైజర్ శివబాబు, ఏఎన్‌యం సౌజన్య తదితులు పాల్గొన్నారు.

# రిపోర్టర్లపై దాడి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

**జర్నలిస్టు సంఘాల నేతలు**

**మాచర్ల, జూన్ 14 ప్రభాతవార్త:** రిపోర్టర్లను దూషించడం, దాడి చేయడం వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే నేతలు మాచర్ల రూరల్ సీఐ సమీవుల్లాను కోరారు. బుధవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో జర్నలిస్టు సంఘాల నేతలు మాట్లాడుతూ ఐ న్యూస్ రిపోర్టర్ మల్లికార్జునను దూషించి దాడికి యత్నించిన వారిని స్టేషన్‌కు పిలిపించి మందలించడం తోపాటు ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా చూడాలన్నారు. రిపోర్టర్ మల్లికార్జునకు రక్షణ కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఐ సమీవుల్లా మాట్లాడుతూ దీనిపై



చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే జర్నలిస్టు సంఘాల నేతలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే దృష్టికి కూడా రిపోర్టర్ మల్లికార్జునను దూషించిన వారి విషయాన్ని తీసుకెళ్లారు. ఎమ్మెల్యేనయ పీఆర్కే కూడా సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ స్టీరింగ్ కమిటి సభ్యుడు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఉపాధ్యక్షుడు కంచల జయరాజు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు యేచూరి రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భక్తవత్సలం, జిల్లా నేతలు మురళి, మస్తాన్‌వలి, నాగరాజు, గిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఈకెవైసి చేయించుకోవాలి

**సత్తెనపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :** రైతులందరూ తప్పనిసరిగా పిఎం కిసాన్ ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సత్తెనపల్లిలో బుధవారం గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, బహుళ ప్రయోజన విస్తరణాధికారులతో శ్రీధర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో ఇంకా రైతులు ఎవరైనా ఈకెవైసి చేయించుకోనట్లయితే తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకునే విధంగా సిబ్బంది చూడాలన్నారు. పంటసాగు హక్కుదారుల పత్రాలపై రైతులకు, కౌలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సాగు చేస్తున్న ప్రతి రైతు పంటసాగు హక్కు పత్రం కలిగి ఉండాలని, దీని కోసం రెవిన్యూశాఖల ద్వారా అందజేస్తున్న సిసిఆర్‌సి దరఖాస్తులపై అవగాహన కల్పించాలన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంచాలని, పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ రైతులకు పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో 25 మట్టి నమూనాలు సేకరించి వాటి నాణ్యత ఫలితాలను రైతులకు అందజేయాలని శ్రీధర్‌రెడ్డి సూచించారు.



# గణపవరంలో వైద్య పరీక్షలు

**రాజుపాలెం, జూన్ 14 ప్రభాతవార్త :** ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని గణపవరం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ వి.రవితేజా నాయక్ వైద్య పరీక్షలను బుధవారం నిర్వహించారు. మొత్తం 73 మందికి పరీక్షలు చేశారు. 22 మందికి హైపర్ టెన్షన్, 19 మందికి డయాబెటిస్ ఉన్నట్లు గుర్తించి వారికి అవసరమైన మందులను అందించారు. గర్భిణీలు, బాలింతలకు పరీక్షలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజా నాయక్ వెంట పి.శిరీష, మహిళ ఆరోగ్య కార్యకర్త ధనలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సాధిక్‌హుస్సేన్, డిఈఓ పూర్ణ, ఆశ కార్యకర్తలు సంతోషం, అనురాధ పాల్గొన్నారు.



# కంటి ఆపరేషన్ చేయించుకున్న సత్యనారాయణకు పరామర్శ

**అమరావతి, జూన్ 14 ప్రభాతవార్త :** స్కౌట్ మాస్టార్ బలుసుపాటి సత్యనారాయణను బుధవారం రాష్ట్ర స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ ప్రత్తిపాటి శ్రీనివాసరావు పరామర్శించారు. అమరావతి మండలం ధరణికోట గ్రామంలో నివాసం ఉంటున్న సత్యనారాయణను ఆయన కలుసుకున్నారు. కనుచూపు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, బలవర్థకమైన ఆహారాన్ని తీసుకోవాలని ప్రత్తిపాటి శ్రీనివాసరావు ఈ సందర్భంగా సత్యనారాయణకు సూచించారు.



# యాప్‌లపై అవగాహన కార్యక్రమం

**క్రోసూరు, జూన్ 14 ప్రభాతవార్త :** క్రోసూరు వ్యవసాయ అధికారి కార్యాలయంలో బుధవారం వ్యవసాయశాఖకు సంబంధించిన వివిధ రకాల యాప్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి వి.హనుమంతరావు మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర పరికరాల వివరాలను తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయాలన్నారు. మట్టి పరీక్ష నమూనా సేకరణ నమోదు ఉండాలన్నారు. పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీని త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్ణీత సమయంలో వివరాలు అందించాలని మండల వ్యవసాయ అధికారి హనుమంతరావు కోరారు.



# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే శంకరరావు

**అచ్చంపేట, జూన్ 14 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దపాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై 12 పూరిళ్ళు, రెండు గడ్డివాములు తగలపడ్డాయి. వీటిలో ఒక ఇంట్లో నిద్రపోతున్న జగ్గిపోతు వెంకట్రావు - అనితల కుమార్తె పల్లవి 13 నెలలు పాప కాలిపోయి మరణించింది. అలాగే ఈ ప్రమాదంలో దావులూరి మీరమ్మ, దావులూరి వెంకట్రావమ్మలు కాలిన గాయాలతో సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో, ఒకరు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కాలిన పాప తల్లిదండ్రులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు. కాలి పోయిన గృహానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్, ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వారికి తక్షణ సహాయం అందించాలని ఆదేశించగా వారికి నిత్యావసర వస్తువులు, కూరగాయలు, దుప్పట్లు అందజేశారు. వారికి ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి గృహం మంజూరు చేస్తామని తెలిపారు. జరిగిన ఘటనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి తగిన సహాయం చేస్తానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హామీ ఇచ్చారు.

# విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం మార్పు

**సత్తెనపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :** విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం గుంటూరురోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గల పాత భవనంలోకి మార్చినట్లు ఏఏవో వి.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం తాత్కాలికంగా రఘురాంనగర్‌లో అద్దె భవనంలో నిర్వహిస్తున్న విద్యుత్ బిల్లుల వసూలు కార్యాలయాన్ని మరమ్మత్తుల అనంతరం తిరిగి పాత భవనంలోకే మార్చినట్లు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ మార్పును విద్యుత్ వినియోగదారులు గమనించాలని శ్రీనివాస్ సూచించారు.

# మర్రిపాలెంలో నిర్వహించిన భూసర్వే తుదిజాబితా అమోదం

**యడ్లపాడు, జూన్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో జగనన్న భూహక్కు భూసర్వేలో భాగంగా బుధవారం గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన భూ రీసర్వేకి సంబంధించి 225 భూమి అనుభవ లబ్దిదారుల వివరాలను గ్రామ సభలో చదివివినిపించారు. ఇందులో 180 ప్రైవేటు అస్తులు, 45 ప్రభుత్వ అస్తులు ఉన్నాయన్నారు. ఎటువంటి అభ్యంతరములు లేనందున ఫైనల్ అర్‌వోఅర్(జికె6) ప్రకటించటమైందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపివో భాస్కర్‌రెడ్డి, ఉన్నవ గ్రామ సర్పంచ్ డి సరళ, ఇవోపిఅర్‌డి వరూధిని, రెవిన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి నమూనాల సేకరణపై అవగాహన

**యడ్లపాడు, జూన్ 14, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు అర్‌బికె నందు గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ ఉద్యాన సహాయకులకు మట్టి నమూనాల పరిశీలనా యాప్‌ద్వారా మట్టినమూనాలు సేకరించుటకు సంబంధించి శిక్షణా కార్యక్రమము నిర్వహించటం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి సిహెచ్ సరిత తెలిపారు. ప్రధానంగా మట్టి నమూనాలు సేకరించేముందు రైతులకు ఎస్‌హెచ్‌సి యాప్ మొబైల్ నెంబరు ద్వారా నమోదు చేసుకొని తరువాత రైతు పోలానికి వెళ్లి భూమి భౌతిక లక్షణాలు అనుసరించి ఒక ప్రాంతము నుండి 8నుండి10చోట్లు వి అకార ంలో గుంటతీసి మట్టిని తీసి క్వాట్టరింగ్ పద్ధతిద్వారా అరకేజి మట్టిని సేకరించి ఈ వివరాలు యాప్ ద్వారా ల్యాబ్‌లకు పంపించుట జరుగుతుందని, ఇక నుంచి రైతులకు ఇలా మట్టినమూనాలు సేకరించటు జరుగుతుందని, అర్‌బికెల సిబ్బంది తెలియపర్చటమైంది. పిఎమ్ కిసాన్ 13వ విడత నగదు పడినా ఇకెవైసీ చేయించుకొని రైతులు మండలంలో ఇంకా 529మంది ఉన్నారని వీరు త్వరగా అర్‌బికెల ద్వారా ఇకెవైసి చేయించుకోవాలసిందిగా తెలియజేయటం జరిగిందన్నారు.



# మదర్‌థెరిస్సా కాలనీలో వైఎస్‌ఆర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**చిలకలూరిపేట, జూన్14, ప్రభాతవార్త:** పట్టణంలో 38వ వార్డు లోగల మదర్‌థెరిస్సా కాలనీలో రూ 95లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్‌ఆర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని బుధవారం ప్రారంభించారు. అనంతరం అసుపత్రిని, అసుపత్రిలో వైద్య సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ముని ్సపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చుక్కల గోవిందరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ డిఈ తోట వెంకట రమణ, వైసిపి నాయకులు విడదల గోపి, బేరింగ్ మౌలాలి, ప్రభుత్వ వైద్యులు, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్‌లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు పతనం తప్పదు

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, జూన్14, ప్రభాతవార్త:** రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు పతనం తప్పదు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం నరసరావుపేటలోని ఎస్‌ఎస్‌ఎన్ కళాశాలల నిర్వహించిన రైతు సమ్మేళనం సభలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వ్యవసాయం నిలవాలి, రైతు గెలవాలి అని అన్నారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర ఏమాత్రం సరిపోదు అని అన్నారు. వ్యవసాయం, సాగునీటి రంగాలపై వైకాపా ప్రభుత్వం నిర్లక్షం చేసు ్తందన్నారు. గత నాలుగు సంవత్సరాలలో రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపించిందని తెలిపారు. సంక్షేమం పైనే దృష్టిపెట్టి సాగునీటి, వ్యవసాయ రంగాలతో పాటు, అభివృద్ధిని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ప్రత్తిపాటి ఆరోపించారు. టిడిపి హయంలో పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతి సోమవారం ప్రాజెక్ట్ పనులపై సమీక్ష నిర్వహించి పనులు పరిగెత్తించేవారన్నారు. వైకాపా ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో పోలవరాన్ని అటకెక్కించిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేసిఉంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా 13 జిల్లాలకు లబ్ది చేకూరేది అన్నారు. భవిష్యత్తులో సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా నదుల అనుసంధానంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులలో కూడా ఐక్యత రావాల్సిన అవసరం ఉందని, ఢిల్లీ రైతు పోరాటాన్ని ప్రతి రైతు ఆదర్శంగా తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. పోరాటాలు జరిగినప్పుడే స్వామినాధన్ సిఫార్సులు అమలుఅవుతాయన్నారు. స్వామినాధన్ సిఫారసులు కాగితాలకే పరిమితమయ్యాయని ప్రత్తిపాటి తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు మాటలు చెబుతున్నాయి తప్ప ఆచరణలో చూపటం లేదన్నారు.




# నూతన గ్రానైట్ ఫ్యాక్టరీ ప్రారంభం

**చిలకలూరిపేట, జూన్14, ప్రభాతవార్త:** మండలంలో యడవల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రానైట్ ఫ్యాక్టరిని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. బుధవారం యడవల్లి టిడిపి నాయకులు యర్రమాసు రవి నిర్మించిన గ్రానైట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొని ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పలువురు టిడిపి నాయకులు, యడవల్లి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూన్14, ప్రభాతవార్త:** పట్టణంలోని 36వ వార్డులో ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన జర్నలిస్ట్ ఎలిశెట్టి వెంకటేశ్వర్లు కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ అండగా నిలిచింది. మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు బుధవారం పండరీ పురంలోని జర్నలిస్ట్ ఎలిశెట్టి వెంకటేశ్వర్లు కుటుంబానికి రూ20వేలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు టిడిపి నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎపి జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు దండా గోపి, 36వ వార్డుకౌన్సిలర్ రాయని హరిత, రాయని శ్రీనివాస్ (ల్యాబ్‌శీను), టిడిపి సీనియర్ నాయకులు ఈదర వెంకట్రావు, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పోకూరి లక్ష్మి, యూనిట్ ఇన్‌చార్జి ఎ హనుమంతురావు పాల్గొన్నారు.



# వేదపాఠశాలలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**చిలకలూరిపేట, జూన్14, ప్రభాతవార్త:** పట్టణంలో వేద పాఠశాలలో బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన ప్రయోజనాల గురించి తెలియచేసే చార్టులను విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలలో కెల్లా గొప్పది అన్నారు. రక్తదానం చేయడం వలన అనేకమందికి ప్రాణదాతలము అవుతామని తెలిపారు. అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి మాట్లాడుతూ రక్తదానం వలన తోటి మానవుని ప్రాణాపాయ స్థితినుండి కాపడగలమని, కొన్ని సందర్భాలలో వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్‌కు సంబందించిన రక్తము దొరకక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. రక్తదానం చేయడం వలన అన్ని గ్రూప్‌ల రక్తాన్ని బ్లడ్ బ్యాంకులలో స్టోరేజి చేయడం వలన అవసరాన్ని బట్టి ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం వలన రక్తం ఇచ్చే వారికి ఆరోగ్యం పెరుగుతుందన్నారు. గుండెపోటు కూడా రాకుండా కొత్త కణాలు కూడా పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి వాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గండిపోచమ్మ దేవాలయంలో చండీయాగసహిత మహ కుంభాభిషేకం

**నాదెండ్ల, జూన్14, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో వేంచేసియున్న ఆదిపరాశక్తి దేవాలయం, గండిపోచమ్మ దేవాలయంలో బుధవారం చండీయాగ సమేత మహ కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. చండీయాగ పూర్ణాహుతి కార్యక్రమం, కుంభాభిషేక కార్యక్రమాలు వేదపండితులు వేదమంత్రాల నడుమ ఆదిపరాశక్తి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ నిత్యానంద భారతి స్వామి పర్యవేక్షణలో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామీజి అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమాలలో పెనుగోండ శ్రీనివాసరావు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 8వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చిలకలూరిపేటటౌన్, జూన్14, ప్రభాతవార్త** పట్టణంలో 8వ వార్డులో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని బుధవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అదేశాలమేరకు వార్డులో వెంకటకృష్ణ కళ్యాణమండపం వెనుకబజారులో శేషురెడ్డి ఇంటిముందు నూతన సిమెంట్ రోడ్డుకు, సైడ్ కాలువలు, కల్వర్టులు, అదేవిధంగా వాసవినగర్ అశోక కాఫిపోడి రామారావు ఇంటి ప్రక్కన సిమెంట్ బజారుకు ఛైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, 8వ వార్డు ఇన్‌చార్జి తాళ్ల అంజిరెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్ కొండవీటి అంజనేయులు, వార్డు అధ్యక్షుడు జక్కిరెడ్డి రవింద్ర రెడ్డి, మున్సిపల్ ఎఈ జ్యోతి, మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# హైస్కూల్ ప్లస్‌లో బాలికలకు ఇంటర్ తరగతులు ప్రారంభం

**యడ్లపాడు, జూన్ 14, ప్రభాతవార్త :** మండల కే ంద్రం యడ్లపాడులో హైస్కూల్ ప్లస్‌లో బాలికలకు ఇంటర్ తరగతులు ప్రారంభం అయినాయిని, మండల పరిధిలోని పదవ తరగతి కృతార్థులైన బాలికలు అవకాశాన్ని సద్విని యోగ పర్చుకోవాలని హెచ్‌ఎమ్ విజయభారతి తెలి పారు. 2023-24 విద్యాసం వత్సరము నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ఇంటర్ మొదటి సంవత్సరము తరగతులు ఎంపీసి, బైపిసి గ్రూపులలో ప్రారంభిం చడమైందని, తరగతుల భోదనకు పోస్టుగ్రాడ్యేట్ అర్హతలు కలిగిన ఏడుగురు అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించటం జరిగిందని, ఎలాంటి ఫీజులు లేకుండా తరగతులు అంగ్లమాధ్యమంలో బోధన జరుగుతుందని, ప్రాక్టికల్స్ చేయించబడుతుందని, ఉచిత బస్‌పాస్ సౌకర్యము ఉందన్నారు. కావున మండల పరిధిలోని పదవతరగతి కృతార్థులైన, సప్లిమెంటరీ పరీక్షలలో కృతార్థులవ బోయే బాలికలు ఈఅవకాశమును ఉపయోగించు కొని బాలికలు ఉన్నత విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పించే సౌకర్యమును వినియోగించు కొనవలెనని కోరటమైందన్నారు. పూర్తివివరాలకు సెల్ నెంబర్ 9989203686,90108586676 సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు జి శివపార్వతి, తరగతులు ఇన్చార్జి పి సుధీర్ పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా జూడో జట్టు ఎంపిక పోటీలు

**నరసరావుపేట టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయిలో నిర్వహించే జూడో పోటీలలో పాల్గొని పల్నాడు జిల్లా జట్టుకు సంబంధించి ఎంపికలను బుధవారం స్థానిక డిఎస్‌పి స్టేడియంలో నిర్వహించారు. పోటీలలో 45 మంది బాల బాలికలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు పి.సునీత, ట్రెజరర్ ఎస్.కె.సుభాని, కార్యదర్శి చక్రి, కోచ్ శిరీష, సిఇవో పి.రాంబాబు, డాక్టర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.ఎం.కమాల్‌బాషా పోటీలను పర్యవేక్షించారు. టి.వెంకటేష్, ఎస్.కె.అమీర్, సి.హెచ్.యశ్వంత్‌రెడ్డి, సాధిక్, సంజీవ్, పి.హిమా, హర్షవర్ధని, అజ్రా తదితరులు ఎంపికయ్యారు.



# గురవాయపాలెం సర్పంచ్‌గా మాణిక్యరావు

**నకరికల్లు, జూన్ 14 ప్రభాతవార్త :** మండలంలోని గురవాయపాలెం పంచాయితీ సర్పంచ్‌గా కురగుంట్ల మాణిక్యరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు - సుబ్బాయమ్మ, వైస్ ఎంపిపి వెంకటప్పారెడ్డి, వైకాపా నాయకులు యన్నం రాధాకృష్ణారెడ్డి, మూలే రవీంద్రారెడ్డి, తన్నీరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సహకారంతో గ్రామంలో అన్నివర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. అదే విధంగా గ్రామంలో నిర్వహించాల్సినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యరావును పలువురు అభినందించి సత్కరించారు.



# విజయసాయి నర్సింగ్ హోమ్ నూతన భవనం ప్రారంభం

**నరసరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త :** స్థానిక పల్నాడురోడ్డులోని పాలకేంద్రం ఎదురుగా నూతనంగా నిర్మించిన విజయసాయి నర్సింగ్ హోమ్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ ఓరుగంటి శేషిరెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లల వైద్యునిగా మంచి సేవలను అందిస్తూ పల్నాడు జిల్లాలో అందరి మన్ననలను డాక్టర్ శేషిరెడ్డి పొందారని తెలిపారు. అదే విధంగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ వైద్యశాలకు ఆయన ఎన్నో సేవలు అందిస్తూ వస్తున్నారని తెలిపారు. నూతన సొంత భవనంలో హాస్పటల్ సేవలను ప్రారంభించుకోవడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ ఓరుగంటి శేషిరెడ్డి మాట్లాడుతూ విజయసాయి నర్సింగ్ హోం ప్రారంభం నుండి ఆదరించి ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైనటువంటి ప్రముఖ వైద్యులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రామలింగారెడ్డి తదితరులు ఈ సందర్భంగా డాక్టర్ శేషిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# 5వరకు జన భాగీదారీ కార్యక్రమం

**చెరుకుపల్లి, జూన్ 14, ప్రభాతవార్తః** ఈనెల 15వ తేదీ వరకు జన భాగీదారీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుబ్బమ్మ తెలిపారు. బుధవారం మండలంలోని కావూరు సెక్టార్‌పరిధిలో జన భాగీదారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిహెచ్ జ్యోతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారులకు అర్థమయ్యేలా బోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తల్లులు తయారు చేసి ప్రీ స్కూల్ బొమ్మలు డిస్‌ప్లే చేశారు. తల్లులకు ప్రథమ్ సంస్థ అందించిన పిపి1, పిపి2 పుస్తకాలలో ఉన్న యాక్టివిటీస్ చెప్పారు. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పిపి1, పిపి2 పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంఎస్‌కె బి రుక్మిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు వి చైతన్య, యు శిరీష, ఎం దానమ్మ, కె వెంకటేశ్వరమ్మ, తల్లిదండ్రులు, పెద్దలు పాల్గొన్నారు.



# ఆక్రమిత స్థలాల క్రమబద్దీకరణ పేరిట ఎమ్మెల్యే ఆర్కే కొత్తనాటకం

## -వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ళు అయినా నిరుపేదలు గుర్తురాలేదా?

**మంగళగిరి, జూన్ 14, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే ఆర్కేకు పేదలపై నిజంగా ప్రేముంటే వారు ఎక్కడ నివశిస్తున్నారో అక్కడే ఉచితంగా ఎలాంటి చెల్లింపులు లేకుండా ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తదితరులు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే ఆర్కే తాజాగా ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పేరుతో మరో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నవారికి క్రమబద్ధీకరణ పేరుతో డిసెంబర్ 31వరకు గడువు ఇవ్వడంలో ఆంతర్యం ఏంటిని ప్రశ్నించారు. పేదలపై ప్రేముంటే వెంటనే ఎటువంటి రుసుము తీసుకోకుండా పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలన్నారు. వైసీపీ నాయకులకు ఇన్నీ రోజులు గుర్తుకురాని హామీలు లోకేష్ హామీలు ఇచ్చిన తర్వాత ఇప్పుడు గుర్తుకు వస్తునాయా అంటూ ప్రశ్నించారు. ఆర్కే జేసిబిల వల్ల ఇళ్ళు కోల్పోయిన బాధితులందరికీ టిడిపి వస్తూనే ఇళ్ళు కట్టించి ఇవ్వడంతోపాటు నియోజకవర్గంలోని పేదలందరికీ 20వేల ఇళ్ళు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వానికి కూల్చివేతనే తప్ప...కట్టడాలు రావన్నారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి పేదల ఇళ్ళు తొలగించడం ఎజెండాగా పెట్టుకొని ఇప్పటికే జగన్ ఇంటి పక్కన, ఆత్మకూరు, ఇప్పటం, పెదవడ్లపూడి, వడ్డెరపాలెం, ప్రాతూరు రోడ్డు, నిడమర్రు గ్రామాల్లో నిరుపేదల ఇళ్ళను బలవంతంగా ఖాళీ చేయించారని మండిపడ్డారు. గతంలో రాజన్న క్యాంటిన్, రూ.10లకే 5రకాల కూరగాయాలు లాగే ఇళ్ళ క్రమబద్ధీకరణ కూడా ఆర్కే ఆడుతున్న ఎలక్షన్ స్టంట్ అని విమర్శించారు. నియోజకవర్గంలో దశాబ్ధాలుగా నివాసం ఉంటున్న అనేకమంది పేదల ఇళ్ళను ఆర్కే తన జేసిబిలతో కూల్చేశారని వ్యాఖ్యానించారు. ఆర్కే 9సంవత్సరాల రెండు నెలలు కళ్ళు మూసుకొని ఎక్కడ ఉన్నారు. ఇచ్చిన హామీలను ఇన్నేళ్ళుఎందుకు అమలు చేయలేకపోయారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తప్పించుకొని తిరిగి, ఎన్నికల సమయంలోనే పేద ప్రజలు గుర్తుకు వస్తున్నారా అని ధ్వజమెత్తారు. డిసెంబర్‌లో ఎన్నికలు వస్తాయని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, కానీ ఆర్కే డిసెంబర్ 31వ తేది వరకు ఇళ్ళ పట్టాలు కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోమని చెబుతున్నారు. డిసెంబర్‌లోనే ఎన్నికల కోడ్ వస్తూంటే ఇళ్ళ పట్టాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి మాయ చేసే వ్యక్తిగా ఆర్కే చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవ చేశారు. రోడ్లు వేయడం, మంచినీరు కూడా ఇవ్వడం చేతకాని ఆర్కే నియోజకవర్గ ప్రజలకు ఇళ్ళు ఏ విధంగా ఇస్తారని మండిపడ్డారు. మీడియా సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135, పేజీలు : 12 వెల : 6.50

మణిపూర్‌లో ఆగని హింస.. మరో 11 మంది మృతి

రాహుల్‌పై కర్ణాటకలో పరువునష్టం కేసు



బుధవారం విజయవాడలో ఎపిసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

## ఇంజినీరింగ్‌లో 76.32% అగ్రికల్చర్‌లో 89.65%

### ఎపి సెట్‌లో ఉత్తీర్ణత ఫలితాలు విడుదల చేసిన మంత్రి బొత్స

ఇంజినీరింగ్‌లో ఉమేష్ వరుణ్, అగ్రికల్చర్ ఫార్మసీల్లో సత్యరాజ జశ్వంత్ మొదటిస్థానం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2022-23 సంవత్సరానికి గత నెలలో నిర్వహించిన ఈఎపీఏపీసెట్ ఫలితాలను విజయవాడ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అనంతరపురం జెఎన్‌టయూ అధికారులతో కలిసి విడుదల చేసారు. ఇంజినీరింగ్‌లో 76.32 శాతం ఉత్తీర్ణత, అగ్రికల్చరల్‌లో 89.65శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.ఇంజినీరింగ్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన చల్లా ఉమేష్ వరుణ్ 158 మార్కులతో మొదటి ర్యాంకు సాధించాడని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో బూరుపల్లి సత్యనారా ≫11

# ఇక 'జగనన్న సురక్ష'

**● 23 నుంచి కొత్త కార్యక్రమం ఆరంభం ● జులై నుంచి ఇ-క్రాప్స్ బుకింగ్ ప్రారంభం ● సెప్టెంబర్ నెలాఖరులోగా తుది జాబితాలు ప్రదర్శించాలి: సిఎం జగన్**



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నకు చెబుదాంకు వచ్చే వినతుల పరిష్కారంలో నాణ్యత ఉండటం ముఖ్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.జూన్23వ తేది నుంచి జూలై23వ తేది వరకు జగనన్న సురక్షా కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. 'జగనన్న చెబుదాం' కార్యక్రమం బుధవారం సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఇదే సందర్భంలో వివిధ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వర్చువల్‌గాను మాట్లాడారు. జగనన్నకు చెబుదాంతోపాటుగా గడపగడపకు మన ప్రభుత్వం, ఉపాధి హామీ పనులు, హౌసింగ్, వ్యవసాయం-సాగునీరు విడుదల, జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమాలపైన ఆయన సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుతున్నాం,ఒక వేళ గ్రీవెన్స్ రిజెక్ట్ చేస్తే, సంబంధిత ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి ,ఎందుకు రిజెక్షన్‌కు గురైందో వారికి వివరించాలన్నారు. పరిశీలించని గ్రెవెన్సెస్ ఏమైనా ఉంటే 24 గంటల్లోగా వాటిని పరిష్కరించాలన్నారు. జగనన్నకు అనుబంధంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

ఏదైనాపత్రాలకు సంబంధించి,సర్టిఫికెట్లుకు సంబంధించి అదే విధంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా?, లేవా? అన్నదానిపై జల్లెడపడతారు. డాక్యుమెంటెషన్, సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలు, అర్హతలు తదితర వాటికి సంబంధించి మండలాధికారులు క్యాంపులు నిర్వహిస్తారు.సమస్యలు ఉన్నవారిని సచివాలయాల వద్దకు తీసుకునివచ్చి, వారి కావాల్సిన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు అన్ని కుడా అందిస్తారు. జగనన్న సురక్షలో వివిధ పథకాల కింద అర్హులుగా గుర్తించిన వారికి ఆగస్టు 1న మంజూరు చేస్తారు. ఏడాదిలో 24 కోట్లు పనిదినాలు కల్పించాలి. ఇందులో 60శాతం పని దినాలు, ఆ నెలాఖరులోగా పూర్తి కావాలి. ప్రతి రోజూ ప్రతి జిల్లాలో కనీసం 75వేల పనిదినాలుకల్పించాలి. సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్‌క్లినిక్స్,డిజిటల్ గ్రంథాలయాలను వెంటనే పూర్తి చేయాలని సీఎం జగన్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఇళ్ళు కడుతున్నాం,ఇప్పటి వరకు సుమారు 3.9లక్షల వరకు ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మిగతా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి.వాటి వేగాన్ని పెంచేలా చూడగలరు.ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయిన తరువాత సుమారు రూ.147 కోట్లు ఇచ్చామని సిఎం జగన్ అన్నారు. సీఆర్డీయే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి ఇన్ని ఏర్పాట్లు చేయా లన్నారు. జూలై 8 నుంచి పనులు ప్రారంభించాల న్నారు. ఖరీఫ్ పనులు ప్రారంభం అయ్యాయి. విత్తనాలు, ఎరువులు,పురుగుమందుల కొరత రాకుండా చూడండడన్నారు. ఎక్కడైనా కల్తీలు కని పిస్తే, కలెక్టర్లును, ఎస్పీలను బాధ్యుల్ని చేస్తాన న్నారు. జూలై నుంచి ఇ- క్రాప్స్ బుకింగ్స్ ప్రారంభించాలన్నారు.సెప్టెంబరు మొదటి వారానికి పూర్తి చేయాలన్నారు. సెప్టెంబరు నెలాఖరులోగా తుది జాబితాలను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. సిసిఆర్సీ కార్డులపై అవగాహన కల్పించి, కౌలు రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకోండి, మొదటి ఫేజ్‌లో 2 వేల గ్రామాల్లో జగ నన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమం ≫11



## పోలీసు వలలో 'కబాలి' నిర్మాత

### కొకైన్ అమ్ముతూ పట్టుబడిన ఎన్‌కెపి చౌదరి

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** టాలీవుడ్‌కు చెందిన మరో ప్రముఖుడు మాదకద్రవ్యాలు అమ్ముతూ పోలీసులకు దొరికిపోయాడు. ఇంతకు ముందు అనేక మార్లు చిన్నస్థాయి నటులు లేదా ఇతర వర్గాలవారు మాదకద్రవ్యాల కేసులో అరెస్టవగా ఈసారి ఏకంగా సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన కబాలి సినిమాకు నిర్మాతగా వ్యవహరించిన నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ చౌదరి అలియాస్ ఎస్‌కెపి చౌదరి 82.75 గ్రాముల కొకైన్‌తో పట్టుబడ్డాడు. దీంతో పాటు రెండు లక్షల ఐదు వేల రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక ఖరీదైన కారును కూడా పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ జోన్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఖమ్మం ≫11

# గ్రామ స్థాయి నుంచే నాణ్యమైన ఉచిత వైద్యం



మైలవరం సామాజిక వైద్యకేంద్రం ప్రారంభోత్సవ సభలో మంత్రి రజని

### మంత్రి విడదల రజని

### ఎన్టీఆర్ జిల్లాలో 50 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం సామాన్యపేద తరగతుల ప్రజానీకానికి నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని వైద్య ఆరోగ్య మంత్రి విడదల రజని స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో గ్రామస్థాయి నుండే వైద్యసేవలను అందుబాటులో ఉంచి ప్రతి పేదవానికి ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలో రూ.3కోట్లు నాబార్ట్ నిధులతో నిర్మించిన 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి విడదల రజని ప్రారంభించారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం అత్యవసర విభాగం, మైనర్ ఓటి డ్రెసింగ్ ఇంజక్షన్ సర్జికల్ వార్డు,ఆర్థోపెడిక్స్ ఓపీ, జనరల్ మెయిల్ ఓపెన్,ఇసిజి అల్ట్రాసౌండ్ ల్యాబ్,సర్జికల్ ఓపి తదితర విభాగాలను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రజని మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచే ఖరీదైన వైద్యం, వైద్యపరీక్షలు ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగా లభిస్తున్నాయన్నారు. ఇంటి ముంగిటకే వైద్యాన్ని తీసుకుని వచ్చిన విలేజీ క్లినిక్ వ్యవస్థ అద్భుతమన్నారు.మైలవరం నియోజకవర్గంలో కిడ్నీ వ్యాధులకు సంబంధించి డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఎంఎల్‌ఏ వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పెట్టి పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆరోగ్యశ్రీని సిఎం జగన్ విస్తరించారన్నారు.ఆరోగ్య ఆసరా ద్వారా వివిధ వ్యాధులకు దీర్ఘకాల చికిత్స పొందుతున్న రోగులకు పెన్షన్ అందిస్తున్నా రన్నారు.మేము రాజకీయాలు చేయం ప్రతి ఒక్కరి సంక్షేమం అందాలని భావిస్తా మన్నారు. వైద్యరంగంలో 17 మెడికల్ కళాశాలను తీసుకుని వస్తున్నామన్నారు. ఈఏడాదినుంచి అయిదు వైద్య కళాశాలలు ఏర్పాటవుతా ≫11



రాళ్లబూదుగూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

## సైకో ముఖ్యమంత్రిని భూస్థాపితం చేస్తాం

### చిత్రగుప్తునిలా లెక్కలు రాస్తున్నా..: మాజీ సిఎం చంద్రబాబు

**కుప్పం, జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రిని భూస్థాపితం చేస్తామని ప్రజలు కూడా ఇందుకు మద్దతు పలకాలని ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం కుప్పం పర్యటనలో భాగంగా శాంతి పురం మండలం రాళ్లబూదుగూరులో ప్రజలను ద్దేశించి రోడ్‌షోలో ప్రసంగించారు. సిఎం జగన్ లాంటి అవినీతి పరుడు ప్రపంచంలో ఎక్కడా లేరని విమర్శించారు. ఈవిషయం సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారని అలాంటి సిఎంపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నిం చారు. ప్రజాధనాన్ని దోచి విదేశాల్లో దాస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. ఆర్‌బిఐ రద్దు చేసిన 2వేల రూపాయల నోట్లను మద్యం దుకాణాల్లో మార్చుతున్నారని విమర్శలు ≫11



పవన్ కళ్యాణ్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న ఎసి రమేష్‌బాబు

## సత్యదేవుని దర్శించి యాత్ర మొదలుపెట్టిన పవన్

### అశేషంగా తరలివచ్చిన జనసైనికులు

### స్వామి చిత్రపటాన్ని అందించిన ఎసి



**అన్నవరం/శంఖవరం, జూన్ 14, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల్లో వారాహి యాత్రను పురస్కరించుకుని మంగళవారం రాత్రి అన్నవరం సత్యగిరి కొండపై గల పల్లవి అతిథి గృహంలో బస చేశారు. బుధవారం ఉదయం అతిథి గృహం నుండి వాహనం ద్వారా రత్నగిరిపై గల తూర్పు రాజగోపురం వద్దకు చేరుకుని, అక్కడ నుండి మెట్లలు మార్గం ద్వారా, దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనం ≫11

## 5 రాష్ట్రాలను ఊపేస్తున్న బిపర్జోయ్



తుఫాన్ నేడు కచ్, సౌరాష్ట్ర తీరాన్ని దాటే అవకాశం

150 కి.మీ. వేగంతో పెనుగాలులు

పాక్, యెమెన్, ఒమన్‌కు సైతం తాకిడి

47 వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు

**న్యూఢిల్లీ, జూన్ 14:** బిపర్జోయ్ తుపాను అల్లకలల్లోం సృష్టిస్తోంది. 15వ తేదీనాటికి కచ్, సౌరాష్ట్ర తీరాలను దాటుతుందని గంటకు 150 కిలోమీటర్ల వేగంతో తుపాను గాలులు వీచేప్రమాదం ఉందని లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాని అటు కేంద్ర హోంశాఖ రాష్ట్ర అధికారులకు ఆదేశాలిచ్చింది. ప్రధానిమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల ఎప్పటికప్పుడు వీటిని పర్యవేస్తున్నారు. కాగా బిపర్జోయ్ తుఫాను ప్రభావం ఢిల్లీ, పంజాబ్, హర్యానా, వాయవ్య ఉత్తరప్రదేశ్‌లలో తీవ్రంగా ఉంటుందని అధికారులు వెల్లడించారు. తేలికపాటి నుంచి ఒకమోస్తరు వర్షాలతోపాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులు వీస్తాయని స్కైమెట్ వాతావరణ సంస్థ హెచ్చరించింది. క్రమేపీ అరేబియా సముద్రంలో యెమెన్, ఒమన్ దేశాలవైపు దూసుకుపోతుందని స్పష్టంచేసింది. అలాగే పాకిస్థాన్‌తోపాటు భారత్‌లోని పశ్చిమ తీరప్రాంతాన్ని ఈ తుఫాను అతలాకుతలంచేస్తుందని కూడా హెచ్చరించింది. అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్జోయ్ తుపాన్ పాకిస్తాన్‌ను సైతం అతలాకుతలం చేస్తోంది. 15వ తేదీ సాయంత్రం తుఫాన్ గుజరాత్‌లోని జఖౌ సమీపంలో తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో ఈ తుఫాన్ కలిగించే నష్టాన్ని వాతావరణ శాఖ అంచనా వేసింది.

కచ్ సహా పలు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీచేశారు. మాండ్వి లోని స్వామినారాయణ టెంపుల్‌లో దాదాపు 5000 ఫుడ్ ప్యాకెట్లను అవసరమైన సమయంలో ఇచ్చేందుకు సిద్ధం చేశారు. బిపార్జోయ్ తుఫాన్ నేపథ్యంలో చేపలు పట్టేందుకు ఎవరూ సముద్రంలోకి వెళ్లడం లేదు. దీంతో కచ్ తీరంలో పెద్ద ఎత్తున పడవలు నిలిచిపోయాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ కచ్‌లోని ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఆక్సిజన్, వెంటిలెటర్, క్రిటికల్ కేర్ బెడ్స్ తదితర వివరాలపై ఆసుపత్రి వర్గాల నుంచి ఆరా తీశారు. తుఫాన్ అనంతరం సిద్ధంగా ఉండాలని, ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. బిపార్జోయ్ తుఫాన్ నేపథ్యంలో గుజరాత్ తీర ప్రాంతాల్లో 4,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఎన్డీఆర్‌ఆఫ్ ప్రకటించింది. వీరికి ద్వారకలో షెల్టర్ హోమ్స్ సిద్ధంచేశారు. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లోని ఏడు జిల్లాల నుంచి మొత్తం 47,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## భార్య, కుమార్తెలను ముక్కలు చేసి కాల్వలో పడేసిన శాడిస్టు

### దైవ దర్శనానికి వెళ్లొస్తూ మృత్యు ఒడికి

### ఏలూరు జిల్లాకు చెందిన నలుగురు మృతి



అదుపుతప్పి వాగులోపడిన టెంపో

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వంతెనపై నుంచి టెంపో వాగులో పడిన ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. దైవదర్శనానికి వెళ్లొస్తూ నలుగురు మృత్యువాత పడిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎపిలోని ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండల తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన ఆరుగురు పెద్దలు, ఆరుగురు పిల్లలు టెంపో వాహనంలో భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవాలయానికి దర్శన నిమిత్తం వచ్చారు. తిరుగు ప్రయాణంలో కిన్నెరసాని వాగు సమీపంలో వాహనం అదుపు తప్పి వంతెన కిందికిదూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గారావు (40), శ్రీనివాసరావు (35)ను బూర్గం ≫11

# పారిశుద్ధ్యం మెరుగుపడేందుకు సమిష్టి కృషి చేయండి

**సత్తెనపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :** పురపాలక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ-ఆటోలను రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి అంబటి మాట్లాడుతూ



ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ద్వారా పురపాలక సంఘానికి 9 ఆటోలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ ఆటోలు నిత్యం వార్డుల్లో అందుబాటులో ఉంటూ స్వచ్ఛత మెరుగుపడేందుకు సమిష్టి కృషి చేయాలన్నారు. ముందుగా జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, కమిషనర్ కె.షమ్మీ, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరు లాం ఫారంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధం

**గుంటూరు, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:**

డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధనా స్థానం , లాం గుంటూరునందు ఈనెల 15,16 తేదీల్లో ఎల్.సి.ఎ-657 మరియు, ఎల్.సి.ఎ-643 మిరప రకాలు ఫౌండేషన్ విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా పెడుతున్నట్టు ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్‌రావు తెలిపారు.. ఎల్.సి.ఎ-697 (డాక్టర్ వైఎస్సార్‌హెచ్‌యు -క్రాంతి), రకం కాయలు పొడవుగా, ముదురు ఆకుపచ్చ రంగుతో ఉండి, పండినపుడు ముదురు ఎరుపు రంగుతో, తెల్లటి తొడిమ కలిగి ఆకర్షణీయంగా ఉంటాయన్నారు. ఈ రకం జెమిని వైరస్‌ను (బొబ్బెర) కొంత వరకు తట్టుకుంటుందన్నారు. ఎల్.సి.ఎ-643 రకం పొడవుగా ఎండుకాయలు కడ్డీ బ్యాడిగ వలే ముడగలు కలిగి ప్రశాశవంతమైన ఎరుపురంగుతో ఘాటుగా ఉంటాయన్నారు. ఈ రకం కొంతవరకు జెమిని వైరస్‌ను, బెట్టను తట్టుకుని నల్లతామర ఆశించినా కూడ మంచి దిగుబడిని ఇవ్వగలిగే రకంగా తెలిపారు.. ఈ రకాల విత్తనాలు కొనదల్చిన రైతులు నేరుగా ఉద్యాన పరిశోధనా స్థానం, లాంఫారంలో ఈనెల 15,16 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు విత్తన లభ్యతను బట్టి పొందవచ్చునానరు. ఈసందర్భంగా పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్ మాట్లాడుతూ, పైన తెలియజేసిన మిరప విత్తనాలు ఒక్కొక్క రైతుకు కేవలం 100 గ్రాములు మాత్రమే ఇవ్వగలమని తెలిపారు. దీని ధర రూ.120 అనితెలిపారు. ఈ విత్తనాలను నారు పెంచుకుని నాటు వేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

గుంటూరు వార్త

# యార్డుకు 50వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, జూన్ 14 ,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 50,407 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 46,994 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 11,286బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 23,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.13,000నుంచి 22,000 వరకు, 273 నంబర్ రకం రూ.12,000 నుంచి రూ.22,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,500 నుంచి 22,500 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.9,000 నుంచి 22,500వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

# అభివృద్ధి, సంక్షేమంపై సిఎం సమీక్ష

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సూచనలు**

**గుంటూరు, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. 'జగనన్నకు చెబుదాం', 'గడప గడపకూ మనప్రభుత్వం', ఉపాధి హామీ పనులు, హౌసింగ్, వ్యవసాయం-సాగునీరు విడుదల, వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష కార్యక్రమాలపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాల వారీగా



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఎం జగన్

సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు.. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ విసి సమావేశమందిరం నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావుతో కలిసి పాల్గొన్నారు. తొలుత జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ జగనన్నకు చెబుదాం అర్జీలకు అత్యధిక ప్రాధాన్య ఇచ్చి విత్ ఇన్ ఎస్ఎల్‌ఏలోనే మెరుగైన పరిష్కారం అందించేలా జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. పూర్తి అయిన పనుల బిల్లుల మంజూరు కోసం ఆన్‌లైన్‌లోఅప్లోడ్ చేయాలన్నారు.. ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలమేరకు పనులు నిర్వహించాలని, పనులు జరుగుతున్న తీరును జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిశీలించి అవసరమైన సూచనలు అందించాలన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు.. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయాలు జరగకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి



సిఎం వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జెసి రాజకుమారి

నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోఅర్హత ఉన్న కౌలు రౌతులందరికీ సిసిఆర్సీ కార్డులను అందించేందుకు వ్యవసాయ శాఖ, రెవెనూయశాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం రెండవ దశలో రీసర్వే ప్రారంభించిన గ్రామాల్లోనిర్దేశించిన సమయానికి అన్ని ప్రక్రియలు సక్రమంగా పూర్తిచేయాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, జడ్పీ సిఇఒ మోహనరావు, డిపిఒ కేశవరెడ్డి, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సిపిఒ శేషశ్రీ, ఇరిగేషన్ ఎస్ఇ ఉమామహేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా, ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# టిఎస్ ఈసెట్ ఫలితాల్లో జివిఆర్ విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, జూన్ 14, ప్రభాతవార్త :** మే 20న నిర్వహించిన తెలంగాణా ఈసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో జివిఆర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని జివిఆర్ డైరెక్టర్ తురక వీరయ్య తెలిపారు.



కెమికల్ బ్రాంచ్ నుంచి యు.జయలక్ష్మి రాష్ట్రస్థాయిలో 44వ ర్యాంకు సాధించారని, సిహెచ్ నాని బాబు 640 ర్యాంకు సాధించారని,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుంచి జేఎస్ఎస్ వినాయక్ 646ర్యాంకు సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఓఎస్సార్ స్పోకెన్ సార్,శ్రీనివాసులు రీజనింగ్ అధ్యాపకులు రఘు తదితరులు అభినందించారు.ఆఫీసు సిబ్బంది,వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన..లో సాహితీమూర్తి "సినారె" వర్ధంతి

**గుంటూరు కల్చరల్, జూన్ 14, ప్రభాతవార్త :** సాహితీ ప్రియులందరికీ "సినారె" గా సుపరిచితులైన సింగిరెడ్డి నారాయణరెడ్డి తెలుగు సాహిత్యమే కాదు యావత్తు భారతీయ సాహిత్యం గరి ్వంచదగ్గ సాహితీమూర్తి అని అవగాహన నిర్వహించిన




కార్యక్రమంలో సాహితీవేత్తలు,కవులు నివాళులర్పించారు.కార్యక్రమంలో సాహితీవేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు, మహాకవి,సాహితీ శిఖరం,తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన విశ్వకవన మూర్తి,గొప్ప పరిశోధకులు,విమర్శకుడు డాక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. పద్మశ్రీతోపాటు జా ్ఞనపీఠ్ అవార్డు వరించిన సినారె దక్షిణ భారతం నుండి రాజ్య సభకు నియమితులైన ప్రథమకవి అన్నారు.రచయిత్రి వి.కె.సుజాత మాట్లాడుతూ సినిమాల్లో 3500పాటలు రాశారని,రకరకాల సందర్భాలకు తగిన పాటలు రాసి అబ్బ ఏమిరా సినారె అనిపించుకున్నారన్నారు.కవి బండి జమదగ్ని మాట్లాడుతూ సుమారు ఏడు దశాబ్దాల సాహితీ ప్రస్థానంలో సినారె 90గ్రంథాలను రచించారని అన్ని ఆణిముత్యాలేనని అన్నారు.కార్యక్రమానంతరం సినారె రాసిన పాటలను గాయనీ గాయకులు రాజశేఖర్,సాయిబాబు,లావణ్య,రాజ్యలక్ష్మి, ఆలాపించారు.

**GENERAL NOTICE**
IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
**I.P. No. 24 / 2023**
BETWEEN:
Chukka Yesupadam,S/o.Elisha, R/o.D.No.7-6-846/1B.2nd Lane, Rajiv Gandhi Nagar, Guntur. ...Petitioner
And
1)Ullangula Appaiah,S/o.Sivaiah, 2)Ullangula Veeraiah, S/o.Sivaiah, both are R/o.19-255/1, Ambedkar Colony, Nambur (V), Pedakakani (Md), Guntur Dt., 3) Indanam Nagaraju, S/o. Ramana, R/o. D.No.11-1227/A, Sundaraiah Nagar, Ratnala Cherevu, Mangalagiri, Guntur Dt. 4)The Official Receiver, Dist. Courts Complex, Guntur. ...Respondents
పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయుమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.ని దాఖలుచేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.26-06-2023కి వాయిదావేసినారు.కావున ఆ రోజు ఉ॥గం॥10.30ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారాగాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. వాయిదా తేది : 26-06-2023.
**V.Ch. KOTESWARA RAO,**
**Advocate for Petitioner, Guntur.**

# మెడికల్ కాలేజీలో బ్లడ్ డోనర్ డే క్యాంపు

**గుంటూరు టౌన్, జూన్ 14, ప్రభాతవార్త :** గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్ ఆధ్వర్యంలో బ్లడ్ డోనర్ డే సందర్భంగా గుంటూరు మెడికల్ కాలేజీలో బ్లడ్ డోనర్స్ క్యాంపు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా హాప్పెన్ - పియు ఆఫ్ ఎన్జీవో సంస్థ వారు పాల్గొని రక్తదానం చేశారు.రక్తదానం అనేది ప్రాణం పోయడంతో సమానం అన్నారు.కార్యక్రమంలో యువత భాగస్వామ్యంతో 30మంది చేత రక్తదానం చేయించారు.




# నీట్ ఫలితాల్లో నారాయణ మెడికల్ అకాడమీ ప్రభంజనం

**గుంటూరు విద్య, జూన్ 14, ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ ఫలితాల్లో గుంటూరు నారాయణ మెడికల్ అకాడమీ విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సందర్భంగా



బుధవారం స్థానిక చంద్రమౌళీనగర్‌లోని నారాయణ కారా ్యలయంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో విజేతలను అకాడమిక్ డీన్ తార్నాక చంద్రశేఖర్,డిజిఎం శ్రీనివాసరెడ్డి,కోర్ డీన్ వీరగంధం శ్రీనివాసరావు,ఏజిఎం హనుమంతరావు రాజు పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ క్యాంపస్‌లో విదా ్యర్థిని విద్యార్థులు క్రమశిక్షణతోపాటు కామన్ సిలబస్,కామన్ ర్యాంకింగ్,కామన్ ఎనాలసిస్,విద్యాబోధన ద్వారా అధ్యాపకుల శిక్షణ ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించడం జరిగిందని తెలిపారు.జాతీయస్థాయిలో నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన వెంకట సాయిశ్రీ,అలేఖ్య దేవి,వెంకటసాయి,మహాలక్ష్మిబాయి, లక్ష్మిప్రసన్న,జ్యోతి,తదితర విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ షూటింగ్ పోటీల్లో గుంటూరు యువకుడు ముఖేష్‌కు స్వర్ణం

**గుంటూరు స్పోర్ట్స్, జూన్ 14, ప్రభాతవార్త :**

నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోపాల్లో జరుగుతున్న కుమార్ సురేంద్రసింగ్ మెమోరియల్ నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో బుధవారం గుంటూరుకు చెందిన నేలవల్లి ముఖేష్ 25మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ విభాగంలో స్వర్ణ పతకం గెలిచాడు.60 షాట్స్‌కు 600పాయింట్లకు గాను ముకేష్ 567పాయింట్లు సాధించాడు.ఇండియన్ ఆర్మీకి చెందిన ప్రద్యుమ్నసింగ్ 566పాయింట్లతో రజత పతకం గెలవగా మహారాష్ట్రకు చెందిన రాజవర్ధన్ ఆషుతోష్ పాటిల్ 559పాయింట్లతో కాంశ్యం గెలిచాడు.ఏపి తరుపున పోటీచేస్తున్న వారిలో ముఖేష్‌కు ఛాంపియన్‌షిప్‌లో ఇది 4వ పతకం,ముకేష్ ఈనెల 7న జరిగిన 25మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో కాంస్య పతకం,ఈనెల 8న జరిగిన 50మీటర్ల ఫ్రీ పిస్టల్ జూనియర్ విభాగంలో రజత పతకం,ఈనెల 9న జరిగిన 10మీటర్ల ఎయిర్ పిస్టల్ యూత్ మిక్స్డ్ విభాగంలో కాంస్య పతకాలు గెలిచాడు.ముఖేష్ కేఎల్ వర్సిటీలో బిటెక్ 2వ సంవత్సరం చదువుతున్నాడు.ఈ సందర్భంగా ముఖేష్‌ను ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తొట్టెంపూడి సలలిత్,కార్యదర్శి రాజ్‌కుమార్,కెఎల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ డీన్ హరికిషోర్,ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు,తదితరులు అభినందించారు.ముఖేష్ ప్రస్తుతం పూణేలో ఒలింపిక్ పతక విజేత గగన్ నారంగ్‌కు చెందిన గన్ ఫర్ గ్లోరీ లో ప్రత్యేక శిక్షణలో ఉన్నాడు.




# అభివృద్ధి పేరుతో వందల కోట్ల దోపిడి

**-అక్రమ క్వారీ తవ్వకాలను ఆపకపోతే ప్రజా సంఘాలతో నిరసన కార్యక్రమాలు చేపడతాం--పోతినేని శ్రీనివాసరావు**

**మంగళగిరి, జూన్ 14, ప్రభాతవార్త :**

మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను మరిచి ఎమ్మెల్యే ఆర్కే విచ్చలవిడిగా వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతూ నియోజకవర్గంలో అవినీతికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచాడని టిడిపి నేతలు ఆరోపించారు.బుధవారం పట్టణంలోని ఎమ్మెస్సెస్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు,గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్‌బాబు లు మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవినీతి గురించి దుయ్యబట్టారు.నియోజకవర్గంలో వందలకోట్ల అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే ఆర్కే శాసనసభ్యుడిగా అనర్హుడని ధ్వజమెత్తారు.మంగళగిరిని అవినీతి గడ్డగా మార్చిన ఘనత ఆర్కేకు దక్కుతుందన్నారు.ఉండవల్లి కొండను నామమాత్రపు అనుమతితో రూ.100కోట్ల దోపిడికీ పాల్పడిన ఇప్పటివరకు అధికారులు ఉండవల్లి క్వారీపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు.ఎమ్మెల్యే అండతో నీరుకొండలో అక్రమ మట్టి తవ్వకాల్లో వాటాలు కుదరక వర్గపోరుతో సొంతపార్టీ నాయకులే విచక్షణా రహితంగా కొట్టుకున్నారు.ఈ సంఘటనలో ఎన్ని ట్రాక్టర్లను సీజ్ చేశారు.ఎంతమందిని అరెస్టు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.మంగళగిరి డివైడర్ తొలగింపులో టెండర్ లేకుండా డివైడర్,మట్టి మాయం చేసి దోపిడికి పాల్పడ్డారు.గౌతమ బుద్దరోడ్డు వెడల్పుపై బినామీ కాంట్రాక్ట్‌తో దోపిడి చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు.రోడ్డు వెడల్పు పేరుతో నాశిరకం నిర్మాణం వల్ల ఎమ్మెల్యే ఆఫీసు ఎదుటే మళ్ళీ రోడ్డు వేయాల్సిన దుస్థితి వచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఆస్తుల విలువ పెంచడం కోసమే ముడుపులు తీసుకొని ఆత్మకూరులో 70కి పైగా గృహాలు తొలగించింది నిజం కాదా అని వ్యాఖ్యానించారు.కుంచనపల్లి ప్రాతూరు రోడ్డు వెంబడి కుటుంబాలను బయటకు నెట్టి ఆచుట్టూ ఉన్న వెంచర్ల వారి వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు.గతంలో యూనివర్సిటీ వద్ద గల రామకృష్ణా వెంచర్‌పై కేసులు వేసి ముడుపులు తీసుకొని కేసు వెనక్కి తీసుకుంది నిజం కాదా? ప్రకాష్‌నగర్‌లో గల గెటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌ల విలువలు పెంచడానికి సె ్పన్సర్ వద్ద నుండి తాడేపల్లి వరకు ఆక్రమణ తొలగింపు పేరుతో అవినీతికి పాల్పడింది నిజం కాదా? అని విమర్శలు గుప్పించారు.ఇప్పటం గ్రామంలో నామమాత్రపు పర్మిషన్‌తో 3కోట్ల రూపాయలు మట్టి దోపిడికి పాల్పడింద నిజం కాదా...గిరి ప్రదక్షిణ పేరుతో కొన్ని కోట్ల రూపాయల మట్టిని దోచుకెళ్ళింది నిజం కాదా...అని ఆరోపించారు.కాజా గ్రామంలో 20ఎకరాల్లో మట్టిని తవ్వించి రూ.10కోట్ల అవినీతికి పాల్పడ్డారు.గొడవర్రు భూభాగంలో



ఉన్న ఇసుకను కృష్ణా జిల్లా నుండి దోపిడి చేయించి కోట్ల రూపాయలను ముడుపులుగా తీసుకున్నారని ఆరోపించారు.గుండిమెడ గ్రామంలో ఇసుక దోపిడి,గడువు తీరినా వ్యవస్థలను అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయల అక్రమార్జనకు పాల్పడ్డారని ఆరోపించారు.ఆర్కే,తన అనుచరులు తవ్వే ఇసుక అక్రమ గుంతల్లో పడి అనేక మంది పిల్లలు చనిపోయారని వ్యాఖ్యానించారు.స్థానిక ఒక బిసి నాయకుడికి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టేందుకు కోట్లాది రూపాయలు ముడుపులు తీసుకున్నారు.ఇందులో ఆర్కే వాటా ఎంత? అని ప్రశ్నించారు.టిడ్కో గృహ మౌలిక సదుపాయాల పేరుతో బినామీ కాంట్రాక్టర్‌లను పెట్టి పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించకుండానే కోట్లు కొల్లగొట్టారు.మట్టి రోడ్ల పేరుతో ఉండవల్లి కొండవద్ద నుండి ఫ్రీగా మట్టి తెచ్చి బిల్లుల రూపంలో దోపిడి చేస్తున్న వ్యక్తి ఆర్కే అని ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆర్కేకు ప్రజాగ్రహం తప్పదని జోస్యం చెప్పారు.అక్రమ క్వారీల తవ్వకాలను ఆపకపోతే ప్రజా సంఘాలను కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.మీడియా సమావేశంలో మంగళగిరి పట్టణ టిడిపి ఉపాధ్యాక్షులు గోవాడ దుర్గారావు,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు,నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యరావు,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు,తదితరులు పాల్గొన్నారు.

# చిప్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

**గుంటూరు విద్య, జూన్ 14, ప్రభాతవార్త :**

చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల,ఎన్ఎస్ఎస్ యూనిట్,ఐపిఎస్ఎఫ్ చిప్స్ చాప్టర్ సంయుక్తంగా రమేష్ హాస్పటల్ వారి సహకారంతో ప్రపంచ రక్తదానం డే సందర్భంగా కాలేజీ అవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విధ్యాధర తెలియజేశారు.రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ విద్యాధర,డాక్టర్ రాయపాటి మమత,డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ,తదితరులు పర్యవేక్షించారు.శిబిరానికి 50మందికి పైగా విద్యార్థులు,15మంది అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,కార్యదర్శి డాక్టర్ సిఎస్ శ్రీనివాసు,కోశాధికారి డాక్టర్ ఆర్ గోపాలకృష్ణ,కళాశాల సిబ్బందిని అభినందించారు.

# మోహన్‌పై జరిగిన దాడి అమానుషం

## మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి,జూన్ 14, ప్రభాత వార్త :** ప్రకృతి సంపదను అడ్డగోలుగా దోచుస్తూ ప్రశ్నించే వారిపై దాడులు చేసే సంస్కృతికి తెగబడిన అధికార పార్టీ నాయకుల ఆగడాలను చుస్తూ ఊరుకోబోమని దళిత నాయకుడు మోహన్‌పై ఇటీవల జరిగిన దాడి అమానుషమని పోలీసులు ఈ అంశాన్ని హత్యాయత్నంగా కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. కొల్లిపర మండలం పిడపర్రు గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న అంశంపై బుధవారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిఎస్పీ కార్యాలయానికి వెళ్ళి ఈ విషయమై డిఎస్పీ



జనార్ధనరావుకు తమ వాదనను వినిపించారు. అనంతరం ఆలపాటి విలేఖర్లతో మాట్లాడుతూ వైసిపి నాయకులు అక్రమ మట్టి, బుసక, ఇసుక యద్దేచ్ఛగా దోచేస్తూ సిగ్గు, లజ్జ వదిలేశారని, సహజ సంపదను దోచేస్తున్నారని ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారని, ఈ సాంప్రదాయం సరైంది కాదన్నారు. ప్రశ్నించే వారిపై రౌడీయిజం, గుండాయిజంతో దాడులకు తెగబడటం ఏమిటన్నారు. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. దళిత టిడిపి నాయకుడు మోహన్‌పై జరిగిన దాడిని హత్యాయత్నంగా కేసు నమోదు చేయాలన్నారు. మట్టి త్రవ్వకాలకు అనుమతులు లేవని ప్రశ్నిస్తే ఇదే అంశాన్ని ప్రభుత్వం యంత్రాంగం దృష్టికి తీసుకువెళితే వారు చోద్యం చూస్తున్నారని అన్నారు. అక్రమాలపై సబ్ కలెక్టర్ అధికారులను హెచ్చరించినా అధికారులు లెక్కలేని తనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దాడి చేసిన నిందితులపై ఏదో ఒక సెక్షన్ కట్టి వెంటనే వదిలేసే లోపాయి కారి కేసులు కాకుండా కఠినమైన శిక్షలు పడే కేసులు అమలవ్వాసిన అవసరం ఉందన్నారు. ఇంత జరుగుతున్నా నేను లోకల్ అని చెప్పుకునే ఈ ప్రాంత శాసన సభ్యుడు తీరు అయోమయంగా ఉందన్నారు. ఎక్కడ ఉన్నాడో ఏం చేస్తున్నాడో తెలియని పరిస్థితి ఈ నియోజకవర్గానికి దాపురించిందని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరికి తెలిసే ఇష్టానుసారంగా దాడులు జరుగుతున్నాయన్నారు. అనుమతులు లేకుండా నియోజకవర్గంలో ఎక్కడైనా సరే ఇసుక, బుసక, మట్టి త్రవ్వకాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే టిడిపి ఆధ్వర్యంలో ప్రతిఘటిస్తామన్నారు. ప్రజల సంపదను కాపాడాల్సిన అవసరం అధికారులకు, ముఖ్యంగా పోలీసు యంత్రాంగానికి ఉందని అయితే నిబంధనలు అత్రికమించి ఇష్టారాజ్యంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆలపాటి ఆరోపించారు. ఇక నుంచి టిడిపి ఆధ్వర్యంలో ఇటువంటి దోపిడిలను ప్రతి ఘటించడమే కాకుండా వాటికి ఉపయోగించే వాహనాలను సైతం బయటకు రానివ్వమని ఆలపాటి హెచ్చరించారు. డిఎస్పీని కలసిన వారిలో కొల్లిపర తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక టిడిపి నాయకులు ఉన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలో కేజ్రీవాల్, డి. రాజా, కె. నారాయణ తదితరులు

# ఇక 'జగనన్న సురక్ష'

≫పూర్తయిందన్నారు.సచివాలయాల స్థాయిలోనే రిజిస్ట్రేషన్ సహా అన్ని రకాలు సేవలు వీరికి అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పని కుడా గ్రామ సచివాలయాల స్థాయిలో జరగాలన్నారు.రెండో దశ కింద మరో 2 వేల గ్రామాల్లో సెప్టెంబరు 30 కల్లా భూహక్కు పత్రాలు అందాలన్నారు.అక్టోబరు15 నుంచి ఇక్కడ రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు ప్రారంభం కావాలన్నారు.రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. మొత్తం సర్వే పూర్తయిన తరువాత చెల్లా చెదురు తొలగించి,పిచ్చి మొక్కలు ఏమైనా ఉంటే జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నింటిని తొలగించి,చివరగా రైతుల సమక్షంలోనే సర్వే రాళ్లు పాతాలన్నారు. క్షేత్రస్థాయిలో లక్ష్యాలు పెట్టకుని ఉపాధి హామీ పనులు చేపట్టాలన్నారు. కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లు,పీడీలు,ఎంపీడీఓలు ఇలా ప్రతి అధికారి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి,అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవినీతి నిరోధకానికి ఎసిబి 14400ను పేరుతో ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొని వస్తొన్నట్లు తెలిపారు.అధికారులు నిరంతరం ప్రజలకు దగ్గరగా ఉండి,వారి పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా జిల్లాలను పునర్ వ్యవస్థీకరణ వలన అనేక ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు కోసం సర్టిఫై చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను వైఎస్సార్ ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచేలా వ్యవసాయ శాఖ యాక్షన్ ప్లాన్ రూపొందించింది. తొలిసారి వాణిజ్య పంటలైన పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాల (నాన్ సబ్సిడీ)ను కూడా ఆర్బీకేల ద్వారా రైతులకు సరఫరా చేసేవాలన్నారు. ఖరీఫ్‌లో ప్రతి రైతుకు వారి గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు వంటి వాటిని ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాం. సేంద్రియ సాగును ప్రోత్సహించేలా ఆర్బీకేల ద్వారా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం.పంటలు వైవిధ్యం బారిన పడకుండా సాధ్యమైనంత త్వరగా సీజన్ ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నది ప్రభుత్వం సీజన్‌కు ముందుగానే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి వాటిని అందుబాటులో ఉంచే ఏర్పాటు చేస్తున్నాం.వైద్యం,ఆరోగ్యం. కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు అంకిత భావంతో నిర్వహించాలన్నారు. గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేటాయించిన నిధుల వినియోగంపై పూర్తి దృష్టిని కేంద్రీక రించాలన్నారు. ఈ - క్రాపింగ్ జాబితాలు ప్రతి సచివాలయంలో ప్రదర్శించాలన్నారు.సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలు వచ్చే నెలలో అందించాలన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.10,200కోట్లు ఖర్చు చేసామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,810కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.జిల్లాల పోలీసు కార్యాలయాల్లో ప్రత్యేక డిజిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి కళాశాలలోను ఎసిబి టోల్ ఫ్రీనెంబరు ప్రదర్శించాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీపై కలెక్టర్లు సమీక్ష చేయాలన్నారు, ఎక్కడైనా సరిపడా లేకున్నా,ఇబ్బంది ఉన్న వస్తువుల బాగోలేకున్నా, వెంటనే సమాచారం తెప్పించుకోవాలన్నారు. నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న పాఠశాలల్లోనే తరగతి గదుల్లో ఆతాకరగత, ఆపైబడ్డ క్లాసులకు సంబంధించి తరగతి గదుల్లో జూలై 12 కల్లా,ఐఎఫ్పీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలన్నారు.



ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో రక్తదానం చేస్తున్న భద్రతా సిబ్బంది

# ఉచిత వైద్యం

≫ యన్నారు.ఏ ఆస్పత్రి ఫలానా పోస్టు ఖాళీ అనే మాట రానివ్వడం లేదన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ మైలవరం ఆస్పత్రిని 30 పడకల నుంచి 50 పడకలకు విస్త రించి,ఆధునీక వసతులు వైద్యసేవలు అందుబాటు లోకి తీసుకుని వచ్చామన్నారు.అన్ని అత్యాధునీక వైద్య సేవలు,పరీక్షలు ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు.ఏపీయుపి డైరెక్టరేట్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం. సుహాసిని, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జె,సుమన్, మైలవరం జెడ్పీటీసీ సభ్యులు ఎస్,తిరుపతిరావు, రెడ్డిగూడెం జడ్పీటీసీ సభ్యులు విజయభాస్కరరెడ్డి, ఆసుపత్రి కమిటీ అధ్యక్షులు నాగులూరి అజాద్, మైలవరం సర్పంచ్ మంజు భార్గవి, మైలవరం ఎంపీపీ ఐ.ప్రసన్న రాణి, జి.కొండూరు ఎంపీపీ వేముల కొండలక్ష్మి దుర్గమ్మ, డీసీహెచ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'కబాలి' నిర్మాత

≫ జిల్లా బోనకల్ మండలానికి చెందిన ఎస్‌కెపి చౌదరి బిటెక్ పూర్తిచేసి కొంతకాలం మహారాష్ట్రలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో ఆపరేషన్స్ డైరెక్టర్‌గా పనిచేశాడు. 2016లో ఈ ఉద్యోగానికి రాజీనామా చేసి సినీ రంగంలో దిగాడు. తెలుగుతో పాటు తమిళ సినీ రంగంలో పలు సినిమాలకు ఇతను డిస్ట్రిబ్యూటర్‌గా వున్నాడు. రజనీకాంత్ నటించిన కబాలి సినిమాతో పాటు పవన్ కళ్యాణ్ నటించిన సర్దార్ గబ్బర్ సింగ్, మహేష్ బాబు, వెంకటేష్ నటించిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె పువ్వు, అర్జున్ సురవరం సహా మరో రెండు సినిమాలకు ఇతను డిస్ట్రిబ్యూటర్‌గా వున్నాడు. ఈ క్రమంలో సినీ రంగంలో ప్రముఖులతో చౌదరికి పరిచయాలు ఏర్పడ్డాయి. అయితే తాను డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేసిన సినిమాలు ఆశించిన స్థాయిలో లాభాలు తెచ్చిపెట్టక పోవడంతో ఇతను గోవాకు మకాం మార్చి అక్కడ ఓహెచ్ఎం క్లబ్ పేరిట ఓపబ్‌ను స్థాపించి దీనికేంద్రంగా మాదక ద్రవ్యాల సరఫరా ప్రారంభించాడు. ఈ క్రమంలో నైజీరియాకు చెందిన పెటిట్ ఇబుజర్ అలియాస్ గాబ్రియల్ అనే వాంటెడ్ నేరగాడితో పరిచయం ఏర్పడి మాదక ద్రవ్యాల సరఫరాలో రాటుదేలాడు. గోవాలోని తన క్లబ్‌కు టాలీవుడ్‌తో పాటు తమిళ రంగానికి చెందిన ప్రముఖులను రప్పించి వారికి డ్రగ్స్‌ను అందించేవాడు. అయితే గోవాలోని ఇతని పబ్‌లో కూడా ఊహించినంతగా కస్టమర్లు రాకపోవడంతో చౌదరి తన మకాంను గత ఏప్రిల్ నెలలో హైదరాబాద్‌కు మార్చాడు. గోవా నుంచి హైదరాబాద్‌కు వచ్చే సమయంలో చౌదరి గాబ్రియల్ నుంచి వంద ప్యాకెట్ల కొకైన్ ఖరీదు చేశాడు. ఇందులో పదింటిని చౌదరి వాడగా మిగతా 90 ప్యాకెట్లు (పిటిలో 82.75) తన వద్ద వుంచుకుని సినీ రంగంలో ప్రముఖులకు అమ్మేందుకు యత్నించసాగాడు. కాగా చౌదరి గోల్ మాల్ కార్యకలాపాలపై నిఘా వుంచిన మాదాపూర్ ఎస్ఓటి పోలీసులతో పాటు రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం ఉదయం రాజేంద్రనగర్ పరిధిలోని కిస్మత్‌పూర్ వద్ద కాపుకాశారు. ఈ సమయంలో చౌదరి బెంజ్ కారు (నంబర్ డిఎల్ 2సిఎబి 503)లో రాగా పోలీసులు అడ్డగించి కారును సోదాచేయగా 90 ప్యాకెట్ల కొకైన్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లు, రెండు లక్షల ఐదు వేల రూపాయల నగదు లభ్యమయ్యింది. పట్టుబడ్డ సామగ్రి విలువ 78 లక్షల 50 వేల రూపాయలు వుంటుందని తేలింది. నిందితుడిపై మాదకద్రవ్యాల చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు.

# పవన్‌కు, ఆయన పార్టీకి సొంత అజెండా లేదు: సజ్జల

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్‌కు,ఆయన పార్టీకి సొంత అజెండా లేదని, ఆయన ఎన్ని కబుర్లు చెప్పినా చంద్రబాబు కోసమే పనిచేస్తున్నాడని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. విశాఖలో అమిత్‌షా అనాలోచితంగా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేసారన్నారు.బిజెపి ముసుగు కప్పుకున్న టీడీపీ అంతర్గత నేతల రాసిచ్చిన స్క్రిప్ట్ ఆయన చదివారన్నారు. దేశంలో ఏపీ అంతర్భాగం కాదన్నట్లుగా అమిత్‌షా మాట్లాడారన్నారు.స్క్రిప్ట్‌లో ఏముందో కుడా తెలుసుకోకుండా అమిత్‌షా మాట్లాడారని స్పష్టమవుతుందన్నారు. బుధవారం బిసి విభాగం సదస్సులో సజ్జల పాల్గొన్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసిల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఎన్నికలకు ముందే బిసి డిక్లరేషన్ సీఎం జగన్ చేస్తే కుమిర్చులు చేసిన నేతలు ఇప్పుడు అసూయతో కుళ్ళుకుంటున్నారన్నారు.పాలనలో సహా బీసీలకు అత్యంత ప్రాధాన్యతను సీఎం జగన్ ఇస్తున్నారని. జనసేన పవన్ కళ్యాణ్ ఓట్ల చీలికపై ఆలోచనలతో రాజకీయాలు చేయడం లేదన్నారు.పవన్ వాయిదా వేసుకుంటూ యాత్రలు చేయడం సరికాదన్నారు. గతరెండుసార్లు పవన్,చంద్రబాబులను మేసాం న్నారు. ఇప్పుడు మరో సారి పవన్ చంద్రబాబు కోసమే పనిచేస్తున్నారన్నారు.వెనుకబడిన కులాలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేయూతను అందిస్తోందన్నారు.సామాజిక న్యాయం అమలు కాకపోతే సమాజానికి మంచిది కాదన్నారు. ఎప్పటికైనా తిరుగుబాటు వస్తుందన్నారు.అందరి చేతుల్లో అధికారం ఉండాలనే దిశగానే సీఎం జగన్ అడుగులు వేసారన్నారు.రాబోయే ఐదారేళ్ళలో ఎంతో మార్పు వస్తుందన్నారు.కాలం మారుతుం దన్నారు.

# అగ్రికల్చర్‌లో 89.65%

≫ యణ 53 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించారు మొత్తం ఫలితాల్లో బాలికలే ఎక్కువ ఉత్తీర్ణత సాధించారు.అయితే మొదటి పది ర్యాంకులను బాలురే సాధించారు. ఫలితాలు విడుదల చేసిన అనంతరం మంత్రిబొత్స మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది మార్చిలో ఏపీఈఏపీసెట్‌కు నోటిఫికేషన్ ఇచ్చామని, ఈ పరీక్షకు 3,39,739 మంది హాజరయ్యారని తెలిపారు.ఇందులో ఇంజినీరింగ్‌కు 2.38 లక్షల మంది దరఖాస్తు చేసారన్నారు.అగ్రికల్చర్, ఫార్మసీలకు 1,00,559 మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇంజినీరింగ్‌కు మే 17 నుంచి 19 వరకు అదే విధంగా అగ్రికల్చర్‌కు మే 28,29వ తేదీల్లో పరీక్షలు జోన్లుగా విభజించి 136 సెంటర్లలో పరీక్షలు నిర్వహించామన్నారు. ఇంజినీరింగ్‌కు సంబంధించి 2,24,724 మంది, అగ్రికల్చర్‌లో 90,574 మంది మొత్తంగా 94శాతం మంది పరీక్షలు రాసారని తెలిపారు. ఈఏపీసెట్‌కు సంబంధించి ఇంజినీరింగ్ విభాగంలో ఉమేశ్ వరుణ్ (నందిగామ) మొదటి స్థానంలో నిలవగా, అభినవ్ చౌదరి(హైదరాబాద్), రెండో స్థానంలో మరో సాయి దుర్గారెడ్డి(కుర్నూల్), మూడో ర్యాంకు బాబు సుజన్‌రెడ్డి (తిరుపతి), నాలుగో ర్యాంకు వెంకట యుగేశ్(రాజంపేట) ఐదో స్థానం దక్కించుకున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీల్లో సత్యరాజ జశ్వంత్( కాతేరు) మొదటి ర్యాంకు సాధించగా, వరుణ్ చక్రవర్తి (శ్రీకాకుళం) రెండోర్యాంకు, రాజ్‌కుమార (సికింద్రా బాద్) మూడో ర్యాంకు, సాయి అభినవ్(చిత్తూరు) నాలుగో ర్యాంకు, కార్తికేయరెడ్డి(తెనాలి) ఐదో ర్యాంకు వచ్చాయి



# డెక్కన్ క్రానికల్ అధినేత టి. వెంట్రామిరెడ్డి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** మనీ లాండరింగ్ కేసులో డెక్కన్ క్రానికల్ అధినేత తిక్కవరపు వెంకట్రామిరెడ్డి సహా పికె మణి అయ్యర్, ఉామెన్ అనే వ్యక్తులను ఈడీ అధికారులు బుధవారం అరెస్టు చేశారు. పలు జాతీయ బ్యాంకుల నుంచి 8800 కోట్ల రూపాయల రుణం తీసుకున్న వెంకట్రామిరెడ్డి వాటిని తిరిగి చెల్లించడంలో విఫలం కావడంతో పాటు ఆ నిధులను దారి మళ్లించినట్లు ఇడి గుర్తించింది. దీనిపై గతంలోనే సిబిఐ కేసు నమోదు చేయగా ఆ కేసు నేపథ్యంలో రంగంలోదిగిన ఇడి అధికారులు బ్యాంకుల నుంచి తీసుకున్న నిధులను మనీ లాండరింగ్‌కు దారి మళ్లించినట్లు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఉదయం ఇడి అధికారులు వెంకట్రామిరెడ్డితో పాటు ఆయన సన్నిహితులు పికె మణి అయ్యర్, ఉామెన్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# మృత్యు ఒడికి

≫ పహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నిర్మల అనే మహిళకు గాయాలవడంతో ఆమెను భద్రాచలం ఆసుపత్రిలో చేర్పించారు. మిగిలిన ముగ్గురు పెద్దలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నలుగురు చిన్నారులకు గాయాలవడంతో వారిని చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ప్రదీప్(10), సందీప్(12) చికిత్స పొందుతూ మృతి చెందారు. సంఘటన స్థలానికి ఎస్ఐ చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 253481
2nd Prize Rs.7000/- 43517
3rd Prize Rs.3500/-
01944 07514 37046 38189 50967
60975 62237 70051 70359 77769
4th Prize Rs.200/-
0344 1123 2129 2867 3512 3682 4611
5521 7166 9976
5th Prize Rs.100/-
0239 0594 3078 4753 6221 7361 7573
8220 8440 9105
6th Prize Rs.50/-
0019 2075 3610 4902 5746 7682 8975
0334 2084 3634 4965 5770 7687 9038
0503 2096 3712 4969 5808 7783 9081
0631 2265 3787 5082 6033 8085 9175
0820 2427 3790 5241 6060 8100 9264
0881 2689 3850 5255 6082 8103 9532
0940 2705 3860 5280 6195 8143 9561
1043 2905 4133 5307 6309 8167 9764
1318 2934 4176 5381 6430 8202 9821
1358 3044 4313 5421 6538 8234 9907
1406 3119 4437 5440 6710 8267
1518 3128 4538 5452 6752 8457
1537 3310 4615 5462 7400 8496
1728 3374 4665 5509 7416 8673
1900 3515 4724 5518 7667 8789

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 468534
2nd Prize Rs.7000/- 77593
3rd Prize Rs.3500/-
12333 19895 32160 34990 39196
46559 65292 70516 79053 98065
4th Prize Rs.200/-
1572 1817 4192 5540 6156 6157 6188
6770 8254 8406
5th Prize Rs.100/-
2427 3258 5028 5822 6667 8550 8672
8724 9032 9179
6th Prize Rs.50/-
0016 1826 2970 4461 6298 8117 9403
0068 1841 2994 4534 6313 8128 9415
0268 1861 3079 4801 6565 8382 9517
0278 2004 3278 4893 6631 8508 9550
0448 2050 3539 5017 6870 8573 9731
0602 2082 3645 5156 6902 8628 9816
0752 2100 3714 5418 6920 8780 9907
0764 2263 3757 5479 6972 8978 9910
0769 2295 3937 5766 7000 9052 9963
1003 2487 4100 5819 7005 9103 9982
1110 2594 4103 6013 7100 9137
1491 2612 4155 6043 7333 9217
1691 2754 4198 6081 7456 9305
1720 2756 4223 6097 7584 9353
1731 2851 4356 6154 7725 9386

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 599826
2nd Prize Rs.7000/- 18235
3rd Prize Rs.3500/-
11422 27797 40652 53850 69480
71033 79905 84871 88123 90907
4th Prize Rs.200/-
1169 3143 3400 3403 4263 4551 5545
8398 8721 8819
5th Prize Rs.100/-
0015 0248 0417 0951 1127 1706 2332
3417 8433 8750
6th Prize Rs.50/-
0089 2039 3103 3981 5482 7158 9216
0363 2075 3259 4131 5642 7462 9217
0375 2164 3324 4168 5736 7573 9388
0529 2256 3407 4648 5947 7624 9507
0587 2369 3436 4692 6102 7709 9574
0615 2469 3536 4808 6121 7755 9751
0666 2584 3544 5036 6239 8259 9804
0910 2602 3565 5116 6472 8303 9815
0996 2642 3594 5190 6581 8407 9927
1031 2794 3596 5198 6619 8416 9987
1483 2822 3616 5319 6709 8527
1713 2874 3683 5367 6752 8868
1841 3057 3707 5399 6845 8903
1994 3077 3871 5409 6869 9019
2033 3086 3966 5412 7137 9075

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 574872
2nd Prize Rs.7000/- 31126
3rd Prize Rs.3500/-
04458 18019 31074 61289 61804
66989 74600 85584 86420 99219
4th Prize Rs.200/-
0862 1775 1779 2919 3043 3431 5782
6544 6777 9226
5th Prize Rs.100/-
0507 2069 3413 4039 4312 5242 5601
6417 8259 9809
6th Prize Rs.50/-
0097 2149 3360 4983 6737 7652 9201
0197 2201 3378 5177 6769 7693 9306
0239 2404 3428 5203 6773 7694 9458
0400 2438 3610 5567 6836 7891 9546
0505 2459 3673 5700 6882 8047 9688
0683 2528 3707 5832 6896 8161 9696
0687 2696 3876 5958 6970 8208 9755
0936 2736 3997 5970 6983 8223 9859
1017 2804 4214 6054 7058 8299 9887
1374 2810 4391 6101 7140 8306 9950
1579 2887 4582 6127 7192 8476
1805 3002 4589 6249 7297 8623
1847 3192 4677 6393 7386 8646
1941 3219 4829 6670 7424 8703
2032 3268 4881 6705 7534 8830

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 828125
2nd Prize Rs.7000/- 19506
3rd Prize Rs.3500/-
40965 57797 64429 64648 81685
81717 82830 83225 87406 88089
4th Prize Rs.200/-
0175 3181 3616 4006 4289 4915 5812
7713 8857 9192
5th Prize Rs.100/-
1815 1840 4766 4818 5372 6371 6433
6771 7975 8698
6th Prize Rs.50/-
0072 1979 3844 4784 5821 7897 9444
0077 2112 4020 4813 5828 8176 9452
0165 2142 4047 4938 6142 8184 9470
0481 2384 4104 4943 6307 8263 9498
0527 2471 4129 4951 6358 8289 9517
0730 2480 4130 4974 6718 8739 9624
0745 2733 4224 5044 6825 8740 9749
0832 2926 4280 5174 7016 8762 9824
0888 3195 4311 5210 7077 8813 9844
0992 3228 4364 5226 7121 8985 9865
1028 3266 4475 5254 7309 9010
1226 3328 4524 5368 7314 9099
1535 3404 4525 5492 7485 9106
1886 3680 4602 5765 7496 9187
1974 3736 4693 5795 7506 9376

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 328797
2nd Prize Rs.7000/- 76193
3rd Prize Rs.3500/-
17540 20870 38139 40788 42512
64946 75628 89542 94621 98821
4th Prize Rs.200/-
0655 3521 3918 4703 7158 7441 7534
9838 9866 9911
5th Prize Rs.100/-
0392 0988 2562 2923 4050 4930 5814
7574 9224 9338
6th Prize Rs.50/-
0058 1444 3128 4992 6561 8026 9375
0186 1456 3515 4998 6596 8105 9395
0243 1525 3647 5002 6664 8126 9493
0323 1538 3668 5251 6752 8201 9503
0466 1760 3749 5334 6761 8345 9543
0506 1887 3847 5420 6820 8458 9679
0592 2312 3922 5426 7052 8514 9740
0800 2355 3934 5466 7080 8877 9809
0883 2501 4003 5473 7104 9071 9848
0890 2630 4102 5476 7180 9075 9984
1212 2666 4608 5679 7269 9181
1227 2741 4611 6113 7279 9186
1251 2894 4685 6234 7307 9217
1394 3061 4696 6302 7439 9242
1411 3102 4875 6356 7912 9322

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 353483
2nd Prize Rs.7000/- 96346
3rd Prize Rs.3500/-
06260 29359 39288 48603 56214
60259 77131 90087 90840 91099
4th Prize Rs.200/-
2282 2283 2316 2464 3125 4329 4937
7872 8720 9398
5th Prize Rs.100/-
0213 0738 1167 2099 3201 6306 6556
7917 8631 9783
6th Prize Rs.50/-
0009 1926 3322 5384 6807 8539 9441
0160 1987 3333 5487 7088 8577 9444
0212 2023 3423 5508 7117 8586 9507
0791 2225 3682 5524 7269 8593 9594
0842 2256 3687 5641 7432 8649 9595
0883 2474 3701 5703 7441 8746 9637
0895 2563 3725 5785 7685 8814 9788
0939 2589 3803 5794 8030 8873 9790
0964 2629 4008 6126 8073 8959 9882
1168 2882 4225 6128 8124 8988 9895
1302 2975 4550 6172 8137 9014
1342 3005 4602 6594 8259 9249
1463 3016 4816 6612 8384 9339
1505 3097 5082 6719 8458 9362
1878 3245 5231 6769 8517 9403

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 637959
2nd Prize Rs.7000/- 97757
3rd Prize Rs.3500/-
10557 16021 17179 27678 30805
38328 41157 52840 82290 98090
4th Prize Rs.200/-
0898 2025 2085 2405 3848 5297 5566
6653 7277 8189
5th Prize Rs.100/-
1347 1782 2013 3015 3179 4520 8747
8836 9138 9233
6th Prize Rs.50/-
0229 1394 2771 4195 5885 7173 8976
0241 1423 2877 4433 5966 7189 9053
0281 1574 3079 4571 6059 7252 9073
0470 1599 3137 4603 6085 7269 9117
0476 1619 3167 4631 6298 7458 9151
0587 1632 3324 4662 6402 7510 9198
0599 1918 3330 4799 6415 7564 9343
0673 2006 3333 4871 6430 7792 9548
0705 2017 3384 5237 6431 8046 9763
0729 2105 3443 5423 6441 8047 9818
0969 2173 3716 5557 6537 8073
1224 2278 3763 5631 6576 8587
1233 2412 3787 5641 6727 8597
1255 2636 3851 5671 7051 8712
1259 2767 4016 5751 7122 8859

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 429425
2nd Prize Rs.7000/- 65397
3rd Prize Rs.3500/-
00040 07290 15381 23554 29754
35637 44912 55705 57763 98135
4th Prize Rs.200/-
2460 2622 2819 4328 5220 6024 6305
6736 8137 8367
5th Prize Rs.100/-
1973 2488 3540 4489 4708 6652 6920
7405 7550 9375
6th Prize Rs.50/-
0033 1819 3208 4781 6072 7906 9217
0134 1840 3279 4840 6095 7972 9235
0329 2285 3401 5050 6117 8200 9310
0410 2289 3622 5064 6241 8277 9312
0572 2314 3663 5201 6450 8301 9381
0713 2535 3714 5326 6725 8397 9673
0837 2561 3738 5396 6741 8473 9683
0842 2568 3883 5481 6802 8494 9794
1113 2700 3934 5515 6821 8550 9869
1147 2897 4298 5565 7088 8959 9984
1149 2931 4355 5581 7223 8961
1234 3050 4406 5655 7307 9000
1384 3082 4495 5915 7694 9048
1576 3128 4681 5943 7802 9186
1639 3155 4770 6007 7869 9210

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 984301
2nd Prize Rs.7000/- 75638
3rd Prize Rs.3500/-
02942 08700 12003 13714 17032
18001 41845 64011 89637 98972
4th Prize Rs.200/-
0420 2665 3343 3645 4103 6342 8151
8188 9581 9618
5th Prize Rs.100/-
1403 2440 2859 2912 3255 4549 6558
8244 8797 9419
6th Prize Rs.50/-
0054 1528 2646 4209 6210 7893 8942
0065 1687 2703 4333 6256 7978 8944
0211 1719 2753 4394 6341 8011 9042
0309 1796 2945 4452 6353 8018 9244
0386 1804 3026 4542 6399 8212 9372
0474 1858 3128 4562 6424 8292 9612
0494 1874 3164 4579 6428 8332 9747
0719 1883 3286 4612 6894 8347 9854
0760 1940 3287 4707 6938 8428 9855
0792 2022 3655 4758 6970 8596 9899
0946 2044 3902 4967 7006 8666
1011 2146 3915 5276 7122 8691
1040 2166 3934 5778 7135 8709
1256 2363 3967 5995 7445 8722
1494 2366 4030 6140 7813 8764

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:14/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 139726
2nd Prize Rs.7000/- 85132
3rd Prize Rs.3500/-
17789 39311 41603 52501 63569
63906 74242 74628 85717 96873
4th Prize Rs.200/-
0126 2832 4341 4484 4765 6868 8973
9515 9741 9809
5th Prize Rs.100/-
1349 2026 2974 2996 4565 6278 6456
7675 7766 9136
6th Prize Rs.50/-
0180 1334 2984 4806 5973 7799 9001
0256 1382 3087 4899 5981 7887 9427
0382 1582 3189 5060 6129 7921 9585
0421 1885 3234 5273 6144 8053 9700
0446 1888 3253 5314 6375 8054 9701
0452 2010 3264 5382 6385 8088 9708
0496 2254 3298 5417 6414 8194 9800
0559 2288 3300 5450 6720 8235 9879
0587 2365 3447 5454 6750 8283 9939
0597 2485 3675 5556 6797 8310 9982
0622 2667 4047 5570 6884 8472
1013 2799 4063 5649 7011 8511
1083 2931 4210 5763 7258 8583
1161 2959 4250 5793 7396 8735
1207 2980 4625 5797 7450 8744

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 816850
2nd Prize Rs.7000/- 73441
3rd Prize Rs.3500/-
16282 27215 38368 49414 51159
62388 62967 73986 84544 95285
4th Prize Rs.200/-
0521 1562 1710 2286 3114 5129 5376
5592 8733 8911
5th Prize Rs.100/-
0811 2185 2922 3489 3809 4487 5458
5843 8674 9332
6th Prize Rs.50/-
0016 1705 2982 4853 6288 7693 9232
0207 1803 3123 5034 6343 7815 9407
0310 1882 3229 5072 6362 7855 9453
0315 2141 3603 5082 6375 7889 9461
0515 2152 3664 5171 6461 7954 9713
0801 2157 3688 5234 6493 7955 9718
0974 2217 3721 5252 6511 7977 9777
1004 2539 3777 5488 6559 8036 9808
1028 2622 3795 5538 6814 8543 9885
1041 2631 3839 5657 6985 8656 9908
1055 2663 3966 5706 6999 8737
1246 2732 4335 5746 7216 8868
1247 2792 4495 5790 7336 9106
1467 2832 4648 6067 7518 9153
1653 2864 4766 6173 7565 9158

# భూస్థాపితం చేస్తాం

≫ చేశారు. చిత్రగుప్తుడిలా తాను అన్ని లెక్కలు రాస్తున్నానని తప్పుడు పనులు, కేసులు పెట్టే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చివరకు 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా 9ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన తనకు కూడా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కుప్పంలో సొంత ఇల్లు కట్టుకునేందుకు పర్మిషన్ ఇవ్వరా? అని ఆగ్రహించారు. రాష్ట్రం సిఎం జగన్‌రెడ్డి తాత జాగీరు కాదని 5 కోట్ల మంది ప్రజలది అని పేర్కొన్నారు. అసలు తాను అనుకుని ఉంటే సిఎం జగన్ తిరిగేవారా అని ప్రశ్నించారు.

**యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తా :**

రాష్ట్రంలో టిడిపి అధికారంలో వస్తే యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించారు. గతంలో తాను సిఎంగా ఉన్నపుడు ఐటి రంగంలో 9లక్షల ఉద్యోగాలు కల్పించానన్నారు. అధికారంలో వస్తే యువతకు నిరుద్యోగ భృతిగా 3వేలు చెల్లిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తే తప్ప యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో తాను ఇచ్చిన నిరుద్యోగ భృతిని ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. గత నెలలో రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రకటించామన్నారు. అధికారంలో వస్తే వెనుకబడిన వర్గాలవారి కోసం కమీషన్ ఏర్పాటుచేస్తానన్నారు. సంపద సృష్టించే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పిల్లలను బాగా చదివించే బాధ్యత తనది అన్నారు. 18-59 ఏళ్లలోపు మహిళలు,యువతులకు ప్రతినెలా 1500లు ఇస్తామని, తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15వేలు అందిస్తామని పేర్కొన్నారు. అమ్మఒడి పేరిట వైఎస్సార్సీ ప్రభుత్వం దగా చేసిందన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు గోపీనాథ్, గాజుల ఖాదర్ బాషా, నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాత్ర మొదలుపెట్టిన పవన్

≫ తరం అనివేటి మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. దేవస్థానం ఏసి రమేష్‌బాబు ఏపిఆర్ఓ లక్ష్మీ నారాయణ స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పవన్ కల్యాణ్ అతిథి గృహంలోకి చేరుకున్నారు. పవన్ కల్యాణ్ రాకతో మంగళవారం రాత్రి నుండి కార్యకర్తలు, అభిమానులు, జన సైనికులు రత్నగిరి కొండపైకి చేరుకున్నారు. ఆయన వెంట నాదెండ్ల మనోహర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ , జిల్లా నాయకులు ఉన్నారు. పవన్ కల్యాణ్‌ను చూసేందుకు ఉత్సాహం చూపుతూ సిఎం పవన్ అంటూ నినాదాలు చేశారు. ఏ వైపు చూసినా జన సైనికుల ప్రవాహంతో రత్నగిరి కిక్కిరిసింది. అడుగు తీసి అడుగేయడానికి ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. పవన్ కల్యాణ్ కదలికలను ఫోన్లలో చిత్రీకరించేందుకు అభిమానులు, వీర మహిళలు, జన సైనికులు పోటీ పడ్డారు.

**తొలి పావంచాల నుండి విజయయాత్రకు శ్రీకారం..**

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి విజయ యాత్ర అన్నవరం సత్యదేవుని తొలి పావంచాల వద్ద నుండి ప్రారంభించారు. జనసేన యాత్ర నిమిత్తం ప్రత్యేకంగా రూపొందించిన వారాహి వాహనం కొండ దిగువనే నిలిపివేశారు. వాహనం పెద్దదిగా ఉండటంతో రత్నగిరి పైకి తీసుకురావడం కష్టంగా ఉంటుందని భావించి కొండ దిగువన గల ప్రైవేట్ స్కూల్ ఆవరణలో నిలిపివేశారు. సాయంత్రం కొండ దిగువన గల స్వామి తొలి పావంచాల వద్ద వాహనానికి పూజలు నిర్వహించి అనంతరం వారాహి విజయ యాత్రకు శ్రీకారం చుట్టారు. వాహనాన్ని చూసేందుకు వాహనంతో ఫోటోలు తీసుకునేందుకు జన సైనికులు అభిమానులు అత్యంత ఉత్సాహం చూపారు.

**విప్లవ తార చేగువేరా:పవన్**

బానిస సంకెళ్లను తెంచి ఆలోచనలకు భౌగోళిక హద్దులు ఉండవు అని నిరూపించిన విప్లవ యోధుడు చేగువేరా జనసేనకు స్ఫూర్తి అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం సత్యదేవుని దర్శనానంతరం పత్రికా ప్రకటన విడుదల చేశారు. విశ్వ మానవుడిగా నీవు మారితే సమస్త మానవాళి ఆక్రందంలో నీకు వినిపిస్తాయి అంటూ క్యూబా విప్లవ యోధుడు చేగువేరా పేర్కొన్నారని అన్నారు. అర్జెంటీనా దేశంలో పుట్టి క్యూబా దేశంలో బానిసత్వం నీడలో మగ్గిపోతున్న పీడిత ప్రజల పక్షాన గెరిల్లా పోరాటం చేసి తుదికు బొలివియా పోరాటంలో వీరమరణం పొందిన చేగువేరా స్ఫూర్తి సదా స్ఫూర్తిదాయకమని, ఆయనలోని యోధుడిని నేను ప్రత్యేకంగా అభిమానిస్తానన్నారు. చేగువేరా జయంతి వేడుక నేడు జనసేన వారాహి విజయ యాత్రను మొదలు పెట్టడం యాదృచ్ఛికంగా ప్రజా పోరాటాల్లో జనసేన పార్టీకి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన జయంతి సందర్భంగా పార్టీ తరుపున నివాళులర్పించారు.

## వారం - వర్జ్యం

15-6-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
ద్వాదశి ఉ.09-03; భరణి మ.03-01
వర్జ్యం రా.03-08 ల 04-45
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** ఆకస్మికంగా కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కర్కాటకం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కన్య:** వృత్తి వ్యాపారాల్లో వున్నవారికి బాగుంటుంది. స్త్రీలకు శుభ యోగం.

**తుల:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు న్నాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.


**ధనుస్సు:** ప్రతికూల వాతావరణం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కుంభం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారుల మధ్య మనస్పర్థలకు అవకాశం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# టోరీబోవీ మృతిపై వీడిన సస్పెన్స్

**ఫ్లోరిడా:** అమెరికన్‌స్ప్రింటర్, లాంగ్ జంపర్, ఒలింపిక్ పతకాల విజేత టోరీ బోవీ మృతిపై అనుమానాలు పెరుగుతున్నాయి. గత మేనెలలో తన ఇంట్లోనే విగతజీవిగా పడి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆమె మృతికి సంబంధించిన పోస్టుమార్టంనివేదికలో విస్తుపోయే నిజాలు వెల్లడి అయ్యాయి. ఆసమయానికి ఆమె ఎనిమిది నెలల గర్భవతి అని ప్రసవ వేదన సమస్యలతోనే మృతిచెందినట్లు తేలింది. ఒక్కసారిగా బిపి పెరగడంతోనే ప్రాణాలు కోల్పోయినట్లు నివేదిక వెల్లడించింది. గర్భధారణ సమయంలో తలెత్తే శ్వాసకోశ సమస్యలు పురిటినొప్పులు, అధిక రక్తపోటు వల్ల టోరీ బోవీ మృతిచెందిందని అధికారులు తెలిపారు. టోరీబోవీ తనకు తానుగా ఏదో చేసుకుందున్న ప్రచారం హోరెత్తింది. ఇపుడు నిజం తెలిసిందని, ప్రచారంచేసినవారు క్షమాపణలు చెపుతారని ఆశిస్తున్నట్లు ఆమెప్రతినిధి కింబర్లే హోలాండ్ తెలిపింది.

ఫ్లోరిడాలోని ఒర్లాండోలో నివసించే 32 ఏళ్ల టోరీ బోవీ కొన్నిరోజులుగా కనిపించడంలేదు. దీనితో అధికారులు అథ్లెట్ ఇంటికి వెళ్లగా ఆమె విగతజీవిగా కనిపించింది. ఆమెది సహజమరణమే అయి ఉండచ్చని అధికారులుసైతం ఏకీభవించారు. టోరీ మృతిపట్ల ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ బాచ్, తోటిఒలింపిక్ చాంపియన్లు అథ్లెట్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. 2016లో జరిగిన రియో ఒలింపిక్‌గేమ్స్‌లో టోరీ బోవీ మూడు పతకాలు గెలిచింది.

## అథ్లెటిక్స్ సెలక్షన్ కమిటీ చీఫ్ రాజీనామా

**న్యూఢిల్లీ:** భారత్ అథ్లెటిక్స్ సమాఖ్య సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌పదవికి గుర్‌బచన్‌సింగ్ రణ్‌ధావా రాజీనామాచేసారు. 18 ఏళ్లుగా ఈపదవిలో ఉన్న ఆయన వయసు భారం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. 84 ఏళ్ల రణధావా 1962 ఆసియా క్రీడల్లో డెకాథ్లాన్‌లో స్వర్ణపతకం నెగ్గారు. 1964 టోక్యోఒలింపిక్స్‌లో 110 మీటర్ల హర్డిల్స్‌లో ఐదోస్థానంలో నిలిచాడు. వయసు పైబడటంతో వందశాతం నాబాధ్యతలునిర్వహించలేకపోతున్నట్లు చెప్పారు. అందుకే తన పదవికి రాజీనామాచేస్తున్నట్లు తెలిపారు. భారత అథ్లెటిక్స్‌కు మంచిరోజులు వచ్చాయి. నీరజ్‌చోప్రారూపంలో మనకు ఒక ఒలింపిక్ ఛాంపియన్ లభించాడని రణ్‌ధావా అన్నాడు. 1964 టోక్యోఒలింపిక్స్‌లో భారత బృందానికి పతాకధారిగా వ్యవహరించిన రణ్‌ధావాకు 1961లో అర్జున అవార్డు 2015లో పద్మశ్రీ పురస్కారం లభించాయి.

# హెడ్‌కోచ్ ద్రావిడ్‌కు గండం?

### పరిశీలనలో ఐదుగురి పేర్లు




**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా ఘోరపరాజయం తర్వాత జట్టులోమార్పులు తప్పవన్న అంచనాలు పెరిగాయి. ఆటగాళ్లతోపాటు సహా యక సిబ్బందిని కూడా బిసిసిఐ మార్చే అవకాశం ఉంది. ముఖ్యంగా హెడ్‌కోచ్‌పదవినుంచి రాహుల్‌ద్రవిడ్‌ను తప్పిస్తారన్న ప్రచారం పెరిగింది. అండర్19 కోచ్‌గా రెండుప్రపంచకప్‌లు అందించిన రాహుల్ ద్రవిడ్‌పై బిసిసిఐ భారీ ఆశలు పెట్టుకుంది. కానీ 2021 నవంబరులో టీమిండియా హెడ్‌కోచ్‌గాబాధ్యతలుచేపట్టిన ద్రావిడ్ అంచనాలు అందుకోవడంలో విఫలం అయ్యాడు. గత ఏడాది ఆసియాకప్ ఫైనల్‌చేరలేక పోయిన భారత్ ఆ తర్వాత టి20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లోనే నిరాశపరిచింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో 209 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. దీనితోద్రావిడ్‌పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. అక్టోబరు నవంబరు వరకూ జరిగే వరల్డ్‌కప్ వరకూ ఆతడే హెడ్‌కోచ్‌గా కొనసాగుతాడు. కానీ టీమిండియా హెడ్‌కోచ్‌రేసులో ఈ ఐదుగురు మాజీ క్రికెటర్లు ఇప్పటినుంచే తమవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఐపిఎల్ గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్‌గా ఉన్న ఆశిష్‌నెహ్రా పేరు ముందు వినిపిస్తోంది. ఈసీజన్‌లో గుజరాతను ఫైనల్స్‌కు చేర్చాడు. ఇంగ్లండ్ తరహాలో పార్మాట్ల వారీగాకోచ్ లను నియమించాలని బిసిసిఐ భావిస్తే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నెహ్రాకే ఓటు వేస్తుంది. ఆస్ట్రేలియా హెడ్‌కోచ్‌గా వ్యవహరించిన జస్టిన్ లాంగర్‌కూడ ఆమంచి ఆప్షనే. ఆతడి శిఙణలోనే ఆసీస్ జట్టు 2021 టి20 ప్రపంచకప్ గెలిచింది. 2021:22 యాషెస్ సిరీస్‌ను కూడా గెలిచింది. అందుకే టీమిండియా ఓటమి తర్వాత ద్రావిడ్‌ను తప్పించి ఆతడి స్థానంలో లాంగర్ లేదా ధోనీకి బాధ్యతలు ఇవ్వాలని కూడా బిసిసిఐకి డిమాండ్లువచ్చాయి. ఇక కివీస్‌జట్టు మాజీ కెప్టెన్ ఓపెనర్ అయిన స్టీఫెన్ ఫ్లెమింగ్ పదేళ్లనుంచిచెన్నై సూపర్‌కింగ్స్ హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. ఐపిఎల్‌లో ఐదు టైటిళ్లు గెలిచిన హెడ్‌కోచ్ ఆతడు మాత్రమే. టీమిండియా హెడ్‌కోచ్ స్థానంపైనా ఆయనపేరు పరి శీలనలో ఉంది. ఇక మాజీ ఓపెనర్, లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా వ్యవహరించిన గౌతమ్ గంభీర్‌కూడా ఒకరు. రెండుసీజన్లలో లక్నోజట్టు ప్లేఆఫ్స్ చేరింది. కలిసికట్టుగా జట్టునుగెలిపించడం ముఖ్యం అని నమ్మేవాళ్లలో గంభీర్ ముందుంటాడు. ఇక పరిస్థితులను అంచనావేయడంలో అందెవేసిన చేయిగా ఉన్న రికీపాంటింగ్‌పేరుకూడా వినిపిస్తోంది. 2015లో ఆతడి నేతృత్వంలోనే ముంబయి జట్టు ఐపిఎల్ టైటిల్ సాధించింది. 2020లో ఢిల్లీకేపిటల్స్‌ను ఫైనల్స్‌కు చేర్చడంలో పాంటింగ్ కీలకంగా ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లోనూ ఆతడి అంచనాలు నిజం అయ్యాయి. అందువల్లన ఆతడినే జట్టుకోచ్‌కు నియమించవచ్చన్న భావన కూడా వ్యక్తం అవుతోంది.

## చికిత్సలతో పంత్ హైస్పీడ్ రికవరీ

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ శరవేగంగా కోలుకుంటూన్నడు. మొన్నటివరకూ ఊతకర్ర సాయంతో నడిచిన పంత్ ఇపుడు ఎవరిసాయం లేకుండా నడుస్తున్నాడు. జిమ్‌లో వర్కౌట్లు కూడా చేస్తున్నాడు. ఎవరిసాయం లేకుండానే మెట్లు ఎక్కుతున్నాడు. అతి తొందరలోనే పంత్ నెట్స్‌లోప్రాక్టీస్‌కూడా మొదలుపెట్టే సూచనలున్నాయని తెలుస్తోంది. ఐపిఎల్ 2024 వరకూ రిషబ్‌పంత్ పూర్తిగా కోలుకునే అవకాశం ఉంది.

పంత్ వేగంగా కోలుకోవడంపై ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీతోపాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రిషబ్‌పంత్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని కామెంట్స్‌చేస్తున్నారు. పంత్‌ను భర్తీచేసే వికెట్‌కీపర్‌లేడని, టెస్టుల్లో వికెట్‌కీపర్ బ్యాటర్‌గా పంత్‌కు ఎవ్వరూ సాటిరారని పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో రిషబ్‌పంత్ చికిత్స తీసుకుంటున్నాడు. మైదానంలో బరిలోకి దిగేందుకు పంత్ ఎంతో ఉత్సాహంతో ఉన్నాడు.

## వచ్చే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కు టీమిండియా షెడ్యూలు విడుదల



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2024:25కు సంబంధించి టీమి4ండియా మ్యాచ్‌ల షెడ్యూలు విడుదలయింది. జులైలో విండీస్‌తోజరిగే రెండు టెస్టుల సిరీస్‌తోభారత్‌మ్యాచ్‌లు మొదలవుతాయి. రెండుసార్లు టెస్టు ఛాంపియన్‌షిప్‌కు ఫైనల్‌వరకూ వెళ్లిన టీమిండియా మరికొన్ని రోజుల్లోనే 2023:25 షెడ్యూలుప్రారంభిస్తోంది. వచ్చే ప్రపంచటెస్టుఛాంపియన్‌షిప్‌లో టీమిండియా మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూలు విడుదలచేసారు. ఈసారి టీమిండియా మొత్తం 19 టెస్టులు ఆడుతుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌తో ఐదు, బంగ్లాదేశ్‌తోరెండు, న్యూజిలాండ్‌తోమూడు టెస్టులు ఆడనుంది. భారత్ వెలుపల విండీస్‌తో రెండు, దక్షిణాఫ్రికాతో రెండు, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు ఆడుతుంది. టీమిండియా పరంగా విండీస్‌లో జులై 12నుంచి 16వరకూ ఆ తర్వాత అదేనెల 20 నుంచి 24 వరకూ రెండు వేదికల్లో మ్యాచ్‌లు ఆడుతుంది. దక్షిణాఫ్రికాలో డిసెంబరు 2023లతోను, జనవరి 2024లోను రెండుటెస్టులు ఆడుతుంది. ఇక 2024 భారత్‌లో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఇక 2024 సెప్టెంబరు అక్టోబరులో బంగ్లాదేశ్‌తో స్వదేశంలోజరిగే రెండు టెస్టుల్లో పాల్గొంటుంది. అలాగే 2024 నవంబరు, అక్టోబరునెలల్లో భారత్‌లోపర్యటించే న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు ఆడుతుంది. అదేవిధంగా 2024 నవంబరు, 2025 జనవరి నెలలమధ్యలో ఆస్ట్రేలియాలో భారత్ పర్యటించి బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ కింద ఐదు టెస్టులు ఆడుతుంది.




# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్ క్రికెటర్లదే హవా

### భారత్‌నుంచి అజింక్యారహానె ఒకే ఒక్కడు..

**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలితాజాగా టెస్ట్‌ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. భారత మిడిలార్డర్ బ్యాటర్ అజింక్యరహానె దూసుకొచ్చాడు. టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆసీస్‌పై కీలక ఇన్నింగ్స్ ఆడటంతో ఏకంగా 37వ స్థానంలోకి వచ్చాడు. అలాగే అర్థసెంచరీ సాధించిన శార్దూల్ ఠాకూర్ ఆరుస్థానాలు మెరుగయ్యాడు. 94వ ర్యాంకులో ఉన్నాడు. టాప్ పదిలో తొలిమూడు స్థానాలు ఆసీస్ బ్యాటర్లవే కావడం విశేషం.

మార్నస్ లబుషేన్ 903 పాయింట్లు, స్టీవ్ స్మిత్ 885 పాయింట్లు, ట్రావిస్ హెడ్ 884 పాయింట్లతో వరుసగా తొలి మూడు ర్యాంకులు సాధించారు. భారత్ తరపున రిషబ్‌పంత్ 758పాయింట్లతో పదోస్థానంలో టాప్‌పదిలో ఉన్నాడు. రోహిత్‌శర్మ 12వ ర్యాంకు, విరాట్‌కోహ్లి 13వ ర్యాంకులో ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్ ఆడకపోయినా బౌలర్ల విభాగంలో రవిచంద్రన్ అశ్విన్ 860 పాయింట్లతో తన మొదటిస్థానం నిలుపుకున్నాడు. జేమ్స్ అండర్సన్ 850 పాయింట్లతోను, పాట్ కమిన్స్ 829 పాయింట్లతో తర్వాత స్థానాల్లో నిలిచారు. డబ్లుయటిసి ఫైనల్ రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన నాలుగు వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ నాథన్ లయన్ 777 పాయింట్లతో ఒక ర్యాంకును మెరుగుపరుచుకుని ఒలి రాబిన్‌సన్‌తో కలిసి సంయుక్తంగా ఆరోస్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో జస్‌ప్రీత్‌బుమ్రా 772 పాయింట్లతో రెండుస్థానాలు కోల్పోయి ఎనిమిదవ ర్యాంకులోకి వెళ్లాడు. రవీంద్రజడేజా యధావిధిగా 765 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలోనే ఉన్నాడు.

టెస్టు ర్యాంకింగ్స్‌లో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 862 పాయింట్లతో ఒక ర్యాంక్ కిదికి దిగజారి ఐదోస్థానంలో ఉన్నాడు. అయితే టెస్టుల్లో విరాట్‌కోహ్లి, స్టీవ్‌స్మిత్‌ను అధిగమించాడు. గత 20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సగటు సాధించిన బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. బాబర్ 69.10 సగటుతోపరుగులుసాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, ఎనిమిది హాఫ్‌సెంచరీలున్నాయి. ఇక స్టీవ్‌స్మిత్ గత 30 ఇన్నింగ్స్‌లో 55.40 సగటుతో పరుగులు రాబట్టాడు. అదే ఇంగ్లండ్ ఆటగాడు జోరూట్ గత 34 ఇన్నింగ్స్‌లో 54.20 సగటుతోను, ఏంజెలో మాథ్యూస్ 16 ఇన్నింగ్స్‌లో 489.40 సగటుతోను విరాట్‌కోహ్లి 27 ఇన్నింగ్స్‌లో 34.65 సాగుతోనూ పరుగులుసాధించారు.

# మైక్రోసాఫ్ట్‌కు ఫెడరల్ కోర్టు షాక్!

**వాషింగ్టన్, జూన్ 14:** ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు అమెరికా ఫెడరల్ కోర్టు భారీ షాకిచ్చింది. 69 బిలియన్ డాలర్లకు గేమింగ్ దిగ్గజం యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో అమెరికా ఫెడరల్ కోర్ట్ బిలియన్ డాలర్ల భారీ కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆదేశాలు జారీచేసింది. బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేయడాన్ని దీర్ఘకాలిక నిషేధం విధించాలని ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) ఫెడరల్‌కోర్టును కోరింది. ఆ మరుసటి రోజు జరిగిన విచారణలో అమెరికా ఫెడరల్ జడ్జ్ ఎడ్వర్డ్ దవిలా గేమింగ్ సంస్థ క్రయ, విక్రయాలు లేకుండా ఆదేశాలు జారీచేసినట్లు తీర్పులో తెలిపారు. ఇదే అంశంపై శాన్‌ఫ్రాన్సిస్కో ఫెడరల్ కోర్టు జూన్ 22, 23న విచారణ జరపనుంది. ఇక బ్లిజార్డ్ కొనుగోలు దేశ (యుఎస్) యాంటీట్రస్ట్ చట్టనిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేదంటే విరుద్ధంగా ఉన్నాయ అని నిర్ధారించనుంది. అప్పటి వరకు కంపెనీకొనుగోలుతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక కొనుగోళ్ల వాయిదా వేస్తున్నట్లు రెగ్యులేటర్ ఫైలింగ్‌లో పేర్కొంది. చైనా టెన్సెంట్, జపాన్ ప్లేస్టేషన్ తయారీదారు సోనీ తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గేమింగ్ సంస్థగా అవతరించేలా మైక్రోసాఫ్ట్ గత యేడాది ప్రారంభంలో బ్లిజార్డ్ కొనుగోలు కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ కొనుగోళ్లపై యూరోపియన్ యూనియన్ అంగీకరించింది. కానీ ఈ విక్రయం క్లౌడ్ గేమింగ్‌లో పోటీని నిరోధిస్తుందని భావించిన బ్రిటన్ కాంపిటీషన్ అండ్ మార్కెట్స్ అథారిటీ వ్యతిరేకించింది. ఈ తరుణంలో 'కాల్ ఆఫ్ డ్యూటీ' విడియో గేమ్ సిరీస్‌ను విడుదల చేసేలా యాక్టివిజన్ పేరెంట్ కంపెనీ యాక్టివిజన్ బ్లిజార్డ్‌తో లావాదేవీలు జరగకుండా ఆపాలని, ఈ లావాదేవీలు విడియో గేమ్ సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని అణచివేస్తుందనే ఆందోళనపై ఫెడరల్ ట్రేడ్ కమిషన్‌లో దావా నమోదైంది. తాజాగా ఫెడరల్ కోర్టు కూడా యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేయడానికి తాత్కాలికంగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకోవడం గేమింగ్ పరిశ్రమలో చర్చాంశనీయంగా మారింది. ఎఫ్‌టిసి నిబంధనలకు అనుగుణంగా యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను కొనుగోలు చేస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. అంతేకాకుండా కాల్ ఆఫ్ డ్యూటీ తరహా విడియో గేమ్ సిరీస్‌లను రాబోయే 10 యేళ్లలో సోనీతో పాటు ఇతర ప్రత్యర్థి సంస్థలకు అందిస్తామని హామీ ఇచ్చింది.




## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత కోలుకున్నప్పటికీ స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 85 పాయింట్లు పెరిగి 63,228 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 39.70 పాయింట్లు పెరిగి 18,755.90 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, టాటామోటార్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్‌సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.10గా ఉంది.




**ముంబై, జూన్ 14:** గత యేడాది గౌతమ్ అదానీ తన వ్యాపారాలను విస్తరించడంలో వేగంగా అడుగులు వేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే అంబుజా సిమెంట్స్, ఏసిసి కంపెనీలను సొంతం చేసుకున్నారు. ఈ మెగా డీల్ కోసం భారీ మొత్తంలో రుణాలను అదానీ గ్రూప్ తీసుకుంది. అయితే ప్రస్తుతం 3.8 బిలియన్ డాలర్లు లేదా రూ.30,100 కోట్ల అప్పు

## అప్పుల కోసం అదానీ తిప్పలు..

రీ-ఫైనాన్సింగ్ కోసం అంతర్జాతీయ బ్యాంకులతో చర్చలు జరుపుతోందని సమాచారం. ఈ రుణం అంబుజా సిమెంట్స్ కొనుగోలుతో ముడిపడి ఉంది. అంబుజా సిమెంట్స్, ఎసిసిలో హోల్‌సిమ్ గ్రూప్ మొత్తం వాటాను గతేడాది సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన విషయం విదితమే. బార్క్లేస్, డాయిష్ బ్యాంకు ఏజీ, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, మిస్తుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్ వంటి బ్యాంకులతో చర్చలు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియ దాదాపు 3-4 నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై ప్రస్తుతం ఇటు అదానీ గ్రూప్ కానీ అటు ఫైనాన్స్ సంస్థలు



కానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత తొలిసారిగా అదానీ గ్రూప్ డెట్ రీఫైనాన్సింగ్ కోసం వెళుతోంది. దీనికి ముందు గ్రూప్ అనేక రుణాలను గడువు కంటే ముందే చెల్లించి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపింది. ప్రస్తుతం అదానీ గ్రూప్ చేస్తున్న కొత్త ప్రయత్నం విజయవంతమైతే హిండెన్‌బర్గ్ షాక్ తర్వాత గ్రూప్ యధావిధిగా తిరిగి వ్యాపారంలోకి రావడానికి ఇది బలమైన సంకేతంగా నిలవనుంది. అయితే షాకింగ్ రిపోర్ట్ వల్ల అదానీ కంపెనీల విలువ ఏకంగా 150 బిలియన్ డాలర్ల మేర పతనమైంది. అయితే ఇప్పుడు కేసును సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అదానీ గ్రూప్‌కు సంబంధించిన కేసు దర్యాప్తు నివేదికను కూడా ఆగస్టులో సెబి సుప్రీంకోర్టుకు అందచేయనుంది.

**న్యూఢిల్లీ, జూన్ 14:** దేశంలో లాజిస్టిక్స్, రిటైల్ రంగాల నుంచి గోదాములకు డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఫలితంగా గడచిన ఆర్థిక సంవత్సరంలో ఎనిమిది ప్రధాన పట్టణాల్లో రికార్డుస్థాయిలో గోదాముల లీజు పరిమాణం 51.32 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఎనిమిది పట్టణాలకు గాను ఏడు పట్టణాల్లో గోదాముల అద్దె 3-8శాతం మధ్య పెరిగింది. తయారీ/అసెంబ్లింగ్ కోసం పారిశ్రామిక రంగం నుంచి కూడా గిడ్డంగులకు డిమాండ్

మిలియన్

## రికార్డుస్థాయిలో వేర్ హౌస్ డిమాండ్

ను పెంచుతోంది. ఈ నివేదిక ప్రకారం 2022-23లో గోదాముల మొత్తం లీజు పరిమాణం 5,13,24,201 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. 2021-22లో ఇది 5,12,94,933 చదరపు అడుగులుగానే ఉండడం విశేషం. ప్రధానంగా ముంబై, బెంగళూరు, కోల్‌కతాలో గోదాముల లీజు డిమాండ్ పెరగ్గా, హైదరాబాద్, ఢిల్లీ ఎన్‌సిఆర్, పుణె, చెన్నై, అహ్మదాబాద్ మార్కెట్లలో తగ్గింది. హైదరాబాద్‌లో గోదాముల లీజు పరిమాణం 2022-23లో 7శాతం తగ్గి 5.1 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. బెంగళూరులో అత్యధికంగా 25శాతం మేర లీజు పరిమాణం పెరిగింది. 7.4 మిలియణ్ చదరపు అడుగులకు చేరింది. ఆ తర్వాత కోల్‌కతాలో 18శాతం పెరిగి 5.1మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో 5శాతం తగ్గి 8.6 చదరపు అడుగులుగా, పుణెలో 2శాతం తక్కువగా 74మిలియన్ చదరపు అడుగులుగా, చెన్నైలో 11శాతం క్షీణించి 4.5మిలియన్ చదరపు అడుగులుగా, అహ్మదాబాద్‌లో 29శాతం పడిపోయి 3.8మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. అత్యధికంగా లాజిస్టిక్స్ రంగం 39శాతం లీజుకు తీసుకుంది. రిటైల్ రంగం వాటా 13శాతంగా ఉంటే, తయారీ, ఇతర రంగాల వాటా 30శాతంగా ఉంది. ఇ-కామర్స్ సంస్థల వేర్‌హౌసింగ్ లీజు పరిమాణం గత ఆర్థిక సంవత్సరంలో తగ్గింది. కరోనా సంక్షోభ సమయంలో ఎక్కువ సామర్థ్యాలను నిర్మించడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. 2021-22లో గోదాముల్లో ఇ-కామర్స్ రంగం లీజు వాటా 23శాతంగా ఉంటే, 2022-23లో 7శాతానికి పరిమితమైంది.

## ఐపిఒకు ఆస్క్ ఆటోమోటివ్

**న్యూఢిల్లీ, జూన్ 14:** బ్రేక్-షూ, అడ్వాన్స్‌డ్ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీ సంస్థ ఆస్క్ ఆటోమోటివ్, పబ్లిక్ ఇష్యూ ద్వారా నిధులను సమీకరించనుంది. దీనికి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. వీటి ప్రకారం ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉండనుంది. ప్రమోటర్లు కుల్‌దీప్ సింగ్ రాఠీ, విజయ్ రాఠీ 2,95,71,390 షేర్లను విక్రయించనున్నారు. ప్రస్తుతం కుల్‌దీప్‌నకు 41.33 శాతం, విజయ్‌కి 32.3 శాతం వాటాలున్నాయి. ఇష్యూ పూర్తిగా ఒఎఫ్‌ఎస్ విధానంలోనే ఉంటుంది కాబట్టి ఐపిఒ నిధులన్నీ ప్రమోటర్లకే లభించనున్నాయి. కంపెనీకి చెందవు. ఆస్క్ ఆటోమోటివ్‌కి టివిఎస్ మోటార్ కంపెనీ, హీరోమోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో వంటివి క్లయింట్లుగా ఉన్నాయి. 2022 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ వాటా దాదాపు 50శాతంగా నమోదైంది. గురుగావ్‌కు చెందిన ఆస్క్ ఆటోమోటివ్ 2022 ఆర్థిక సంవత్సరంలో సుమారు 50 శాతం మార్కెట్ వాటాతో భారత దేశంలో ద్విచక్ర వాహనాల కోసం బ్రేక్-షూ, అధునాతన బ్రేకింగ్ సిస్టమ్‌ల అతిపెద్ద తయారీదారులలో ఒకటిగా ఉంది.




## తగ్గిన టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జూన్ 14:** కొన్ని నెలలుగా భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను, ప్రభుత్వాలను ద్రవ్యోల్బణం ఆందోళనకు గురిచేస్తోంది. దీనిని అదుపుచేసేందుకు సెంట్రల్ బ్యాంకులు విపరీతంగా వడ్డీరేట్లను పెంచాయి. సెంట్రల్ బ్యాంకుల కఠిన మానిటరీ చర్యలు ప్రస్తుతం ఫలితాలను ఇస్తున్నట్లు కనిపిస్తోంది. తాజాగా మే 2023కు సంబంధించిన టోకు ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం (డబ్ల్యూపిఐ) 3.48 శాతం తగ్గిందని వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది ఏప్రిల్ నెలలో స్వల్పంగా 0.98శాతం మాత్రమే తగ్గింది. మే 2023లో ద్రవ్యోల్బణం రేటు తగ్గుదలకు ప్రధానంగా ఖనిజ నూనెలు, ప్రాథమిక లోహాలు, ఆహార ఉత్పత్తులు, వస్త్రాలు, ఆహారేతర వస్తువులు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, రసాయన అండ్ రసాయన ఉత్పత్తుల ధరలు తగ్గడం ద్రవ్యోల్బణం రేటు తగ్గుదలకు కారణమని ప్రభుత్వంపేర్కొంది. మే నెలలో ఆహార సూచి ద్రవ్యోల్బణం 1.59 శాతం తగ్గింది. మే నెలలో ఇంధనం అండ్ విద్యుత్ ద్రవ్యోల్బణం 9.17 శాతం తగ్గగా, డబ్ల్యూపిఐలో ప్రధాన భాగాన్ని కలిగి ఉన్న ఉత్పాదక ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 2.42శాతం క్షీణతకు వ్యతిరేకంగా 2.97శాతం క్షీణించింది. దేశంలో రిటైల్ (సిపిఐ) ద్రవ్యోల్బణం కూడా మే నెలలో మరింతగా తగ్గుముఖం పట్టి గత నెలలో 4.7శాతం నుంచి రెండేళ్ల కనిష్టానికి 4.25శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాకు కూడా 2024 ద్రవ్యోల్బణం అంచనాను తగ్గించింది. సిపిఐ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా మూడు త్రైమాసికాల్లో 2-6శాతం మధ్య పరిమితిలో ఉంది.



## డాయిష్ బ్యాంకు పెట్టుబడి విధానాలపై నిరసన..

**వాషింగ్టన్, జూన్ 14:** డాయిష్ బ్యాంకు, దాని అనుబంధ సంస్థ డిడబ్ల్యూఎస్ పెట్టుబడి విధానాలపై పర్యావరణ ఉద్యమకారులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఫ్రాంక్‌ఫర్ట్‌లోని ఆ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్దకు ఉద్యమకారులు చేరి నిరసన తెలిపారు. పర్యావరణ వ్యతిరేక పెట్టుబడి విధానాలపై వారు ఆందోళన వ్యక్తంచేశారు. డాయిష్ బ్యాంకు పెట్టుబడిదారుల వార్షిక సమావేశానికి మరో 24 గంటల సమయం ఉండగా ఈ ఆందోళనలు మొదలు కావడం విశేషం. నిరసనకారులు 'ఫోర్స్ డిడబ్ల్యూఎస్, ప్రొటెక్ట్ ది క్లైమెట్' అనే బ్యానర్లను ప్రదర్శించారు. ఈ బ్యాంకు ట్విన్ ఆఫీస్ టవర్లపై ఉదయానికి ఈ నినాదాలతో ఓ బ్యానర్ వెలిసింది. దీంతో భారీ ఎత్తున పోలీసు బలగాలను ఆ బ్యాంకు వద్దకు తరలించారు. గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్స్ విషయంలో బ్యాంకు పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టిస్తోందని ఆందోళన వ్యక్తమవుతోంది. డాయిష్ బ్యాంకు దీనిపై స్పందిస్తూ సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ తమ వ్యూహాత్మక ప్రాధాన్యత అని పేర్కొంది. అంతేకాకుండా డిడబ్ల్యూఎస్ స్థిరత్వ విధానాలు, ప్రమాణాలకు తాము మద్దతు తెలుపుతామని వెల్లడించింది. సంస్థ ఎటువంటి పర్యావరణ సంరక్షణను




నిర్వహించకపోయినా, చేసినట్లు చూపడంతో గతేడాది డిడబ్ల్యూఎస్ సిఇఒ రాజీనామా చేయాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన దర్యాప్తునకు సహకరిస్తామని కొత్త సిఇఒ స్టెఫాన్ హూప్స్ నేడు జరగబోయే షేర్ హోల్డర్స్ సమావేశంలో వెల్లడించే అవకాశం ఉంది. మరోవైపు పర్యావరణ ఉద్యమకారులు మాత్రం శాంతించే పరిస్థితి లేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14